మాయాబజార్ ... (సోమవారం ప్రత్యేక పేజీ)

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 207 పేజీలు: 12 వెల: 8.00


నేషనల్ కాన్ఫరెన్స్‌లో నేతల తిరుగుబాటు

ఢిల్లీలో భారీ వర్షాలు నీటమునిగి బాలుని మృతి

5లో



శనివారం న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దృశ్యం

## కేంద్ర ఉద్యోగులకు కొత్త పెన్షన్

**ఏకీకృత పింఛన్ వ్యవస్థకు కేబినెట్ ఆమోదం**

**'విజ్ఞాన్‌ధార' అమలుకు రూ. 10,576 కోట్లు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులంతా తమకు కొత్తపింఛన్ విధానం వద్దని, పాత పింఛన్ విధానమే అమలుచేయాలని ఆందోళనలు చేస్తున్న క్రమంలోప్రభుత్వం రెండింటినీ కాదని కొత్త పింఛన్ వ్యవస్థను అమలులోకి తీసుకువ స్తోంది. ఏకీకృత పింఛన్‌పథకం (యుపి ఎస్)గా పిలుస్తున్న ఈ పథకం అమలు వల్ల >>2


# అన్ని వర్సిటీలకు ఒకే చట్టం!

**ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు**

**వర్సిటీల చట్టానికి త్వరలో భారీ సవరణలు**

**డిసెంబరులోగా కొత్త చట్టం రూపకల్పనకు సిఎం ఆదేశం**



**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నింటికీ కలిపి ఒకే చట్టాన్ని తీసుకురాబోతున్నామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టంచేసారు.దీని వలన ఉన్నత విద్యాభివృద్ధి పరంగా కచ్చితమైన చర్యలు తీసుకోవడానికి వీలు చిక్కుతుందని స్పష్టం చేసారు. ఆర్జీయూకేటీ, పద్మావతి మహిళ, ద్రవిడ,జెఎన్‌టియూలు, క్లస్టర్, ఉర్దూ విశ్వవిద్యాలయాలకు వేర్వేరు చట్టాలున్నాయి. మిగతా సాధారణ విశ్వవిద్యాలయాలకు ఒక చట్టం అమల్లో ఉంది. వీటిని ఒకే చట్టం పరిధిలోకి తీసుకొస్తే ఎపి విశ్వవిద్యాలయాల చట్టం అమలులోకి తీసుకుని వస్తామన్నారు. ఇందుకు సంబంధించి ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు కీలక సమాచారాన్ని వెల్లడించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఈ మేరకు ఎపి విశ్వవిద్యాలయాల చట్టానికి భారీగా సవరణలు చేయనుంది. ఉన్నత విద్యాశాఖ పరిధిలో 20 విశ్వవిద్యాలయాలు ఉండగా వీటికి వేర్వేరు చట్టాలు ఉన్నాయి. ప్రస్తుతం వీటన్నింటిని కలిపే ఒకే చట్టంగా తీసుకురానున్నారు. చట్ట సవరణ చేసే బాధ్యతను ప్రభుత్వం ఉన్నత విద్యామండలికి అప్పగించింది.

డిసెంబరులోపు కొత్త చట్టం రూపకల్పన చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆర్జీయూకేటీ, పద్మావతి మహిళ ద్రవిడ, జెఎన్‌టియులు, క్లస్టర్, ఉర్దూ విశ్వవిద్యాలయాలకు వేర్వేరు చటాలున్నాయి. మిగతా సాధారణ విశ్వవిద్యాలయాలకు ఒక చట్టం అమల్లో ఉంది. వీటిని ఒకే చట్టం పరిధిలోకి తీసుకొస్తే ఎపి విశ్వవిద్యాలయాల చట్టంగానే పరిగణిస్తారు. ఇందులోనే ఆయా వర్సిటీల ప్రాధాన్యాన్ని గుర్తించేలా అధికారులు ఉంటాయి. ట్రిపుల్‌ఐటీల కోసం రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ప్రత్యేక చట్టం ఉంది.ఇందులో ఉపకులపతికి ఎలాంటి అధికారాలులేవు. అన్ని వర్సిటీలకు గవర్నర్ కులపతికాగా ఈ వర్సిటీకి మాత్రం కులపతిని ప్రభుత్వంమే నియమించేది. >>2



## ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి

**-మంత్రి నారాయణ**

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా కంకిపాడులో క్రెడాయ్ సౌత్ కాన్ -2024 ప్రారంభమైంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బిల్డర్లు హాజరయ్యారు. సౌత్ కాన్‌కు ముఖ్య అతిథిగా ఎపి మంత్రి నారాయణ వచ్చారు. నిర్మాణ రంగం అభివృద్ధికి అధికారులతో సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు. బిల్డర్లకు అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తీసుకొస్తామని తెలిపారు. మున్సిపల్‌శాఖతో అన్నిశాఖల సాఫ్ట్‌వేర్‌లను అనుసందిస్తామని పేర్కొన్నారు. సింగిల్ విండో అనుమతులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.60వేల కోట్లు ఖర్చవుతుందన్నారు. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుం >>2

## తెలుగు రైల్వే ప్రాజెక్టులకు భారీగా నిధులు

**రాయదుర్గం-కల్యాణదుర్గం-తుముకూరు రైలు మార్గానికి రూ. 250 కోట్లు**

**యలహంక-ధర్మవరం డబ్లింగ్‌కు రూ. 120 కోట్లు**

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 24 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలో నైరుతి రైల్వే జోన్ పరిధిలో ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖ చేపట్టనున్న వివిధ భారీ ప్రాజెక్టుల నిర్మాణాలను చేపట్టేందుకు నిధులు కేటాయించింది. ప్రస్తుతం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో రైల్వే బోర్డు, నైరుతి రైల్వే జోన్‌కు రూ.6,493. 87 కోట్ల రూపాయలను కేటాయించగా, ఇందులో నూతన రైలు మార్గాలకు రూ.1,448.89 కోట్లు, డబ్లింగ్ రైలు మార్గాలకు రూ.961.22 కోట్ల రూపాయలను కేటాయించారు. ముఖ్యంగా వీటిలో తెలుగు రాష్ట్రాలలో రాయలసీమ జిల్లాలో చేపట్టనున్న రైల్వే ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు వివరాలు ఇలా ఉన్నాయి..

**నైరుతి రైలు మార్గాలు :**

రాయదుర్గం-కళ్యాణదుర్గం-తుమకూరు నూతన రైలు మార్గానికి రూ.250 కోట్ల రూపాయలను కేటాయించగా, మునిరాబాద్-మహబూబ్‌నగర్‌కు రూ.100 కోట్లు, మరికుప్పం-కుప్పంకు రూ.60 కోట్లు, మలుగూరు-పాలసముద్రంకు రూ.21కోట్ల రూపాయల చొప్పున తెలుగు రాష్ట్రాల్లో చేపట్టనున్న నాలుగు నూతన రైలు మార్గాలకు రూ.431 కోట్ల రూపాయలను కేటాయించినట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. డబ్లింగ్ రైలు మార్గాలకు సంబంధించి, పెనుకొండ- ధర్మవరంకు రూ.100 కోట్లు, యలహంక-పెనుకొండకు రూ.20 కోట్ల రూపాయల చొప్పున రెండు డబ్లింగ్ రైలు మార్గాల ప్రాజెక్టులకు రూ.120 రూపాయల చొప్పున కేటాయించారు. హోస్పేట్- వాస్కోడి గామాల మధ్య డబ్లింగ్ రైలు మార్గానికి రూ.400 కోట్ల రూపాయలను కూడా కేటాయించారు.

**విద్యుదీకరణ ప్రాజెక్టులకుగాను..**

గుంతకల్లు-బళ్లారి-హోస్పేట-తోరణగళ్లు-రంజిత్‌పుర 1388 కిలోమీటర్ల విద్యుత్ రైలు మ ఆర్గాల నిర్మాణానికి రూ.1.75 లక్షల కోట్లు కేటాయించారు. అలాగే యలహంక-పెనుకొండ- ధర్మవరం-గుత్తి- సత్యసాయి ప్రశాంతి నిలయం సహా మొత్తం 306 కిలోమీటర్ల విద్యుత్ >>2



## 30న వన మహోత్సవాలు

**డి.సిఎం పవన్ కల్యాణ్**

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నగర, పట్టణ ప్రాంతాల్లో వనాలు అభివృద్ధి నిధులను రూ.15,4కోట్లు కేంద్రప్రభుత్వం మంజూరు చేసిందని అటవీ,పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖలను నిర్వహిస్తున్న ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. వనాలను విస్తృతంగా ప్రోత్సహించేందుకు ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇందులో యువత భాగస్వామ్యం అధికంగా ఉండాలన్నారు.ప్రతి గ్రామం,పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక వేడుకలా చేయాలన్నారు.ప్రభుత్వ శాఖలతో పాటు అన్ని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, పేపర్ మిల్లులు,ఆధ్యాత్మిక సంస్థలన్ని ఇందులో పాలుపంచుకునేలా అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అటవీశాఖాధికారులతో డి.సిఎం పవన్ కల్యాణ్ తన >>2

## గాడిన పడిన ఉచిత ఇసుక విధానం

**గనులు, ఆబ్కారిశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**



**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చేస్తున్న రోజువారీ సమీక్షల ఫలితంగా ఉచిత ఇసుక విధానం గాడిలో పడుతోందని గనులు,అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. క్షేత్ర స్థాయికి ఉచిత ఇసుక లక్ష్యం చేరాలన్న చంద్రబాబు నాయుడు ఆకాంక్ష సాకారం అవుతోంది. ఇసుక కోసం వేచి చూస్తున్న లారీల క్యూలు తగ్గుముఖం పడుతున్నాయి. గనులశాఖ తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తుండగా ఒక్కొక్కటిగా సమస్యలు కనుమరుగవుతున్నాయి.

లారీల యజమానులు, మధ్యవర్తులు పేరిట వసూలు చేస్తున్న అధిక ధరలను నియంత్రించటానికి ఇసుక బుకింగ్ విధానంలో తీసుకు వచ్చిన మార్పులు బుకింగ్ కేంద్రాల వద్ద లారీల రద్దీని నివారిస్తున్నాయన్నారు. సెప్టెంబరు 11 న మరింత మెరుగైన నూతన ఆన్‌లైన్ విధానాన్ని ఆవిష్కరించనుండగా, ఆవిధానం అమలులోకి వచ్చే వరకు వేచిచూడకుండా ఈ మూడు వారాలు సైతం కఠిన నిబంధనలనే అమలు చేయనున్నామన్నారు. ఉచిత ఇసుక విషయంలో ప్రజలు ఎదుర్కనే ఇబ్బందులను ఇమెయిల్ ఐడి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-4599, ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ప్రతి ఫిర్యాదు పైనా తప్పని సరిగా చర్య తీసుకుని సంబంధిత వ్యక్తులకు ఆయా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుండి తిరిగి సమాచారం అందిస్తారని సరఫరా కేంద్రాల వద్ద అధిక రద్దీని నివారించడానికి బుకింగ్ ప్రక్రియను రెవిన్యూ కార్యాలయాలకు మార్చమన్నారు. ఇసుక బుకింగ్ కోసం ఆయా కార్యాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారుల బుకింగ్ కోసం ప్రామాణికమైన ఇన్‌వాయిస్ విధానం పరిచయం చేసామని మీనా తెలిపారు.

ఈ కేంద్రాల వద్ద వినియోగదారులకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి మొబైల్ నంబర్, వాహనం నంబర్, చెల్లింపు వివరాలు, రవాణా రేటులతో కూడిన ఇన్‌వాయిస్‌ను >>2

## అసౌకర్యాల మధ్య మెరుగైన వైద్యం పసికందు ప్రాణాలకోసం డాక్టర్ల 80 రోజుల పోరాటం

**చింతూరు ఎస్ఎన్‌సియులో చారిత్రక ఘట్టం**

**చింతూరు, ఆగష్టు24 ప్రభాతవార్త :** గత టిడిపి ప్రభుత్వంలో చింతూరుకు ఏరియా ఆసుపత్రి, 220కేవి విద్యుత్ సబ్‌స్టేషన్,చింతూరు కేంద్రంగా ఐటిడిఎ,ఎటపాక సబ్‌డివిజన్,ఆర్టీసి బస్టాండు, జిసిసి ఏర్పాటుతో మన్యం ప్రాంతంలో ఉన్న చింతూరులో అభివృద్ధికి బాటలు వేశారు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.ప్రతి చిన్న వైద్యానికి భద్రాచలం వెళ్లే దుస్తితి నుండి అప్పుడు కాళ్లవాపు సృష్టించిన అలజడితో వైద్యసేవలను మెరుగు పర్చటానికి ప్రభుత్వం ఎంతో కృషి



చేసింది.ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకోవటంతో ఇక్కడ పరిస్థితులు ఒక్కొక్కటిగా మారుతూ వచ్చాయి.ప్రత్యేక వైద్య నిపుణుల కొరత కొట్ట వచ్చినట్టు కనిపిస్తున్నా,పూర్తి స్థాయిలో సౌకర్యాలు లేకున్నా,100పడకల ఆసుపత్రి ఆవశ్యకత ఉన్నా చింతూరు సిహెచ్‌సి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు ఈప్రాంత ప్రజలకు వరప్రసాదంగా మారాయి. చింతూరు కేంద్రంగా పనిచేస్తున్న సిహెచ్‌సి పరిధిలో ఎన్నో సంచలనాత్మక ఘటనలకు కేంద్ర బిందువు అవుతుంది.మొన్నటి వరదల్లో ఒకేసారి 257మంది గర్భిణిలకు చింతూరు సిహెచ్‌సికి తరలించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేసుకోవటం గమనార్హం.

ప్రవేటు వైద్యంతో లక్షలు వెచ్చించలేని కొన్ని ఘటనల్లో చింతూరు సిహెచ్‌సి ద్వారా ప్రాణదానం పొందిన కేసులు ఎన్నో ఉన్నాయి. ప్రాణాలపై ఆశలు వదులుకున్న పసికందును ఇక్కడి వైద్యులు 80రోజులు పోరాటం చేసి రక్షించిన చిన్న ఘటన సంచలనంగా మారింది.చింతూరు ఏరియా ఆసుపత్రిలోని యస్.యన్.సి.యు(స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్) శుక్రవారం ఒక చారిత్ర ఘట్టానికి వేదిక అయ్యింది.నెలలు నిండకుండానే కేవలం 936 గ్రాముల బరువుతో పుట్టిన పసికందు ప్రాణాలను కాపాడటానికి అక్కడి పసిపిల్లల వైద్యుడు శ్రీహర్ష ,యస్.యన్.సి.యు వైద్యాధికారి ఉమర్‌ల 80రోజుల పోరాటం ఫలించింది.నేడు ఆ పసికందు బరువు 2800గ్రాములకు పెరగటంతో కన్నతల్లికి అందజేసి ఆసుపత్రి నుంచి డిచార్జి చేశారు.తన బిడ్డ ప్రాణాలు దక్కాయన్న ఆనందం ఆ తల్లి కళ్ళల్లో కనిపించింది. ఇక అసలు విషయానికి వస్తె వరరామచంద్రాపురం మండలం దారపల్లి గ్రామానికి చెందిన అందెల సుభద్ర అనె మహిళ జూన్ 3న పురిటినోప్పులతో చింతూరు ఏరియా ఆసుపత్రిలో చేరి 7వ నెల కాన్పులో మగశిశువుకు జన్మనిచ్చింది.నెలలు నిండకపోవటంతో కేవలం 936 గ్రాముల బరువు మాత్రమే ఉన్న ఆ నవజాత శిశువు బ్రతకటం కష్టమని,అవయవాలు కూడా సరిగా ఎదగలేదని భావించిన >>2

# తిరుమలలో 'దాహా'కారం..

**కొండపై కొనుక్కొంటేనే మంచినీళ్లు!**




**హోటళ్లు, స్థానికులకు ప్రైవేటు ట్యాంకర్లే ఆధారం**

**అడుగంటిన ఐదు ప్రధాన జలాశయాలు**

**అధికారుల అలసత్వం వల్లే నీటి ఎద్దడి**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై ఉంటున్న తిరుమలవాసుల దాహార్తి తీర్చడానికి ప్రైవేట్ నీళ్లట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది. తిరుమలలో తాగునీటిని అందించే ఐదు ప్రధాన జలాశయాల్లో నీరు అడుగంటిపోవడంతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నీటి వినియోగంపై ఆంక్షలు విధించారు. అంతేగాక తిరుమలలో హోటళ్లు, వ్యాపారులు,బాలాజీనగర్‌లో నివాసముంటున్న స్థానికులు పుష్కలంగా అవసరమైన నీరు వినియోగించుకోవాలంటే డబ్బులిచ్చి తిరుపతి నుండి నీళ్లట్యాంకర్లు తెప్పించుకోవచ్చని అనుమతినిచ్చింది. తిరుమలలోని గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార,పసుపుధారతీర్థాల ఐదు ప్రధాన జలాశయాలు 14,304లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యంకాగా ప్రస్తుతం 5,800లక్షల గ్యాలన్లనీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ నీరు కేవలం 118రోజులకు మాత్రమే సరిపోతుందని టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం ప్రకటించింది.

అంతేగాక రానున్న అక్టోబర్‌లో 4వతేదీ నుండి 12వతేదీ వరకు తొమ్మిదిరోజులపాటు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో ముందు చూపుతో టిటిడి నీటిని పొదుపుచేసే చర్యలకు ఉపక్రమించింది. ఇప్పటికే తిరుమలలో వున్న హోటళ్లు, వ్యాపారకేంద్రాలు, మఠాలు, బాలాజీ నగర్ వాసులకు నీటిసరఫరాలో ఆంక్షలు అమలు చేస్తోంది. భక్తులకు టిటిడి ఉచితంగా అందించే జలప్రసాదం శుద్ధిచేసిన నీటిని సరఫరాచేసే కొళాయిలను దాదాపు సగంవరకు మూసివేసింది. ఉన్న కొళాయిల్లో నీటిని పొదుపుగా వాడుకోవాలని, వృధాచేయొద్దని టిటిడి ప్రసారసాధనాల ద్వారా ప్రకటన చేస్తోంది.ప్రతిరోజూ తిరుమలకు సాధారణ రోజుల్లోనే లక్షమందివరకు భక్తులు వస్తుండగా, వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో ఈ రద్దీ 1.50 లక్షలమంది వరకు ఉంటుంది. ఈ నేపథ్యంలో రోజుకు తిరుమలలో 43లక్షల గ్యాలన్ల నీరు వినియోగిస్తున్నారు. ఇందులో 18లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాల డ్యామ్‌ల నుండి లభ్యమవుతుండగా తెలుగుగంగ నీరు సరఫరాజరుగుతోంది. నీటిఎద్దడి తలెత్తే పరిస్థితులు ఉన్నా టిటిడి అధికారులు ఉదాసీనత కారణంగా ప్రస్తుతం భక్తులకు ఇబ్బందులు తప్పవు. ఇప్పుడు ఏకంగా వర్షాభావ పరిస్థితుల కారణంగా జలాశయాల్లో నీరు తగ్గిపోయిందని టిటిడి నీటిపొదుపు చర్యలను పాటిం చాలని ముందుగా హెచ్చరించింది. ఇది వరకు 24 గంటలూ సరఫరా చేసే >>2

## మలేసియాలో కుప్పం మహిళ గల్లంతు

**గాలింపు చర్యలకు సిఎం ఆదేశం**

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి :** మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో ఫుట్‌పాత్ కుంగి మురికికాలువలో పడిన మహిళ గల్లంతయింది.ఈ ప్రమాదంలో గల్లంతయిన ఆమెను కుప్పం అనిమిగానిపల్లెకు చెందిన విజయలక్ష్మి (45) గుర్తించారు.ఈ విషయాన్ని ఆమె కుటుంబసభ్యులు సిఎం చంద్రబాబుకు తెలియజేసారు. క్షణాల్లో స్పందించిన సిఎం చంద్రబాబు మలేషియాలో మహిళ గల్లంతు గురించి గాలింపు చర్యలు చేపట్టాలని అక్కడి అధికారులను కోరారు.మన అధికారులు ఎప్పటికప్పుడు అక్కడి అధికారులను సమన్వయం చేసుకుంటూ గల్లంతయిన విజయలక్ష్మి ఆచూకీ తెలుసుకోవాలని ఆదేశించారు.ఆమె కుటుంబ సభ్యులకు తోడుగా ఉంటూ, గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులను కోరిన సిఎం చంద్రబాబు ఆ కుటుంబ సభ్యులకు తోడుగా ఉంటూ గాలింపు చర్యలుపగడ్బందీగా జరిగేలా చూడాలని ఎపి ఎన్ఆర్‌టి అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసారు.

# ఊపిరితిత్తుల కేన్సర్‌కు టీకా రెడీ

2లో



శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌ష్ రాయపూర్‌జిల్లా చంపారన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# కేంద్ర ఉద్యోగులకు కొత్త పెన్షన్

>> 23 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకుమేలు జరుగుతుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అభిప్రాయపడ్డారు. శనివారం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ పథకం అమలుకు వచ్చిన ప్రతిపాదనలను ఆమోదించారు. 2025 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఈ కొత్త యుపిఎస్ వ్యవస్థను అమలుచేస్తారు. ఉద్యోగులకు మరో ఆఫర్ కూడా ఇచ్చింది. కొత్తపింఛన్‌వ్యవస్థ అంటే ఎన్పీఎస్ కావాల లేక ఏకీకృత కొత్త పింఛన్‌వ్యవస్థ అంటే యుపిఎస్ కావాలా అన్నది వారే ఎంపికచేసుకో వచ్చని కేంద్ర మంత్రి వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు కనీస పింఛన్‌ను అమలుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా ఉద్యోగుల కుటుంబాల్లో భరోసా కల్పించేందుకు హామీపూర్వక పింఛన్ అమలుచేస్తామని, కుటుంబ పింఛన్, హామీపూర్వక కనీస పింఛన్లను ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక హామీ పూర్వకపింఛన్‌లో గడచిన 12నెలల్లో సగటు 50శాతం మూల వేతనం రిటైర్మెంట్‌కు ముందే పొందే వీలుంటుంది. అయితే వారు కనీసం 25 ఏళ్ల సర్వీసు కాలం పూర్తి చేసి ఉండాలి. అలాగే పదేళ్ల సర్వీసు కాలం పూర్తిచేసిన అందరూ కూడా ఈ హామీపూర్వక పింఛన్ పొందేందుకు అర్హత పొందుతారు.

ఇక హామీపూర్వక కుటుంబ పించన్ పథకం అంటే ప్రభుత్వ ఉద్యోగి లేదా రిటైర్డ్ ఉద్యోగి చనిపోయి నట్లయితే ఆ కుటుంబ సభ్యులు చివరిసారిగా డ్రాచేసిన మొత్తంలో 60శాతం మొత్తం పొందే వీలుంటుంది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు ఇకపై నెలసరి కనీసం పదివేల పింఛన్‌పొందేవిధంగా హామీపూర్వక కనీస పింఛన్‌పథకం అమలుచేస్తున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పింఛన్ వ్యవస్థలో ఉద్యోగులు పదిశాతం వాటా చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం 14శాతం వాటాను చెల్లిస్తుంది. ఆ తర్వాత ఈ మొత్తం 18శాతం వరకూ కొత్తపింఛన్ పథకంలో వర్తింపచేస్తారు. ఈపథకం అమలుకు సానుకూలత వ్యక్తంచేసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలుప్రతినిధులు ప్రధానిమోడీని కూడా కలిసి చర్చలుజరిపారని, వారు కూడా సమావేశంలో యుపిఎస్‌పట్ల సానుకూలత ప్రకటించారన్నారు. బిజెపియేతర పాలనలో ఉన్న రాష్ట్రాలనుంచి తమను పాత పింఛన్‌పద్ధతికే మళ్లించాలన్న డిమాండ్ రావడంతోను, ఉద్యోగ సంఘాలు సమ్మెలకు వెళుతుండటంతో పాలనకు ఆటంకాలు లేకుండా ప్రభుత్వం చర్యలుచేపట్టింది. ఒపిఎస్ పథకం కింద రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు తమ చివరిసారిగా డ్రాచేసిన నెలసరి జీతాన్ని నెలవారీ పింఛన్‌కింద పొందే అవకాశం ఉంది. ఈ పింఛను కరవుభత్యం సవరించినప్పుడల్లా పెరిగే అవకాశం ఉంటుంది.

అలాగే కేంద్రకేబినెట్ మరో రెండుకీలక నిర్ణయాలకు కూడా ఆమోదం పలికింది. 11,12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పనకు ఆమోదం తెలిపింది. పారిశ్రామిక, ఐటి విప్లవాల తరహాలోనే త్వరలో బయో విప్లవం రాబోతున్నదని బయో టెక్నాలజీ, జీవశాస్త్ర రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలుపెరుగుతా యని అన్నారు. శాస్త్రసాంకేతికశాఖ ఆధ్వర్యంలోని సమీకృత కేంద్రరంగపథకం సైన్స్‌స్ట్రీమ్‌లో విలీనమైన మూడు పథకాలను కొనసాగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది.

'విజ్ఞాన్‌ధార' పేరుతో ఈపథకం అమలుచేసేందుకు కొనసాగించారు. ఈ పథకం కింద 10,576 కోట్ల రూపాయలు నిధులుకూడా కేటాయించారు. పరానయవరణ వ్యవస్థను పటిష్టంచేయడంకోసం శాస్త్రసాంకేతికత విభాగంలో సామర్థ్యం పెంపుతో పాటు పరిశోధన, ఆవిష్కరణ సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించడం ముఖ్య లక్ష్యాలుగా నిర్దేశిస్తోంది.

ఈ పథకం అమలు విద్యాసంస్థల్లో పూర్తిగా సన్నద్ధమైన పరిశోధన అభివృద్ధి ప్రయోగ శాలలను ప్రోత్సహించడం ద్వారా దేశంలోని శాస్త్రసాంకేతిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనున్నట్లు తెలుస్తోంది. విజ్ఞాన్‌ధార పథకానికి 2025-26 వరకూ 15వ ఆర్థికసంఘం కాలానికి 10,579 కోట్ల రూపాయలు కేటాయింపునకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

# అన్ని వర్సిటీలకు ఒకే చట్టం!

>> వైఎస్సార్సీ హయాంలో ఈ చట్టానికి సవరణ చేసి, కులపతిగా సిఎం ఉండేలా మార్పు చేశారు. చట్ట సవరణకు గవర్నర్ ఆమెదం లభించినప్పటికీ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చే సవరణ ప్రకారం కులపతిగా గవర్నర్ ఉండే అవకాశం ఉంది. విశ్వవిద్యాలయాల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ స్థానంలో కొత్తగా బోర్డు ఆఫ్ గవర్నర్స్‌ను తీసుకురానున్నారు. ఇందులో సభ్యులుగా పారిశ్రామికవేత్తలను నియమించేలా చట్టానికి సవరణ చేయనున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వర్సిటీల్లో కోర్సులు మార్చడం, కొత్తవి ప్రవేశపెట్టడం, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఈ విధానాన్ని ప్రభుత్వం తీసుకొస్తోంది ప్రస్తుతం ఇసిలో వీసీ, ప్రిన్సిపల్, ప్రొఫెసర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకుడు సభ్యులుగా ఉంటున్నారు. వీరందరూ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఉన్నత విద్యామండలి చైర్మన్ పరిధిలో నిర్ణయాలను అనుసరించడమే తప్పించి, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితిలేకుండా పోయింది. ఉన్నతవిద్య నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ చట్టాన్ని పూర్తిగామార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగతంలో ప్రవేశాలు, ఫీజులు నియంత్రణ కమిషన్ ఉండగా గత వైఎస్సార్సీ హయాంలో దీన్ని కమిషన్‌గా మార్పు చేశారు. కళాశాలల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. సాంకేతిక ప్రొఫెషనల్ కోర్సులకు ఫీజులు నిర్ణయించాల్సి ఉండగా ఇప్పుడు డిగ్రీకళాశాలల ఫీజులను సైతం కమిషన్ నిర్ణయిస్తోంది. విద్యా సంస్థల పర్యవేక్షణ వర్సిటీలు ఉన్నత విద్యా మండలి చేస్తుండగా కమిషన్ సైతం ఇదే పని చేస్తోంది. వీటి మధ్య సమన్వయం ఉండడంలేదు దీంతో ఈ చట్టానికి సవరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బాపట్ల కేంద్రీయ విద్యాలయం ప్రమాదంపై సిఎం ఆరా

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీసారు. ఈ ఘటనకు బాధ్యులపై చర్యల తీసుకోవాలన్నారు. ల్యాబ్‌లో విద్యార్థులు రకరకాల కెమికల్ మిక్స్ చేసిన సమయంలో ప్రమాదకర వాయువుల విడుదలతో విద్యార్థులకు అస్వస్థత ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి పిల్లల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాణాపాయం లేదని వైద్య సాయం అందిస్తున్నామని అధికారులు తెలిపారు. పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణలోనే విద్యార్థులను ఉంచాలని సిఎం సూచించారు.

# జైలు నుంచి విడుదలైన పిన్నెల్లి

**నెల్లూరు క్రైం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్‌పై జైలు నుండి విడుదలయ్యారు. పోలింగ్ బూత్‌లో ఇవిఎంల ధ్వంసం, పోలీస్ అధికారిపై దాడి కేసుల్లో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం బెయిల్‌పై విడుదలయ్యారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం శుక్రవారం పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేసినప్పటికీ, అధికారులకు ఉత్తర్వులు ఆలస్యంగా చేరడంతో శనివారం ఆయనను విడుదల చేశారు. కేంద్ర కారాగారం నుండి బయటకు వచ్చిన పిన్నెల్లిని మాజీ మంత్రులు పి. అనిల్ కుమార్ యాదవ్, కాకాని గోవర్ధన్ రెడ్డిలు ఎదురెళ్లి స్వాగతించారు. అనంతరం ఆయన కారులో విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

# 30న వన మహోత్సవాలు

>> కార్యాలయంలో శనివారం సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 నగరపాలక సంస్థలు (కార్పోరేషన్లు), మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా కేంద్రం ఇచ్చిన నిధులతో ఉద్యానాలు అభివృద్ధి చేస్తామన్నారు. రహదారుల పక్కన విస్తృతంగా నీడ నిచ్చే, ఆహ్లాదకర వృక్షాలను పెంచుతామన్నారు. ముఖ్యంగా ఈ నిధులతో కర్నూలు, కడప, నెల్లిమర్ల, చిత్తూరుల్లో రెండు, శ్రీకాళహస్తి, తాడేపల్లిగూడెం, పెనుకొండ, కదిరి, పలాస, విశాఖపట్టణంలో నగర వనాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 నగరవనాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. రాబోయే 100 రోజుల్లో30 నగరవనాల పనులు పూర్తి కావోస్తున్నాయని ఈ సమావేశంలో అధికారులు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తెలిపారు. కేంద్రంనుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలన్నారు. ఇందులో భాగంగా నగర వనాలు అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. గ్రామీణ రహదారు పక్కన వనాల అభివృద్ధి అవసరం ఉందన్నారు.



శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో భేటీ అయిన మాజీ ప్రధాని దేవెగౌడ

# ఊపిరితిత్తుల కేన్సర్‌కు టీకా రెడీ

**లండన్, ఆగస్టు 24:** ప్రపంచ వ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణం అవుతున్న వ్యాధుల్లో కేన్సర్ కీలకంగా ఉంది. వీటిలో ఊపిరితిత్తుల కేన్సర్‌కు లక్షలాదిమందిప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఏటా 1.8 మిలియన్లమంది ఈ వ్యాధితో చనిపోతున్నారు. ఈక్రమంలోప్రపంచంలోనే తొలిసారిగా ఊపిరితిత్తుల కేన్సర్‌కు బ్రిటన్ పరిశోధకుల బృందం టీకానురూపొందించింది. బిఎన్‌టి116 పేరిట తయారుచేసిన టీకాను యుకెకు చెందిన ఒక ఊపిరితిత్తుల కేన్సర్ రోగికి ప్రయోగించారు. కోటి ఆశలతో ఈ టీకా పనితీరును పరిశీలిస్తున్నారు. ఇది విజయవంతం అయితే వేలాదిమందిప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ టీకాను బయోఎన్‌టెక్ కంపెనీ రూపొందించగా జానస్జ్ రాక్జ్‌కు జబ్(67) అనే ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుడికి ఆరు సిరంజిల వ్యాక్సిన్‌ను ఇచ్చారు. తొలివ్యాక్సిన్ వేయించుకున్న జానస్జ్ మాట్లాడుతూ ఈ ప్రయోగం విజయవంతం అయితే తనలా ఊపిరితిత్తుల కేన్సర్‌తో బాధపడుతున్న వందలాదిమందికి ఉపయోగపడుతుందన్నారు. వ్యాక్సిన్ ప్రయోగంలో తాను మొదటి వ్యక్తినా లేక వందో వ్యక్తినా అనే విషయం తనకు పట్టింపులేదన్నారు. ఈటీకా ఎంతో సాయపడుతుందనితాను విశ్వసిస్తున్నట్లుచెప్పారు. వ్యాక్సిన్ వేగంగా ఉత్పత్తికి వెళితే ఇతర రోగుల ప్రాణాలు కాపాడవచ్చునిఅన్నారు. కీమోథెరపీ కంటే చాలా కచ్చితత్వంతో ఇదిపనిచేస్తుందని యూనివర్సిటీ కళాశాల లండన్ ఆసుపత్రి వైద్యులు ధీమాగా ఉన్నారు. ఇది ఆరోగ్యకర కణాలపై ఏవిధమైననష్టాన్ని కలిగించదని స్పష్టంచేసారు. నొప్పిలేకుండా వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. ఇది కీమోకంటే చాలా మెరుగైన చికిత్స అని అన్నారు. రోగిశరీరంలోని క్యాన్సర్ కణితులను గుర్తించి వాటిపై పోరాడటానికి రోగ నిరోధక వ్యవస్థలకు శిక్షణ ఇస్తుందని ఇదిరోగ నిరోధక ప్రతిస్పందనలను అణిచివేసే కణాలను సమర్థవంతంగా తొలగించగులుగుతందని వైద్యులువెల్లడించారు. రోగులపై ఈ వ్యాక్సిన్‌ట్రయల్స్ అమెరికా, జర్మనీ, హంగెరీ, పోలెండ్, టర్కీ, స్పెయిన్ దేశాలలోకూడా మొదలయ్యాయి.

# ఉత్తమ నగరంగా అమరావతి

>> దని వెల్లడించారు. పుర నగరపాలక సంస్థల పరిధిలో అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్లపై అవసరమైతే భారీ జరిమానాలు విధిస్తామని మంత్రి నారాయణ హెచ్చరించారు. అక్రమ లేఅవుట్ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పుర, నగరపాలక సంస్థల కమిషనర్లను ఆదేశించారు.

వర్షాకాలం నేపథ్యంలో రహదారులపై ఎక్కడా నీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలువల్లో పూడికలు లేకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నగర పురపాలికల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. గురువారం విజయవాడలో కురిసిన వర్షానికి భారీగా నీరు నిలవడానికి కారణాలను కమిషనర్ ధ్యాన్‌చంద్‌ను అడిగి తెలుసుకున్నారు. అన్ని మున్సిపాలిటీల్లో రహదారులు, తాగునీరు. మురుగుకాలువలు, పార్కులు వీధిదీపాలు నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

రహదారుపై పశువులు, పందులు కనిపించకూడదు. 15 రోజుల్లో ఆ దిశగా చర్యలు తీసుకోవాలి. వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ ఆపరేషన్లు చేయించండి. సెంట్రల్ డివైడర్లలో వాణిజ్య ప్రకటనల బోర్డులు లేకుండా చూడండి. పట్టణాల్లో కుళాయి కనెక్షన్ల సర్వేను పూర్తి చేయాలి అని నారాయణ దిశానిర్దేశం చేశారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 405033
2nd Prize Rs.7000/- 69351
3rd Prize Rs.3500/-
02536 22162 25995 27777 44587
46563 49331 53821 82579 89337
4th Prize Rs.200/-
0175 0480 0755 2856 2869
4829 6574 6630 6928 8465
5th Prize Rs.100/-
1929 2077 2148 3810 5000
6435 6824 7172 7396 8174
6th Prize Rs.50/-
0374 1706 3497 6147 7239 8420
0391 1722 3519 6197 7348 8441
0445 1835 3923 6223 7363 8619
0510 1984 4453 6310 7452 8677
0625 2036 4563 6424 7545 8883
0650 2058 4650 6453 7561 8904
0819 2121 4845 6464 7586 9002
1007 2155 4856 6542 7676 9059
1027 2365 4860 6592 7688 9349
1175 2417 5223 6611 7789 9488
1186 2501 5238 6624 7801 9535
1268 2570 5258 6639 7951 9546
1288 2640 5580 6641 7988 9590
1319 2643 5618 6643 8092 9840
1336 2917 5656 6841 8169 9928
1477 3098 5678 6870 8203
1487 3279 6078 7131 8309

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 601085
2nd Prize Rs.7000/- 12390
3rd Prize Rs.3500/-
15608 25881 35518 43255 56384
60830 80137 83644 84166 87875
4th Prize Rs.200/-
1243 1714 1907 3192 3537
4191 5243 8234 8877 9555
5th Prize Rs.100/-
0216 1494 2411 2422 3003
4726 4915 5206 7866 8971
6th Prize Rs.50/-
0000 2197 3565 4969 6999 8295
0107 2264 3633 5005 7081 8463
0214 2293 3806 5015 7106 8660
0224 2441 3848 5028 7115 8719
0642 2485 3901 5230 7142 8922
0932 2584 3984 5261 7168 8926
0971 2789 3985 5281 7176 9193
1225 2844 4029 5315 7254 9232
1443 2891 4087 5354 7452 9302
1485 2966 4094 5537 7508 9494
1514 3013 4353 5567 7536 9616
1553 3112 4450 5790 7650 9914
1734 3133 4470 5807 7742 9921
1740 3177 4562 6532 7811 9922
1749 3235 4758 6569 7821 9945
1869 3397 4762 6572 7987
2183 3561 4777 6681 8025

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 452590
2nd Prize Rs.7000/- 08300
3rd Prize Rs.3500/-
00787 14377 25726 30023 45447
54611 63876 65596 66708 87590
4th Prize Rs.200/-
0534 0756 1023 3533 3654
3886 4795 6424 7593 9137
5th Prize Rs.100/-
0386 2994 3378 4235 5377
5922 6330 7450 8391 9965
6th Prize Rs.50/-
0095 2473 3623 5807 7301 8394
0268 2619 3676 5918 7322 8606
0464 2695 3788 5934 7577 8643
0467 2763 3931 6064 7613 8668
0528 2850 4023 6079 7660 8784
0574 2965 4149 6097 7758 8823
0826 3108 4151 6102 7799 9169
0954 3177 4276 6150 7939 9253
1173 3204 4570 6254 8054 9661
1578 3226 4638 6599 8097 9683
1600 3289 4753 6666 8114 9716
1611 3299 4765 6722 8138 9795
1865 3382 4989 6907 8169 9822
2187 3455 5122 6956 8250 9860
2224 3475 5292 7044 8255 9999
2318 3482 5307 7145 8272
2398 3484 5396 7277 8277

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 619308
2nd Prize Rs.7000/- 55148
3rd Prize Rs.3500/-
01134 06390 07165 40155 41273
45821 55025 60632 77208 88971
4th Prize Rs.200/-
0574 0822 1478 1760 2909
5209 5397 6694 7476 7764
5th Prize Rs.100/-
1231 1647 2073 3722 3897
4428 5819 6370 7162 7399
6th Prize Rs.50/-
0310 1511 2828 4503 6883 8391
0384 1533 2846 4823 6904 8779
0394 1603 2859 5031 7002 8823
0441 1715 2946 5051 7013 8845
0569 1914 3053 5149 7072 9061
0588 1956 3090 5316 7156 9091
0650 2071 3380 5371 7296 9129
0688 2096 3382 5520 7414 9148
0803 2138 3393 5544 7421 9247
0876 2141 3421 5700 7614 9425
1031 2187 3482 5768 7675 9624
1042 2218 3496 5879 7719 9653
1314 2236 3546 6362 7757 9731
1373 2294 3635 6564 7788 9832
1382 2311 3867 6679 7983 9922
1383 2446 4025 6697 8081
1441 2598 4116 6798 8196

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 867557
2nd Prize Rs.7000/- 50980
3rd Prize Rs.3500/-
04275 05142 27830 35691 41465
45691 48184 63113 66208 94686
4th Prize Rs.200/-
2829 3483 3737 4194 4419
4961 6459 7764 9901 9975
5th Prize Rs.100/-
0901 1400 1771 3604 4724
5746 6029 8197 9142 9948
6th Prize Rs.50/-
0069 1255 2625 3994 6000 8136
0167 1442 2661 4016 6190 8427
0267 1561 2870 4073 6255 8488
0382 1621 3082 4146 6389 8655
0417 1773 3104 4177 6394 8732
0451 1795 3112 4308 6429 8739
0464 1959 3240 4314 6638 8826
0492 2010 3360 4547 6698 8868
0534 2130 3377 4758 6727 8909
0541 2190 3478 4834 6921 8956
0771 2210 3642 4846 7344 9132
0782 2224 3669 4906 7871 9201
0849 2368 3724 5022 7877 9503
0982 2380 3778 5071 7992 9540
1047 2515 3891 5671 8031 9878
1092 2516 3901 5744 8050
1187 2581 3912 5781 8134

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 867495
2nd Prize Rs.7000/- 43980
3rd Prize Rs.3500/-
22176 27867 45863 64930 71880
73165 81813 84183 86448 86594
4th Prize Rs.200/-
2855 3619 4809 5251 5877
7652 7822 8240 8425 9098
5th Prize Rs.100/-
0153 0197 0473 1333 2654
3088 3187 5242 5937 8306
6th Prize Rs.50/-
0035 2569 4295 6412 7350 8647
0273 2634 4618 6512 7647 8747
0312 2678 4742 6590 7662 8764
0407 2691 5097 6600 7683 8829
0485 2954 5159 6668 7685 9143
0710 2982 5509 6738 7808 9193
0715 3061 5522 6803 7815 9293
0993 3149 5860 6933 7842 9328
1104 3208 5894 6954 7903 9377
1127 3329 6030 6976 7968 9402
1153 3595 6126 6998 8104 9435
1267 3600 6184 7004 8170 9484
1577 3633 6292 7049 8191 9722
2156 3961 6302 7190 8265 9774
2224 3979 6307 7202 8287 9936
2287 4223 6360 7287 8512
2510 4227 6371 7341 8533

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/08/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 657490
2nd Prize Rs.7000/- 19907
3rd Prize Rs.3500/-
09461 29717 39264 50020 60309
63561 68635 80394 86291 94352
4th Prize Rs.200/-
0583 1638 1689 2735 4651
4931 5039 5331 6038 8771
5th Prize Rs.100/-
0222 0871 1812 1847 2349
3963 4290 6360 7970 8754
6th Prize Rs.50/-
0151 1366 2889 4846 6783 8614
0291 1382 2900 4897 6803 8686
0294 1395 3016 5005 6839 8746
0322 1515 3107 5014 6882 8792
0338 1540 3140 5205 6891 8840
0359 1618 3200 5236 6920 8896
0398 1757 3236 5317 6977 8908
0615 1933 3361 5328 6984 8975
0628 2120 3395 5410 7160 9275
0820 2144 3598 5631 7396 9518
0841 2311 3630 5643 7623 9592
0965 2320 4392 5798 7815 9654
1007 2333 4495 5955 8124 9749
1011 2428 4528 6232 8178 9793
1097 2572 4658 6274 8285 9983
1143 2680 4672 6428 8353
1186 2765 4726 6501 8466

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 267129
2nd Prize Rs.7000/- 47917
3rd Prize Rs.3500/-
02959 03593 08184 16580 25255
31650 38767 64275 75859 83759
4th Prize Rs.200/-
0021 0113 2541 2924 4633
5579 7524 7687 8259 9832
5th Prize Rs.100/-
0755 1198 2243 3808 5356
5498 5612 5780 5880 9210
6th Prize Rs.50/-
0036 1475 3077 4809 7088 8281
0115 1608 3085 4912 7147 8353
0214 1633 3182 4944 7167 8430
0370 1692 3231 4973 7171 8544
0406 1698 3361 5058 7223 8548
0598 1819 3450 5103 7262 8586
0664 1927 3475 5437 7326 8610
0805 2030 3485 5461 7342 8787
0907 2144 3592 5469 7399 8903
0911 2188 3651 5586 7407 9215
1056 2439 3890 5959 7514 9401
1077 2576 4160 6004 7710 9615
1170 2584 4186 6142 7758 9659
1206 2620 4201 6166 7789 9764
1283 2634 4413 6208 7800 9990
1352 2711 4669 6507 7871
1450 2828 4706 7047 8138

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 818267
2nd Prize Rs.7000/- 25334
3rd Prize Rs.3500/-
01260 05158 16530 28457 38706
46704 54818 58681 80366 91779
4th Prize Rs.200/-
0475 0805 0866 1135 1428
2918 4186 4615 5213 6117
5th Prize Rs.100/-
0433 1156 2939 4673 5114
5665 7794 8778 9535 9988
6th Prize Rs.50/-
0155 2205 3838 6248 7637 9322
0325 2334 3882 6362 7638 9358
0370 2505 4027 6444 7739 9369
0416 2556 4113 6480 7767 9427
0504 2567 4284 6584 7771 9456
0515 2686 4308 6589 7838 9472
0518 2687 4497 6661 7954 9543
0597 2987 4566 6814 8115 9639
0598 3034 4968 6819 8490 9735
0785 3085 4996 6849 8627 9764
0917 3160 5091 6971 8801 9819
0939 3228 5727 7090 8868 9918
0960 3250 5895 7130 8909 9931
1590 3286 5916 7206 8954 9934
1732 3309 5942 7243 8973 9940
2125 3769 5971 7259 8987
2153 3810 6231 7285 9318

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 425203
2nd Prize Rs.7000/- 33571
3rd Prize Rs.3500/-
02189 10805 17439 21683 22549
23366 41198 50949 63583 81717
4th Prize Rs.200/-
2990 5839 5985 6444 6528
8607 8810 9260 9549 9737
5th Prize Rs.100/-
1301 1437 2140 2777 4104
5188 5960 6429 7227 8117
6th Prize Rs.50/-
0030 1847 2964 4868 7085 8319
0043 1855 3083 5032 7140 8523
0197 2022 3204 5179 7210 8625
0389 2077 3348 5186 7248 8627
0409 2138 3371 5252 7258 8839
0455 2151 3594 5511 7278 8883
0652 2167 3903 5647 7448 9060
0665 2282 3942 5686 7451 9323
0693 2384 3985 5763 7508 9363
0880 2413 4043 5781 7520 9408
1214 2460 4186 6001 7728 9436
1477 2499 4365 6191 7789 9644
1500 2581 4473 6243 8015 9717
1636 2603 4605 6279 8047 9786
1694 2642 4699 6753 8071 9829
1775 2706 4729 6871 8138
1790 2915 4786 7052 8159

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 449968
2nd Prize Rs.7000/- 73667
3rd Prize Rs.3500/-
16624 27405 38292 38650 49410
51446 62285 84437 95106 95917
4th Prize Rs.200/-
0126 1087 1225 2894 3515
6302 6595 8074 8584 9429
5th Prize Rs.100/-
0495 0765 1515 1532 1753
3763 6226 7576 8023 8533
6th Prize Rs.50/-
0001 1963 3532 5453 6829 8640
0100 1990 3570 5522 6869 8683
0203 2065 3758 5652 6944 8830
0242 2082 4130 5667 6968 8867
0476 2128 4222 5798 6997 8880
0815 2201 4224 5892 7166 8957
0869 2232 4245 5953 7261 9168
1051 2360 4537 5960 7358 9349
1094 2444 4548 6037 7712 9390
1103 2713 4719 6072 7788 9445
1179 2867 4820 6158 7903 9499
1415 2885 4882 6240 7960 9541
1467 3028 4977 6420 7963 9684
1491 3156 5055 6569 8186 9869
1812 3269 5183 6576 8238 9923
1824 3355 5219 6605 8384
1862 3368 5343 6614 8448

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 315901
2nd Prize Rs.7000/- 26839
3rd Prize Rs.3500/-
15633 26508 37318 48284 48762
59560 61646 72390 83649 94385
4th Prize Rs.200/-
0632 2627 3501 3640 4606
4848 4919 5832 6327 9509
5th Prize Rs.100/-
0813 1331 4753 4953 5332
6912 7408 7409 7525 8516
6th Prize Rs.50/-
0001 1305 3138 4421 6499 8688
0082 1516 3201 4580 6604 8764
0139 1742 3275 4623 7090 8950
0416 1844 3506 4834 7129 8956
0429 1916 3529 4901 7385 9024
0483 1934 3859 4947 7412 9053
0608 2019 3868 4960 7428 9130
0611 2065 3878 5305 7599 9310
0666 2268 4017 5366 7681 9427
0706 2337 4080 5673 7701 9437
0754 2454 4084 5723 7825 9572
0959 2585 4159 5739 8012 9780
1003 2629 4208 5777 8054 9809
1005 2827 4265 5890 8055 9825
1015 2894 4303 6106 8455 9831
1234 2898 4344 6112 8549
1290 2945 4418 6153 8684

# 80 రోజుల పోరాటం

>> వైద్యులు మెరుగైన చికిత్స కోసం భద్రాచలం తరలించాలని సూచించారు. ఏమాత్రం ఆర్థిక స్తోమత లేని ఆనిరుపేద కుటుంబం బిడ్డ ప్రాణాలపై ఆశలు వదులుకుంది. పరిస్థితిని చూసి చల్లించిన ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి కోటిరెడ్డి, పిల్లల వైద్యనిపుణులు శ్రీహర్ష, యస్.యన్.సి.యు వైద్యులు ఉమర్‌లు అత్యవసర మందులు, చికిత్సను ఆ పసికందుకు అందించి దాదాపు 80రోజుల పాటు నిరంతరం పర్యావేక్షించి నేడు ఆ పసికందు బరువు 2800 గ్రాములకు రావటంతో కన్న తల్లికి అందజేశారు. కార్పొరేట్ స్థాయిలో లక్షలు వెచ్చించి అందించాల్సిన వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని యస్.యన్.సి.యు ద్వారా అందించటం కొసమెరుపు. దీనిపై జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య, డిప్యూటి డియం అండ్ హెచ్‌ఒ డా॥పుల్లయ్యల పర్యావేక్షణతో మెరుగైన వైద్యసేవలకు శ్రీకారం చుట్టారు. నాలుగు మండలాల్లోని దాదాపు 2.5లక్షల మంది ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించటానికి చింతూరు సిహెచ్‌సిని 100పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాల్సి ఉంది.

# గాడిన పడిన ఉచిత ఇసుక విధానం

>> వారికి అందచేస్తామన్నారు. రీచ్‌లు స్టాక్ యార్డ్‌ల సరఫరా సామర్థ్యం ఆధారంగా ఇన్‌వాయిస్ డెలివరీ తేదీ సమయం ఉంటుందని రవాణా దారులు నిర్దేశించిన సమయానికి అక్కడికి చేరుకుంటే సరిపోతుందని ముఖేష్ కుమార్ మీనా వివరించారు.

ఇకపై ముందుగా ఇన్‌వాయిస్‌లను బుక్ చేసుకోని, ఆయా రోజులలో షెడ్యూల్ చేయని వాహనాలు రీచ్/స్టాక్ యార్డ్ వద్ద వేచి ఉండటాన్ని అనుమతించబో మన్నారు. ఉచిత ఇసుక అందరికీ అందుబాటులోకి తీసుకురావలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఐవిఆర్‌ఎస్ విధానం ద్వారా ప్రతి రోజు వినియోగదారుల నుండి అభిప్రాయాన్ని సేకరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాల వారిగా ఇసుక నిల్వలు, లోడింగ్ పరిణామం, లబ్దిదారుల సంఖ్య అందుబాటులో కేటాయింపు తేదీ వంటి వివరాలతో ప్రతి రోజు శాండ్ బులెటిన్‌ను విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. వినియోగదారులకు బుకింగ్ సౌలభ్యాన్ని మెరుగుపరచి, రవాణాను సులభతరం చేసి కార్యకలాపాలను క్రమబద్ధికరించటమే ప్రభుత్వ ధ్యేయమన్న మీనా ఈక్రమంలో విజిలెన్స్ మెకానిజంను పటిష్టం చేసి కఠిన చర్యలకు సైతం వెనకాడబోమన్నారు.

# తిరుమలలో 'దాహో'కారం..

>> నీటిని ఆదివారం నుండి ఉదయం 6గంటలనుండి 10గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3గంటల నుండి రాత్రి 7గంటల వరకు హోటళ్లు, జనతాక్యాంటీన్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు రేషన్ విధానంలా సరఫరా చేయనుంది. స్థానికులు ఉంటున్న బాలాజీనగర్‌వాసులకు వారానికి ఒకరోజు మాత్రమే నీటిని సరఫరా చేస్తామని టిటిడి ప్రకటించింది. అయితే 1,060ఇళ్లు, 12వేలమంది జనాభా ఉన్న తిరుమల బాలాజీనగర్‌లో ఈ నీరు సరిపోదని, కనీసం మూడురోజులకోసారైనా సరఫరా చేయాలని కోరుతున్నారు. దీంతో అదనంగా నీళ్లుకావాలంటే ప్రైవేట్ ట్యాంకర్లద్వారా తిరుపతి నుండి నీటిని సరఫరా చేసుకోవచ్చని టిటిడి అధికారులు ప్రకటించడంతో స్థానికులు మరింత ఆందోళన చెందుతున్నారు.

**ప్రైవేట్ నీళ్ళట్యాంకర్ల భారం తప్పదా!?:**

పుణ్యక్షేత్రం తిరుమలలో నీటి అవసరం ఎక్కువే. వినియోగం రోజుకు 43లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతుంది. ఈ నేపధ్యంలో జలాశయాల్లో నీరు అడుగంటిపోతుండటంతో టిటిడి అధికారులు నీటిని సరఫరాచేయలేక చేతులెత్తేశారు. దీంతో తిరుమలలో ఉంటున్న స్థానికులు, హోటళ్లు, మఠాలు అవసరమైన మేరకు నీటిని వినియోగించుకోవాలంటే తప్పనిసరిగా తిరుపతి నుండి నీళ్లట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలుచేసుకోవచ్చని ,ఇందుకు టిటిడి విజిలెన్స్ అధికారుల అనుమతి తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. ఇప్పటికే స్థానికులకు నీటి సరఫరా విషయంపై ఇచ్చిన నోటీసుల్లో కొన్ని అంశాలు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నేపధ్యంలో తిరుపతినుండి ప్రైవేట్ నీళ్ళట్యాంకర్లు నీటిని కొనుగోలు చేయక తప్పదనేది అందరిలోనూ ఆవేదన వ్యక్తమవుతోంది. మరోవైపు తిరుపతిలోనే ట్రాక్టర్ నీళ్లట్యాంకర్ 500రూపాయల నుండి 700 రూపాయలవరకు సరఫరా చేస్తున్నారు. లారీల ద్వారా నీటిని 1,500రూపాయలవరకు నీటిని విక్రయిస్తున్నారు. ఇప్పుడు తిరుమలకు నీటి సరఫరా చేయాలంటే ప్రైవేట్ నీళ్ల ట్యాంకర్లు యజమానులు అమాంతం ధర పెంచడమేగాక ఘాట్‌లో నీటిని సరఫరా చేయడానికి మరింతగా డిమాండ్ చేసే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మరీ తిరుమలలోని హోటళ్లు, మఠాలు, స్థానికులు తప్పనిసరిగా మరో మూడునెలల వరకు నీళ్లట్యాంకర్లు తెప్పించుకోవడం తప్పదు. మరీ ఈ సమయంలో టిటిడి కూడా పుష్కలంగా వర్షాలకోసం కారేరిష్టి వరుణయాగం చేపట్టాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. ఈ యాగం వల్ల వానలు కురుస్తాయని, జలాశయాలకు నీరు చేరుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# భారీగా నిధులు

>> రైలు మార్గానికి కోటి రూపాయలు, చిక్‌జాజూర్-రాయదుర్గం-బళ్లారిల మధ్య 184 కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గానికి రూ.73.51 కోట్ల రూపాయలను కేటాయించారు. భద్రతా చర్యలలో భాగంగా ఆర్‌ఓబిలు, ఆర్‌యూబిల నిర్మాణానికి రూ.349.40 కోట్లు, ట్రాఫిక్ సదుపాయాల కల్పన కోసం రూ.145.84 కోట్ల రూపాయలను కేటాయించారు.

## వారం - వర్జ్యం

తేది : 25-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
సప్తమి రా.3.40,
భరణి సా.4.44,
వర్జ్యం తె.4.19-5.52,
దు.సా.4.51-5.41,
శుభసమయం : ఉ.7.00-7.40,
సా.5.45-6.20
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి యోగదాయకంగా వుంటుంది. వస్తులాభం.

**వృషభం :** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** ఆర్థికపరమైన లావాదేవిలు ఆశాజనకంగా వుంటాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సంతానం నుండి ధనలాభం.

**సింహం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండటం అన్ని విధాల మంచిది. ప్రయాణాలు వేస్తారు.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి సంతోషకరం.

**తుల :** సన్నిహితులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. సేవా కార్యక్రమాలలో చురుకుగా వుంటారు.

**వృశ్చికం:** ఇంతకాలం పడిన శ్రమ ఫలితం దక్కుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** వృత్తి వ్యాపారాలలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగులకు కొత్త హోదాలు పొందుతారు.

**మకరం:** పారిశ్రామిక, కళా, సినిమా రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**కుంభం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మీనం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైఎస్సార్సీలో పలువురు నేతలకు కీలక పదవులు

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వైకాంగ్రెస్‌పార్టీనిబలోపేతం చేసే దిశలో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి కార్యచరణ చేపట్టారు. పార్టీ కార్యవర్గ పునర్‌నిర్మాణంపై దృష్టిపెట్టారు. అందులో భాగంగా కీలక మార్పులు, చేర్పులకు పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పార్టీ అనుబంధ విభాగాలకు రాష్ట్ర అధ్యక్షులను నియమించారు. అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకాలకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయం ఒకప్రకటన విడుదల చేసింది. దీంతో పలువురు నేతలకు కీలక పదవులు దక్కాయి. మహిళా, రైతు, మైనార్టీ, న్యాయ, గ్రీవెన్స్ విభాగాల అధ్యక్షులుగా ఇప్పటి వరకూ ఉన్న వరదు కల్యాణి, ఎంవీఎస్ నాగిరెడ్డి, ఖాదర్‌బాషా, మనోహర్‌రెడ్డి, నారాయణ మూర్తిలను మళ్లీ కొనసాగించారు. ఇక ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా గౌతంరెడ్డికే మళ్లీ బాధ్యతలను అప్పగించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడిగా వెన్నపూస రవీంద్రరెడ్డి రాష్ట్ర మున్సిపల్ విభాగం అధ్యక్షుడిగా రేపాల శ్రీనివాస్ రాష్ట్ర వాలంటీర్ విభాగం అధ్యక్షుడిగా నాగార్జున యాదవ్ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలిగా వంగపండు ఉష, రాష్ట్ర ఐటీ విభాగం అధ్యక్షుడిగా పోనమరెడ్డి సునీల్ నియమితులయ్యారు. అలాగే రాష్ట్ర వికలాంగుల విభాగం అద్యక్షుడిగా బందెల కిరణ్ రాజు, రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఇద్దరు ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి , చంద్రశేఖరరెడ్డిని రాష్ట్ర అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలిగా చిన్నమ్మను నియమించారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 4న సిఎం చంద్రబాబు పట్టువస్త్రాలు



- భక్తులకు సాఫీగా వాహనసేవల వీక్షణ
- మాఢవీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్ స్క్రీన్లు
- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టిటిడి ఇఒ వివరణ

**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు జరగనున్న సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు 4వతేదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. 4వతేదీ సాయంత్రం ధ్వజారోహణం జరుగుతుందన్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తామని, అశేష సంఖ్యలో విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు, పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్‌స్క్రీన్ల ఏర్పాటు జరుగుతుందన్నారు. టిటిడిలోని అన్ని విభాగాల అధికారులతో శనివారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సుదీర్ఘసమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తామని, పెరటాసి మాసం కూడా వస్తున్నందున భక్తుల రద్దీ అత్యధికంగా ఉంటుందన్నారు. అన్ని విభాగాల అధికారులతో, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా అక్టోబర్ 4వతేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనసేవ, అక్టోబర్ 8వతేదీ గరుడసేవ ముఖ్యమన్నారు. ఈ గరుడసేవరోజు తిరుమలకు ద్విచక్రవాహనాలను నిషేధిస్తున్నామాన్నారు. భక్తులకు చక్కటి సేవలందించేందుకు 4వేలమంది శ్రీవారిసేవకులు, స్కౌట్స్ గైడ్స్, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది సిద్దంగా ఉంటారన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు సిబ్బంది ఏర్పాటు చేసుకుంటామన్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లు, క్యూలైన్లలో అన్నప్రసాదం, పాలు, అల్పాహారం నిరంతరాయంగా వితరణ ఉంటుందన్నారు. తిరుమలలో తక్కువ గదుల లభ్యత ఉన్నందున ,తిరుమలలో గదులు లభించని భక్తులు తిరుపతిలో బస చేయాలని కోరుతున్నామన్నారు.

అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు దాతలకు గదులు కేటాయింపు రద్దుచేశామన్నారు. నిత్యం కామన్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా భద్రత పర్యవేక్షణ జరుగుతుందన్నారు. సుమారు 7లక్షల లడ్డూలు బఫర్‌స్టాక్ ఉంచతామన్నారు. 4వతేదీ నుండి 12వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8గంటలకు వాహనసేవలు మొదలవుతాయని, రాత్రి 7గంటలకు వాహనసేవలు ఉంటాయన్నారు. గరుడసేవ మాత్రం 8వతేదీ సాయంత్రం 6.30గంటలకే మొదలవుతుందని తెలిపారు. ఈ ఏడాది సామాన్యభక్తులకు సకల ఏర్పాట్లు చేస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## శాశ్వత క్యూలైన్లతోనే ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ

- అలిపిరిలో దివ్యదర్శనం టోకెన్లు పునఃప్రారంభం - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాత వార్తప్రతి నిధి:** శ్రీవేంక టేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న సామాన్య భక్తులకు మరింత సులభంగా టైమ్‌స్లాట్ సర్వదర్శనం (ఎస్ఎస్‌డి)టోకెన్ల జారీప్రక్రియ సులభతరం చేయనున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. ఇందుకు టోకెన్ల జారీప్రాంతంలో శాశ్వత క్యూలైన్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అలిపిరి మెట్లమార్గంలో దివ్యదర్శనం టోకెన్ల జారీని పున:ప్రారంభించేందుకు సాధ్యాసాధ్యాలను ఆయన పరిశీలించారు. శనివారం మధ్యాహ్నం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్‌తో కలసి ఆయన తిరుపతిలో టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లను టిటిడి జలప్రసాదాన్ని, లగేజీ కౌంటర్లను తనిఖీ చేశారు. కమాండ్ మాస్టర్ కంట్రోల్ రూమ్, ఎస్వీబిసి పాతపరిపాలన భవనాన్ని పరిశీలించారు.

## ప్రజాభివృద్ధికి అందరం పనిచేద్దాం


-గ్రామసభల ద్వారా గ్రామాలు అభివృద్ధి - సిబిఐ మాజీ అధికారి జెడి లక్ష్మీనారాయణ



**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాభివృద్ధికి రాజకీయాలకతీతంగా అందరూ కలసి పనిచేద్దామని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ తెలిపారు. గ్రామాలన్నీ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు,గ్రామ సభలద్వారా గ్రామాలు పూర్తిఅభివృద్ధి చెందుతాయని అన్నారు. చాలాకాలం తరువాత తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎక్కువసమయం నిరీక్షణ లేకుండా కంపార్టుమెంట్లలోని భక్తులకు దర్శనం

- ఆలస్యం లేకుండా భక్తులను వదలాలి - అనధికార పార్కింగ్‌పై ఆగ్రహం




**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వచ్చిన భక్తులు సాఫీగా స్వామివారిని వీలైనంత తక్కువసమయంలో దర్శనం చేసుకునేలా చూడాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. వైకుంఠం కంపార్టుమెంట్లలోంచి భక్తులను దర్శనానికి ఆలస్యం లేకుండా వదలాలన్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లనుండి భక్తులను దర్శనానికి పంపిన వెంటనే పారిశుధ్యచర్యలు చేపట్టాలని ఆదేశించారు. కృష్ణతేజ కూడలి వద్ద భక్తులు క్యూలైన్లలోనికి ప్రవేశించే మార్గాల వద్ద కొందరు ప్రైవేట్ ట్యాక్సీ, జీపు డ్రైవర్లు అడ్డంగా పార్కింగ్ చేయడాన్ని చౌదరి గమనించారు. దీనిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనధికారిక పార్కింగ్ నివారించేందుకు స్థానిక పోలీసులతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శనివారం వేకువజామున 4గంటలనుండి ఉదయం 6గంటల వరకు వైకుంఠమ్ కంపార్టుమెంట్లు, వెలుపల క్యూలైన్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భక్తులకు పాలు, అల్పాహారం, అన్నప్రసాదాలు పంపిణీని గమనించారు. ఈ తనిఖీల్లో వైకుంఠమ్ ఎఇఒ గంగాధరం, మునిరత్నం, విఎస్ఒ అల్లంసురేంద్ర ఉన్నారు.

# నవంబరులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం: మంత్రి నారా లోకేశ్

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** పాఠశాల విద్యలో అనుహ్యమైన మార్పులు తీసుకుని వస్తామని మానవవనరుల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేసారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని నవంబరులో నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఉన్నత విద్య, నైపుణ్య గణనపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన పలు అంశాలపై అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. "ఎక్స్" వేదికగా ఆయన ఈ సమాచారాన్ని వెల్లడించారు. విద్యా సమీక్షలో లోకేష్ పరిశ్రమల యజమానులు, జాబ్ పోర్టల్స్ నిర్వాహకులతో మాట్లాడి మెరుగైన నైపుణ్య గణనకు సలహాలు తీసుకోవాలి. నైపుణ్య గణన తర్వాత యువతకు నైపుణ్యాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలి. సర్వే ద్వారా వివరాలతో యువత విద్యార్హతలు ,ఉపాధి, నైపుణ్యాలను క్రోడికరించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక రెస్యూమ్ తయారుచేస్తుంది. ఈ సమాచారాన్ని ప్రముఖ కంపెనీలు నేరుగా చూసేందుకు అవకాశం కల్పింస్తాం. దీంతో కంపెనీలకు అవసరమైన నైపుణ్యమున్న యువతను నేరుగా ఎంపిక చేసుకునే విధానం అందుబాటులోకి వస్తుంది. పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధమయ్యాక మంగళగిరిలో ప్రయోగాత్మకంగా గణన చేపట్టాలి అని సూచించారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో సైన్స్ ఫేర్, క్రీడా పోటీలు నిర్వహించాలని విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాలు పెంపొందించేందుకు అవసరమైన కిట్లు అందించాలని సూచించారు. పాఠశాల విద్యఅధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో ఏ స్థాయిలో ప్రశ్నపత్రాలు లీకైనా కఠిన చర్యలు తీసుకుంటాం. బడుల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ కొనసాగుతోంది.

అనకాపల్లి అనాథ ఆశ్రమంలో కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన నేపథ్యంలో ఇలాంటి ఘటనలే పునరావృతం కాకుండా వాటిల్లో నిరంతరం తనిఖీలు చేపట్టాలి. పాఠశాలల్లో ఆయాలు, రాత్రి కాపలాదారులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలి అనిలోకేశ్ ఆదేశించారు. యువతకు ఉపాధి కల్పించేందుకే నైపుణ్య గణన నిర్వహిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

# గ్రామ సచివాలయ ఉద్యోగులకు చంద్రబాబు మంచి కబురు

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం మంచికబురు చెప్పింది. గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాల స్థాయిలోనే బదిలీలకు అవకాశం కల్పిస్తోంది. బదిలీ కోరుకుంటున్న ఉద్యోగులు ఈ నెల 27 లోగా అధికారిక వెబ్ సైట్ లో లాగిన్ లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ లు పరిశీలించి వాటిని ప్రాధాన్యత కేటగిరీల వారీగా విభజిస్తారు. ఈనెల 29,30 తేదీల్లో బదిలీల కౌన్సిలింగ్ కు దరఖాస్తు చేసుకున్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు హాజరు కావాల్సి ఉంటుంది. పాలనా కారణాలు ఉంటే ఏ ఉద్యోగినైనా తప్పనిసరిగా బదిలీ చేసే అధికారం కూడా కలెక్టర్ లకు ఉంటుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. అలాగే ఏసీబీ, విజిలెన్స్ కేసులు ఉన్న ఉద్యోగులను బదిలీలకు అనర్హులుగా పేర్కొంది. బదిలీ అయిన ఉద్యోగులకు టీటీఏ గానీ మరే ఇతర ప్రయోజనాలు కూడా లభించవు. ఏ ఉద్యోగి తమ స్థానిక గ్రామ వార్డుల్లో పోస్టింగ్ కోసం దరఖాస్తు చేయకూడదు. నాన్ ఐటీడీఏ ప్రాంతాలతో పోలిస్తే ఐటీడీఏ ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యత ఇస్తారు. మ్యూచువల్, స్పౌజ్, మెడికల్, విభిన్న ప్రతిభావంతులు వితంతువులు ,గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లు మించి పన చేసిన వారు బదిలీకి అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది.

# ఆచార్య నాగార్జున వర్సిటీలో అరబిక్ భాషపై సర్టిఫికేట్ కోర్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 24,ప్రభాతవార్త :** వర్సిటీలోని అంతర్జాతీయ విద్యార్థుల విభాగం ఆధ్వర్యంలో "సర్టిఫికేట్ కోర్సు ఇన్ అరబిక్ లాంగ్వేజ్" అనే మూడు నెలల వ్యవధి కలిగిన కోర్సును ప్రారంభిస్తున్నట్లు ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి తెలిపారు. ఈ కోర్సు తరగతులను గుంటూరులోని అభ్యుదయ మహిళా కళాశాల ప్రాంగణంలో ప్రతిరోజు సాయంత్రం రెండు గంటలపాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కోర్సుతో గల్ఫ్ దేశాల్లో,కార్పొరేట్ కంపెనీల్లో అపార ఉద్యోగావకాశాలు ఉంటాయని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ ఉపకులపతి ఆచార్య గంగాధరరావు తెలియజేశారు. గుంటూరు పరిసర ప్రాంతాలవారికి అందుబాటులో ఉండేలా ఈ తరగతులను అభ్యుదయ మహిళా కళాశాల్లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈకోర్సుకు 8వ తరగతి చదివిన ప్రతి ఒక్కరూ అర్హులేనని, ఈ కోర్సుకు మూడు నెలలకు మొత్తం రూ.2,000లు రుసుము చెల్లించాలని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తెలిపారు. గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునేవారు, విద్యార్థులు సది వినియోగం చేసుకోవాలని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య రత్న షీలామణి తెలిపారు. ఈకోర్సును హైదరాబాద్ ఇఫ్లూ విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేసి నిష్ణాతులైన డాక్టర్ షేక్ మహ్మద్ ఇషాక్ ఆధ్వర్యంలో తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు అభ్యుదయ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ రోహిణిదేవి ని నేరుగా కలసి ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 0863-2231359, 9848139454లను సంప్రదించాలని ఆచార్య పద్మావతి సూచించారు.

# పూర్వీకులు కొన్న భూములపై రాజకీయ కుట్రలు

- పిఎంకే ఉడా మాజీ ఛైర్మన్ నల్లబాల కుటుంబీకులు

**పుంగనూరు,ఆగస్టు 24 ప్రభాతవార** పుంగనూరు మండలంలోని రాగానిపల్లి సర్వే 22లో మొత్తం 982.44 ఎకరాల భూమి రెండు కుటుంబీకులకు ఆనాటి పాలకులు రాజా శంకరరాయల్ వారి వద్ద నుంచి కొనుగోలు చేసిన భూమి అని,దీనిపై ఇప్పటి వరకు పూర్తి ఆధీనం తమదేనని పిఎంకే ఉడా మాజీ ఛైర్మన్,న్యాయవాది ఎన్.వెంకటరెడ్డియాదవ్ స్పష్టం చేశారు. ఈమేరకు ఆయన తన నివాస గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇటీవల కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవమని,దీనిపై తాము తప్పుడు కథనాలు ప్రచురించారంటూ కోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. వివరాలిలా ఉన్నాయి. పుంగనూరు జమీందారి పరిపాలనలో ఉన్నపుడు ఆనాటి పాలకులు రాజాశంకర రాయలు అడవినాధునికుంట తదితర ప్రాంతాలలోని 982పై చిలుకు ఎకరాలను తమ పెద్దలైన వారికి రికార్డుల పరంగా విక్రయించారన్నారు. జమీందారుల వారి వద్దనుంచి కొనుగోలు చేసుకున్న తమ పెద్దలు వారి కుటుంబ బాగ పరిష్కారంలో అమ్మ సావిత్రమ్మకు ఇచ్చారు. సావిత్రమ్మ కుమారుడుకు మహదేవ రాయలకు రిజిస్టరు డాక్యుమెంట్ మొత్తం పలు ఆస్తులన్నీ కుమారుని పేరుతో రాశారు. వీటన్నింటికి పట్టాలున్నాయి. అదే క్రమంలో జమీందారులు అనేక ప్రాంతాలను ప్రజలకు విక్రయించారన్నారు బోడెనాయునిపల్లి, పట్టణంలోని నాగప్పాలెం తదితర భూములన్నీ విక్రయించారని, వారి వీలునామాతో ఇతరులకు పట్టాలున్నాయని తెలిపారు. 1956లో కూడా శంకర్‌రాయల్‌పేరుతో అడంగల్ ఉందని, సర్వేసెటిల్ మెంట్ ద్వారా రఫ్ పట్టాను కూడా ఇచ్చారు. 1958లో రఫ్ పట్టాఇచ్చిన తరువాత ఆభూమిపై హక్కు పొందుతూ పన్నులు చెల్లిస్తూ, మరోసారి..దండోరా ద్వారా బహిరంగ ప్రకటన వేసిన తరువాత కూడా ఎటువంటి రఫ్ పట్టా అబ్జెక్సన్ లేకపోవడంతో తమ పెద్దలకు రైతు పట్టాఇచ్చారన్నారు.



నల్లబాల భూముల విషయంపై విలేకరులకు వివరిస్తున్న పిఎంకే ఉడా మాజీ ఛైర్మన్ వెంకటరెడ్డి కుటుంబీకులు

1957లో ఈభూమిని నల్లబాల వెంకటసామి,మత్తేటి రెడ్డెప్పరెడ్డిలు రిజిష్టరు పత్రం ద్వారా రాజాశంకర్‌రాయల్ వద్ద కొన్నారన్నారు. 1957లో రిజిష్టర్ పత్రం ద్వారా కొనుగోలు చేసుకున్నారని వివరించారు. తరువాత తమ భూములను కొంత విక్రయించామన్నారు. 1971లోనూ మరికొంత భూమి అమ్మామని తెలిపారు.

# రూరల్ డిఎస్పీని ఢీ కొట్టిన వాహనం

## గాయాలతో చికిత్స పొందుతున్న అధికారి

**వెంకటాచలం(నెల్లూరు) ఆగస్టు 24 ప్రభాతవార్త** జిల్లా ఎస్పీ అదేశాలతో అక్రమంగా మత్తు పదార్థాలు రవాణా జరుగుతుందని సమాచారం రావడంతో రూరల్ డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్‌రావు తెల్లవారు జామున వెంకటాచలం టోల్‌ప్లాజా వద్దకు పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టారు. మత్తు పదార్థాలు రవాణా చేస్తున్న వాహనం ఆపినట్టే ఆపి,ఒక్కసారిగా డిఎస్పీ మీదకు వాహనం దూసుకెళ్లింది. దీంతో డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్‌రావు గాయాలు అయినాయి. వాహనం అపకుండా వేగంగా పొదలకూరు వైపు వెళ్లింది. పోలీసులు వాహనంను పట్టుకునేందుకు పొదలకూరు, సంగం, అత్మకూరు, పోలీసు స్టేషన్‌లకు సమాచారం ఇచ్చారు. దీంతో అత్మకూరు సమీపంలోనని మర్రిపాడు మండలం, కోనసముద్రం వద్ద వాహనాన్ని చేజ్ చేసిన అత్మకూరు సిఐ గంగాధర్ వాహనం అదుపుతప్పి పోలాల్లోకి దూసుకెళ్లింది. దీంతో సిఐ గంగాదర్‌కు స్వల్ప గాయాలు అయినా విచారిస్తున్నారు.


# విద్యుత్ సంస్థల్లో కోర్టుతీర్పుల ప్రకారం ప్రమోషన్లివ్వాలి

**విజయవాడ, ఆగస్టు 24, ప్రభాత'వార్త' :** ప్రమోషన్లలో రిజర్వేషన్లలో జరుగుతున్న అనేక తప్పిదాలను సరిచేస్తూ సుప్రీంకోర్టు, ఏపి, తెలంగాణ హైకోర్టులు ఇచ్చిన తీర్పుల మేరకు ప్రమోషన్లను ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ బిసి, మరియు ఓసి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ప్రమోషన్లలో రిజర్వేషన్లలో జరుగుతున్న అనేక తప్పిదాలను సరిచేస్తూ గతంలో నాగరాజ్ మరియు జెర్నాల్‌సింగ్ కేసుల ద్వారా కొన్ని ప్రొసీజర్‌లు, పారామీటర్స్ ఫాలో అవ్వాలని తీర్పులిచ్చారని, అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డబ్ల్యుపి 4414 ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రమోషన్లు ఇచ్చేప్పుడు కొన్ని పేంామీటర్స్ ఫాలో అవ్వా లని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇవ్వాలన్నారు.

# వెన్నపూస రవీందర్‌రెడ్డికి వైఎస్సార్సీ తరపున రాష్ట్రస్థాయి పదవి

**అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ఆర్‌సిపి పంచాయితీరాజ్ విభాగం రాష్టట అధ్యక్షులుగా అనంతపురం మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రారెడ్డిని నియమించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ తరుపున పోరాడేతత్వం ఉన్న రవీందర్‌రెడ్డికి ఈ పదవి అప్పగించడం విశేషం. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరపున రాప్తాడు జడ్పిటిసిగా గెలుపొందిన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. అప్పట్లో కాంగ్రెస్ తరపున జిల్లా పరిషత్‌లో వివిధ సమస్యలపై గట్టిగా మాట్లాడి పార్టీ తరుపున మంచి పేరు తెచ్చుకున్నారు. మాజీ ఎ మ్మెల్సీ, మాజీ రాష్ట్ర ఎన్జీవో నేత వెన్నపూస గోపాల్‌రెడ్డి కుమారుడైన రవీంద్రారెడ్డి తనదైన శైలిలో పార్టీ కోసం కష్టపడ్డాడు. రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల స్థానానికి వైసీపీ తరపున రవీంద్రరెడ్డి పోటీ చేసి టిడిపి అభ్యర్థి చేతిలో గతంలో ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజాగా టిడిపి, జనసేన,

బిజెపి కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉన్న నేపథ్యంలో పలు నియామకాలను పార్టీ తరపున వైసీపీ చేపట్టడం అందులో భాగంగా వెన్నపూస రవీంద్రారెడ్డికి వైసీపీ పంచాయితీ రాజ్ రాష్ట్ర విభాగం అధ్యక్షునిగా నియమించారు. ఈ నియామకం పట్ల వెన్నపూస రవీంద్రారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పంచాయితీ రాజ్ విభాగపు పటిష్టత కోసం, పార్టీ అభివృద్ధి కొరకు వైఎస్ఆర్‌సిపి పార్టీ ప్రజా ప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను కలుపు కుంటూ అహర్నిశలు కృషి చేస్తామన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని ఆయన వెల్లడించారు.



వెన్నపూస రవీందర్‌రెడ్డి

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
OPERATION CIRCLE : VISAKHAPATNAM
"ape-Procurement Tender Notice"
Tenders are invited from APEPDCL for supply of Meters, Furniture through ape-Procurement. For further details please visit www.apeprocurement.gov.in Phone No.: 0891-2582302, 303 Email: cgm_pmm@apeasternpower.com
Advt-26 Chief General Manager (P&MM)

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.
టు, తేది: 14-08-2024
ఋణగ్రహీత చిరునామా: 1) శ్రీ కవల వెంకట నరసింహం, తండ్రి: శ్రీ కె.సూర్యనారాయణ, డి.నెం.5-16-34, ఎకెపి రోడ్డు, కొవ్వూరు, వార్డు-4, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534350. 2) శ్రీమతి గద్దె శ్రీవాణి, భర్త: జి.జయరామ కృష్ణ, డి.నెం.46-17-28/3, నిహారిక అపార్ట్‌మెంట్, టిటిడి కళ్యాణ మండపం దగ్గర, దానవాయిపేట, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533101. 3) శ్రీమతి తడికమళ్ళ విమలారాణి, భర్త: శ్రీ టి.సూరేశ్వర గుప్తా, డి.నెం.9-6-6, ఫ్యాక్టరీ రోడ్డు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, కొవ్వూరు, పశ్చిమగోదావరి జిల్లా-534350. 4) శ్రీ బల్ల స్వామి అయ్యప్ప, తండ్రి: శ్రీ బి.బాబురావు, డి.నెం.3/8, వాసుదేవర వీధి, గోకవరం, తూర్పుగోదావరి జిల్లా-533286. 5) శ్రీమతి బల్ల సూర్యకుమారి, భర్త: శ్రీ బి.బాబురావు, డి.నెం.3/8, వాసుదేవర వీధి, గోకవరం, తూర్పుగోదావరి జిల్లా-533286. 6) శ్రీమతి మొగలి దుర్గాదేవి, భర్త: శ్రీ ఎం.వీరమోహనరావు, డి.నెం.10-231/1, గాంధీనగరం, గొల్లప్రోలు, తూర్పుగోదావరి జిల్లా-533445. 7) శ్రీమతి కొమ్మన పోశివేణి, భర్త: కె.సూరిబాబు, డి.నెం.1-58ఎ, తాడిమళ్ళ, నిడదవోలు, పశ్చిమగోదావరి జిల్లా-534305. 8) శ్రీ అడ్డగర్ల వెంకట సుబ్బారావు, తండ్రి. ఎ.గరటయ్య, డి.నెం.1-93/1, కరణం గారి వీధి, ఆరుగొలను, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమగోదావరి జిల్లా-534146.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 05-07-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.02-07-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.2,39,66,677/- (అక్షరాల రెండు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల ఆరు వందల డబ్బై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.03.07.2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.20.10.2021న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.24-10-2021న (సాక్షి : పశ్చిమగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.05-07-2021న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తి వివరములు
రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.645/2019, తేది.06.02.2019 ప్రకారం శ్రీ కవల వెంకట నరసింహం, తండ్రి : శ్రీ కవల సూర్యనారాయణ గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమగోదావరి జిల్లా (ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా), కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, కొవ్వూరు మండలం, కొవ్వూరు గ్రామం, 12వ వార్డు, ప్రస్తుత 13వ వార్డు, ఆర్.ఎస్.నెం.648/2లో 610 చ॥గ॥లు లేదా 510.021 చ॥మీ॥ల ఖాళీ స్థలం అందు డోర్ నెం.12-1-61, అసెస్‌మెంట్ నెం.1076004857తో గల కూల్చివేయబడిన భవనంతో కూడిన ఆస్తి అన్ని ఈజీమెంట్రీ హక్కులతో కలదు. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: పరిమి వెంకట సత్యనారాయణ గారి స్థలం మరియు ఇల్లు, ఉత్తరం: ఆర్‌డిఓ ఆఫీస్ స్థలం, దక్షిణం: కాళహస్తి సరోజనమ్మ గారి ప్రహరీగోడ.
తేది: 23-08-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సీజనల్ వ్యాధులతో రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీతో పాటు ఫీవర్ ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈ ఆసుపత్రులకు వస్తున్నవారిలో సగానికి పైగా సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న వారేనని ఆసుపత్రి వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా, రాష్ట్రంలో కొన్నిచోట్ల వైద్య,ఆరోగ్యశాఖ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు రావడం లేదన్న విమర్శలున్నాయి. పని చేసే చోట కాకుండా దగ్గరలోని పట్టణాలలో నివాసం ఉంటూ ఏదో సమయానికి ఆసుపత్రులకు వచ్చి వెళుతుండటంతో పిహెచ్‌సిలలో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.దీంతో తప్పనిపరిస్థితుల్లో ప్రజలు వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.ఇదిలా ఉండగా, రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రాష్ట్రప్రజారోగ్య విభాగం డైరెక్టర్ డా.రవీందర్‌నాయక్ సూచించారు.వర్షాల కారణంగా ఉష్ణోగ్రతలలో తగ్గుదల, గాలిలో తేమవంటి వాతావరణ మార్పులవల్ల వైరల్ ఇన్ఫెక్షన్లు సోకేప్రమాదం ఉందన్నారు.అలాగే దోమలు,ఆహారం, నీటి ద్వారా వ్యాధుల వ్యాప్తి పొంచి ఉంటుందనీ, వీటి కారణంగా మలేరియా, డెంగీ, చికున్ గున్యా వంటి వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.దోమల సంతానోత్పత్తి సమయాలైన ఉదయం, సాయంత్రం తలుపులు,కిటికీలు మూసిఉంచాలని, దోమలు కుట్టకుండా లోషన్లు రాసుకోవాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాలలో, మురుగు కాల్వల్లో నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలనీ, కాచివడబోసిన నీళ్లు, బయట ఉన్నప్పుడు బాటిల్డ్‌వాటర్ తీసుకోవాలని ఈ సందర్భంగా డా.రవీందర్ నాయక్ సూచించారు.

# వైరల్ జ్వరాల బారిన తెలంగాణ

**వేదాంతాచార్యులు**

తెలంగాణను వైరల్ జ్వరాలు వణికిస్తున్నాయి. రాష్ట్రంలోని పల్లెటూళ్లు, ఏజెన్సీ ప్రాంతాలు మొదలుకొని నగరాల దాకా ప్రతీ ఇంటిలో ఒక వ్యక్తి జ్వరాల బారిన పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాలతో పాటు మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా శరీర ఉష్ణోగ్రతల్లో ఒక్కసారిగా మార్పులు రావడంతోపాటు దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ లక్షణాలను సాధారణ జ్వరాలుగా నిర్లక్ష్యం చేసి మరి కొందరు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. రాష్ట్రంలో డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రజలు డెంగీతో విలవిల్లాడుతున్నారు. రాష్ట్రంలో పల్లెటూళ్లు, పట్టణ ప్రాంతాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో డెంగీ విజృంభిస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. డెంగీ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. రెండోసారి డెంగీ వైరస్ సోకిన వ్యక్తులలో ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు, కీళ్లనొప్పులు డెంగీ లక్షణాలు. ఈ వ్యాధి ప్రభావం అధికంగా ఉన్న వారిలో తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. ఈ వైరస్ సోకిన మనిషిలో రక్తస్రావం, షాక్‌కు దారితీస్తాయి. ఇది చివరికిప్రాణాంతకంగా మారుతుంది. కొన్నిసార్లు డెంగీ జ్వరం దోమల కాటు కారణంగా సంభవిస్తుంది. డెంగీ కారక దోమ ఒక వ్యక్తిని కుట్టినప్పుడు ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. అయితే, డెంగీ సోకిన వ్యక్తి కోలుకున్న తరువాత దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి ఉంటుంది. డెంగీ వైరస్ మరొక లక్షణం తేలిపాటి ఫ్లూ లేదా ఇతర సాధారణ వైరల్ ఫీవర్ మాదిరి కనిపిస్తుంది. డెంగీ వైరస్ ఏడిస్ ఈజిప్టై అనే దోమకాటు వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. పగలు కుట్టే దోమల వల్ల ఇతరులకు సంక్రమిస్తుంది. ఇంటి పరిసరాల్లో నీళ్లు ఎక్కువగా నిలిచిఉన్నా దోమలు వృద్ధి చెందుతాయి. ఎయిర్ కూలర్స్, రిఫ్రిజిరేటర్‌లో గల డ్రిప్‌ప్యాన్, పూలకుండీలు, టైర్లు, మూతపెట్టని నీరు నిల్వచేసే తొట్టీలు, కుండీలు, ఫౌంటెన్స్ ద్వారా దోమలు గుడ్లు పెట్టి తరువాత ఈ వైరస్ ఇతరులకు వ్యాపిస్తుంది. సాధారణంగా మనిషి శరీరంలో ప్లేట్‌లెట్ కణాలు 1.5లక్షల నుంచి 4.5 లక్షల వరకూ ఉంటాయి. డెంగీ సోకిన వ్యక్తికి ప్లేట్‌లెట్‌లు 40వేల వరకు ఉంటే సాధారణంగా రక్తస్రావం కాదని, 30 వేలవరకు ఉంటే రక్తస్రావం కొద్దిగా కావొచ్చని వైద్యులు పేర్కొంటున్నారు. 20వేలకు పడిపోతే రక్తస్రావం ఎక్కువగా అవుతుందని, ఆసంఖ్య 10 వేలు మాత్రమే ఉంటే బ్లీడింగ్ విపరీతంగా ఉంటుందని వైద్యులు వివరిస్తున్నారు. డెంగీ లక్షణాలు కనిపించిన వెంటనే సరైన ట్రీట్‌మెంట్ తీసుకోవాలనీ, మంచి బలమైన పౌష్టికాహారం తీసుకోవాలనీ, డీహైడ్రేషన్‌కు గురి కాకుండా లిక్విడ్స్ ఎక్కు



వగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దాదాపు అన్ని ఆసుపత్రుల్లోనూ ఓపి సగటున 10 నుంచి 30 శాతం వరకు పెరిగింది. మారుమూల ప్రాంతాలు,ఏజెన్సీ ఏరియాల్లో ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉన్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఇరవై రోజులుగా డెంగీ బాధితుల సంఖ్య అంతకంతకూ పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశం. ప్రస్తుతం రాష్ట్రంలో విచిత్రమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. వేసవిని తలపించే విధంగాఎండలు దంచికొడుతుండగా అందుకు భిన్నంగా భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో వేసవి కాలం ముగిసి వర్షాకాలం ప్రారంభం కాగానే రాష్ట్రంలో జలుబు,దగ్గు, శ్వాస సంబంధిత వ్యాధులు విస్తరిస్తున్నాయి. దీనికితోడు వర్షాల కారణంగా పారిశుధ్యం లోపించడంతో దోమల వ్యాప్తి బాగా పెరిగింది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా జ్వరాలు విస్తరిస్తున్నాయి. ప్రధానంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు, సూర్యాపేట, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో డెంగీ కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు అధికారికంగా 4395 డెంగీ కేసులు నమోదు కాగా, అందులో మూడోవంతు హైదరాబాద్‌లో నమోదు కావడం గమనార్హం. గత మూడు నెలలుగా ఈ సంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వస్తోంది. రాష్ట్రంలో ఈ ఏడాది కొన్ని జిల్లాలలో నమోదైన డెంగీ కేసులను పరిశీలిస్తే హైదరాబాద్‌లో 1751, సూర్యా పేట 416, మేడ్చల్ 399, ఖమ్మం 367, నల్గొండ 340, రంగారెడ్డి 310 కేసులు నమోదైనట్లు అధికారులు పేర్కొంటు న్నారు. రాష్ట్రంలో జూన్ వరకు 1078 మంది డెంగీ బారిన పడగా, ఒక్క ఆగస్టు నెలలో ఇప్పటి వరకు 1856కు పైగా నమోదు కావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.అయితే, అనధికారికంగా ఈ కేసులసంఖ్య అంతకు పదిరెట్లు ఉండవచ్చని వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో రోజువారీ ఓపి సగటున 1100 నుంచి 1700వరకు ఉండగా, గతవారం రోజులుగా 2300 వరకు నమోదు అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జ్వరాలతో చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న వారిలో డెంగ్యూజ్వరాలకుతోడు రాష్ట్రంలో మలేరియా, చికెన్ గున్యా, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ లక్షణాలు ఉంటున్నాయి. అనుమానిత కేసుల రక్త నమూనాలను సేకరించి వ్యాధులను నిర్ధారిస్తున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ప్రాణాంతక డెంగీ వ్యాధి తాజాగా ఇద్దరిని బలిగొంది. రంగారెడ్డి జిల్లాలో డెంగీతో తొమ్మిదేళ్ల బాలుడు మృతి చెందగా, సిరిసిల్ల జిల్లాలో డెంగీ లక్షణాలతో ఓ మహిళ మృతి చెందింది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామానికి చెందిన గౌతమ్‌కు జ్వరం రావడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చూపించారు. బాలుడికి డెంగీ వచ్చినట్లు వైద్యులు ధృవీకరించి చికిత్స అందించారు. అయితే బాలుడి ఆరోగ్యం అప్పటివరకు బాగానే ఉన్నప్పటికీ మళ్లీ జ్వరం రావడంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మరో ఘటనలో రాజన్న సిరిసిల్ల మామిడిపల్లి గ్రామానికి చెందిన ఇందిర అనే మహిళ డెంగీ లక్షణాలతో మృతి చెందింది. వారంరోజులు క్రితంజ్వరం లక్షణాలు కనిపించగా, హఠాత్తుగా జ్వరం ఎక్కువ కావడంతో సమీపంలోని వేములవాడ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆ మహిళ మృతి చెందింది. అయితే, గ్రామాలు, మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ రోజులు నీటిని నిల్వచేసి ఉంచడం కారణంగా విషజ్వరాలు కారకమైన దోమలు ఈ నీటిలో వృద్ధి చెందుతుంటాయి. అయితే, దోమకాటుకు గురైన వ్యక్తికి కొన్నిసార్లు సాధారణ జ్వరం రావడంతో ఆ ప్రాంతాల ప్రజలు అందుబాటులో ఉండే ప్రైవేట్ వైద్యుల వద్దకు తీసుకుని వెళుతుంటారు.సరైన పరీక్షలు చేయకుండానే రెండు మూడు రోజులు వాడేట్లే మందులు వాడి ఆ తరువాత కూడా జ్వరం తగ్గకపోవడంతో తీరా సమీపంలోని పట్టణాలు,నగరాల్లోకి ఆసుపత్రులకు తీసుకుని వెళుతున్నారు. సరైన వైద్యం అందని కారణంగా డెంగీ ఇతర విషజ్వరాల బారినపడిన వారు మృత్యువాత పడుతున్నారు. తెలంగాణలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా ఉష్ణోగ్రతలు తగ్గడంతో, గాలిలో తేమ వంటి వాతావరణ మార్పులు జరిగి వైరల్ ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది. సాధారణంగా వర్షాకాలంలో దోమల బెడద కారణంగా మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలుతాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగీ నియంత్రణకు టెస్టింగ్ కిట్లు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పిహెచ్‌సిలకు పంపడంతో పాటు జ్వరాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. అన్ని పిహెచ్‌సిలలో అవసరమైన మందులు సిద్ధంగా ఉంచడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించింది. ●

---

జార్ఖండ్

# కొత్త దారి ఎటు?

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయ ఆటలో 'ప్రత్యామ్నాయం' అనేది చాలా సాధారణమైన విషయమే. ఎంత చక్రం తిప్పే నేతలైనా చాలా తరచుగా ప్రత్యామ్నాయంవైపు ముఖం తిప్పవలసి వస్తూంటుంది. పరిస్థితులు అలా మారిపోతుంటాయి. వారి అవస్థలు నవ్వు తెప్పిస్తాయి కూడా. జార్ఖండ్ తాజా మాజీ ముఖ్యమంత్రి చంపయ్‌సోరెన్ పరిస్థితి సరిగ్గా అటువంటిదే. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. తిరిగిఅదే ప్రత్యేకమైన పరిస్థితుల్లో పదవి నుండి దిగిపోయారు. నిజానికి దింపేశారు అనాలి. గత ఫిబ్రవరి 2వ తేదీన ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పుడు అనుకొని ఉండకపోవచ్చు.తాను ఐదునెలలకంటె ఎక్కువ అధికారంలో ఉంటానని, జార్ఖండ్ ముక్తిమోర్చ (జెఎంఎం)లో చాలా సీనియర్ నేత, ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన చంపయ్ సోరెన్ రాజకీయ సంక్షోభం తలెత్తిన సమయంలో తొలిసారి సిఎం అయ్యారు. మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అప్పటి సిఎం అయిన హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేయడానికి యత్నించడం, దానికి ఒక రోజు ముందుగానే ఆయన పదవికి రాజీనామా చేయడంతో ఎవరో ఒకరిని సిఎం చేయవలసిన అవసరం ఏర్పడింది. హేమంత్ భార్యను కూడాకొందరు ప్రతిపాదించారు. బీహార్‌లో లాలూయాదవ్ పశుగ్రాస కుంభకోణంలో అరెస్టయినప్పుడు సిఎం పదవిని ఆయన భార్య రబ్రీదేవి అధిష్ఠించినట్లుగా హేమంత్ కూడా తన పదవిని భార్య కల్పనకు అప్పగించాలనుకున్నారు.జెఎంఎం వ్యవస్థాపక అధ్యక్షుడైన శిబుసోరెన్ కుమారునిగా, రెండుసార్లు సిఎంగా హేమంత్ రాష్ట్రంలో కీలకపాత్రనే పోషిస్తున్నారు. అయితే భూ కుంభకోణం, మనీలాండరింగ్ ఆరోపణల్లో చిక్కుకొని చివరికి సిఎం పదవినే వదులుకున్నారు. ఆరునెలల క్రితం చంపయ్ సోరెన్‌ను సిఎం అభ్యర్థిగా పార్టీఎంపిక చేయడానికి ముందు నిజానికి చాలా రాజకీయమే నడిచింది.గిరిజన నేతగా పలుకుబడి ఉన్న చంపయ్‌కి ఉద్యమ నేపథ్యం కూడా బాగానే ఉంది. 90 దశకంలో జార్ఖండ్ ఉద్యమం ఉధృతంగా సాగుతున్నప్పుడు శిబుసోరెన్‌తో కలిసి ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంపయ్‌కి కూడా తగిన ప్రాధాన్యమేలభించింది. శిబుసోరెన్ వర్గంలో చాలా ముఖ్యస్థానంలోఉన్న చంపయ్‌ని అప్పట్లోనే సిఎం చేయాలనుకున్నారు. కానీ హేమంత్ పోటీకి దిగడంతో సహజంగానే ఆయనకే ప్రాధాన్యత లభించింది. శిబు కుమారునిగా సిఎం అయిన హేమంత్ తర్వాత భారీ కుంభకోణాలలోనే చిక్కుకొన్నారు. ఆ సమయంలో చంపయ్‌ని పార్టీదాదాపు విస్మరించిందనేచెప్పాలి.ఒకసందర్భంలో ఆయనకు మంత్రిపదవి లభించినా, అది తాత్కాలికమే అయింది. పోటీ చేసిన ప్రతిసారి ఎమ్మెల్యేగా ఎన్నికవుతున్నా పార్టీలోను, ప్రభుత్వంలోను తనకు తగిన ప్రాధాన్యం లభించకపోవడంతో'ప్రత్యామ్నాయం' కోసం ఆయన ఎప్పటి నుంచో ఎదురు చూస్తూనే ఉన్నారు.



చంపయ్ సోరెన్

అది గమనించినపార్టీ అధిష్ఠానం గత ఫిబ్రవరిలో హేమంత్ విధిలేని పరిస్థితిలో రాజీనామా చేయగానే సిఎం పదవిని చంపయ్‌కి అప్పగించింది. అప్పటికి హేమంత్ భార్యకు శాసన సభ్యత్వం లేకపోవడం కూడా మరోకారణం కావచ్చు. పోటీ లేకుండా చంపయ్ సిఎం పదవిని అధిష్ఠించారు. అయితే అయిదు నెలలకే ఆయనపదవిని కోల్పోవలసి వచ్చింది.హేమంత్‌ను బెయిల్‌పై విడుదల చేయడంతో ఆయన మళ్లీ సిఎం పదవిని అధిష్ఠించారు.ఒక ఆపత్సమయంలో చంపయ్‌కిసిఎం పదవి ఇచ్చినపుడు ఆయనను పదవీకాలంముగిసేదాకా కొనసాగనిచ్చిఉంటే జెఎంఎంకు,హేమంత్‌కు కూడా హుందాగా ఉండి ఉండేది. కానీ జూన్ 28న హేమంత్ విడుదల కాగానే చంపయ్‌కి సంకేతాలు వెళ్లాయిరాజీనామా చేయాలని అధిష్ఠానం చెప్పాక తప్పదుగనుక చంపయ్ వెంటనే రాజీనామా చేసి పదవిని పదిలంగా హేమంత్‌కు అప్పగించేశారు.అయితే కథ అక్కడే కొత్తమలుపు తిరగడం గమనించవలసిన అంశం. తాను బలవంతంగా రాజీనామాచేయవలసి రావడంతోపాటు చాలా అవమానకరమైన పరిస్థితుల మధ్య వైదొలగలవలసి వచ్చిందని ఆయన గతవారం చెబుతున్నప్పుడు రాజకీయస్వార్థం ఎన్నిరంగులుపులుముకొంటుందో! అనే అభిప్రాయమే అందరిలో కలిగింది.'వచ్చి ఐదు నెలలేగా అయింది' అంటూ చంపయ్ బెట్టుచేశారనీ, కానీ రాజీనామా చేయకపోతే క్రమశిక్షణ చర్య తీసుకోవలసి వస్తుందని పార్టీఅధిష్ఠానం హెచ్చరించడంతోఅప్ప టికప్పుడు రాజీనామా చేసినా,అప్పటినుండిప్రత్యామ్నాయం కోసం అన్వేషిస్తున్నారనీ చెబుతున్నారు.చంపయ్‌కి 12మందిఎమ్మెల్యేల మద్దతు ఉన్నట్లుగా తెలుస్తోంది. మొత్తం 81మంది సభ్యులున్న జార్ఖండ్ అసెంబ్లీలో కాంగ్రెస్,ఆర్‌జెడి మద్దతుతో జెఎంఎం అధికారంలోకి వచ్చింది.43మంది సభ్యుల బలం ఉన్నా నిజానికి దినదిన గండమే.వారిలో నుంచి చంపయ్ మద్దతుదారులు బయటికివస్తేహేమంత్ ప్రభుత్వం కూలిపోతుంది. అసంతృప్తితో ఉన్న చంపయ్ గతవారమంతా బిజెపి, కాంగ్రెస్ అధిష్ఠాన నేతలతో నిర్విరామంగా చర్చలు జరిపారు గానీ హేమంత్ ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి కాంగ్రెస్ అంగీకరించకపోవడం,బిజెపి అధిష్ఠానం చంపయ్‌ని పూర్తిగా విశ్వసించకపోవడంతో ఇక తనకు'ప్రత్యామ్నాయం' తప్పదనే ఆయన భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది.కొత్తపార్టీ ఏర్పాటు చేయడమే తగినప్రత్యామ్నాయమనుకొంటున్నచంపయ్ ఇప్పుడు ఆదిశగానే పావులు కదుపుతున్నట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు.చంపయ్‌ని తమవైపు తిప్పుకొంటే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి వెంటనే అసెంబ్లీ ఎన్నికలు జరపవచ్చని కూడా బిజెపి భావిస్తున్నదనీ,ఆపార్టీతో చంపయ్ చర్చలు ఫలప్రదమైతే అదే ఆయనకు ప్రత్యామ్నాయమవుతుందనీ,అలా జరగకపోతే కొత్త పార్టీ సరైన ప్రత్యామ్నాయంగా ఆయన భావిస్తున్నారనీ, జెఎంఎంలో మాత్రం ఇక కొనసాగకపోవచ్చునీ గట్టిగా వినిపిస్తోంది. ఏదిఏమైనా సుదీర్ఘ రాజకీయ జీవితంగల చంపయ్‌కి ఇప్పుడు 'ప్రత్యామ్నాయం' వెతకవలసిన పరిస్థితి ఎదురైంది. ●

---

బంగ్లాదేశ్

# వెంటాడుతున్న 'బందీ' భయం!

**గన్ని మోహన్**

బంగ్లాదేశ్‌లో వెల్లువెత్తిన నిరసనల ఉద్యమంతో తీవ్రస్థాయి హింస చెలరేగి, చివరకు సైన్యం అదుపులోకి దేశం వెళ్లడం, అవామీ లీగ్ అధినేత షేక్‌హసీనా రాజీనామా చేసి దేశం వీడి భారత్‌లో ఆశ్రయం పొందుతుండటం మనకు తెలిసిందే. ముందుగా బ్రిటన్ లేదా సౌదీఅరేబియాకు వెళ్లాలని తలపోసినా బ్రిటన్ తమకు ఎలాంటి ప్రతిపాదన రాలేదని, తన అయిష్టతను పరోక్షంగా తెలియడంతో భారత్‌లోనే కొంతకాలం ఉండాలని హసీనా నిర్ణయించుకున్నారు.దీనికితోడు భారత్‌సైతం అందుకుఎలాంటి అభ్యంతరాలు తెలపడంలేదు. బంగ్లాలో హసీనా ప్రభుత్వంకూల్చివేతకు అమెరికాయే కుట్రచేసిందని హసీనా బహిరంగంగానే ఆరోపణలుచేసారు. మరోపక్క ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్‌ఐ వేగుల హస్తం కూడా ఉందని, విద్యార్థుల ఉద్యమంలో ఉగ్రవాదులు,దేశవ్యతిరేకశక్తులు చేరారని హసీనా కూడా ఆరోపించారు. అయితే అందుకు బలమైన ఆరోపణలు ఏమీరాకపోయినా ఇప్పుడు హసీనాను తమ దేశానికి అప్పగించాలని,ఆమెపై హత్య, ఆస్తుల విధ్వంసం, కిడ్నాప్,దోపిడీ వంటి కేసులు నమోదుచేసారు. ప్రతికేసులోనూ ఆమెపేరు చేర్చి ఆమెకేబినెట్ సభ్యులు సంబంధిత శాఖల హసీనా విధేయులైన అధికారులను చేర్చిమరీ న్యాయస్థానాల్లో వేసిన పిటిషన్లపై హసీనాకు కేసులు శరపరంపరగాఎదురవుతున్నాయి. ఇప్పుడు భారత్‌కు బంగ్లాదేశ్‌నుంచి వస్తున్న డిమాండ్ ఒక్కటే. నేరస్తుల అప్పగింత ఒప్పందాన్ని అనుసరించి షేక్ హసీనాను తమదేశానికి అప్పగిస్తే ఆమెపై నమోదైన కేసులు విచారణ చేస్తామని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం చెప్పకపోయినా ప్రభుత్వ మద్దతు ఉన్న బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీఅధినేత మాజీ ప్రధాని ఖలీదాజియా డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ డిమాండ్‌పై భారత్ స్పందించకపోయినా భవిష్యత్తులో ఒత్తిడి పెరిగే అవకాశాలు లేకపోలేదు. అయితే ఇందుకు సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచవచ్చన్నవాదనలు కూడా ఉన్నాయి. అయితే హసీనాను భారత్ నుంచి తీసుకురావడం అంతతేలికకాదన్న అంశం బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకులకు సైతంతెలుసు. అందుకు ఈఅప్పగింత ఒప్పందంలోఉన్న లొసుగులు, షరతులు, నిబంధనలేనని చెప్పాలి. ఈప్రకారం చూస్తే హసీనాను అప్పగించేపరంగా న్యాయపరంగా ఎదురయ్యే చిక్కులు, ఎత్తుగడలతో వాయిదా కూడావేయవచ్చు. వాస్తవానికి షేక్ హసీనా భారత్‌కు గడచిన 50ఏళ్లుగా అత్యంత విశ్వసనీయమైన భాగస్వామిగా కొనసాగుతున్నారు. రాజకీయ పరమైన అభియోగాలు, నేరాలు ఎదుర్కొంటున్న వ్యక్తులు అప్పగించే ప్రతిపాదనలు వస్తే తిరస్కరించవచ్చని 2013లో రెండు దేశాల మధ్యజరిగిన ఖైదీల అప్పగింత ఒప్పందం చెపుతోంది.రాజకీయాలకు సంబంధించినదైతే నిష్కర్షగా తిరస్కరించవచ్చు. అయితే హసీనాపైహత్య, అదృశ్యం, బాంబుదాడులు, ఉగ్రవాదం, కిడ్నాప్ వంటి కేసులున్నాయి. సుమారు 30కిపైగా కేసులు ఇప్పుడు ఆమెను విచారించాలని కోర్టులు ఆదేశాలిచ్చాయి.



షేక్ హసీనా

వాస్తవానికి విదేశాలకు పరారైన ఉద్దేశ్యపూర్వక ఆర్థిక నేరగాళ్లనే భారత్ తీసుకురాలేకపోతోంది. విజయ్‌మాల్యా, నీరవ్‌మోడీలతోటు పాటు ముంబయిపేలుళ్ల నిందితుడు తహవ్వూర్ రాణా వంటివారిని ఇప్పటికీ రప్పించలేని పరిస్థితి ఉంది. అయితే ఈ ఒప్పందానికి పదేళ్లక్రితం సవరణతెచ్చారు. బంగ్లాదేశ్‌లో ఏకోర్టు అయినా హసీనాఅరెస్టుకు వారంట్ జారీచేస్తే విధిగాభారత్ అప్పగించాలని బంగ్లా డిమాండ్‌చేసే వీలుంటుంది. అయితే ఒప్పందంలోని పదవ అధికరణం మూడో క్లాజ్‌ప్రకారం అప్పగించాలని చెపుతున్నా ఇదే అధికరణంలోని మరికొన్ని సెక్షన్లు అప్పగింతను తిరస్కరించవచ్చని కూడా చెపుతున్నాయి.అయితే భారత్‌లో షేక్ హసీనాపై ఎలాంటి కేసులు నమోదయి లేవు. అందువల్ల హసీనా అప్పగింత డిమాండ్‌పెరిగితే భారత్ నిస్సహాయత వ్యక్తంచేసే వీలుకూడా ఉంటుంది. అయితే సహజ న్యాయసూత్రాలు, చిత్తశుద్ధితో జరగలేదని భావిస్తే అభ్యర్థనను తిరస్కరించవచ్చని కూడా న్యాయసూత్రాలు చెపుతున్నాయి. అయితే హసీనా అప్పగింత వెంటనే తిరస్కరించకుండా పెండింగ్‌లో పెట్టవచ్చు. హసీనా ఏ పరిస్థితుల్లో భారత్ వచ్చారో భారత్‌కు స్పష్టంగా తెలుసు.ఆపదలో ఆశ్రయం ఇచ్చి మళ్లీ ఆమెను ఆపదల్లోకి పంపించడం భారత్ ప్రతిష్ఠను మంటగలుపుకున్నట్లే అవుతుంది. అలాగే హసీనాకు అండగా నిలవకపోతేరానున్న రోజుల్లో భారత్‌ను ఏ ఒక్కదేశం కూడా నమ్మేపరిస్థితి ఉండదు.అయితే అప్పగింత ఒప్పందంలోని లొసుగుల ఆధారంగా నెలలే కాదు ఏళ్లతరబడి కూడా పెండింగ్‌లో ఉంచే వీలుఉంటుందని న్యాయనిపుణులు, మాజీ రాయబారులు స్పష్టంచేస్తున్నారు. ఈలోపు షేక్‌హసీనా భారత్‌ను వీడి వెళ్లే ఆలోచన చేస్తే భారత్‌కు మరింతగా సులువవుతుంది. హసీనా వేరే దేశం వెళవచ్చన్న ఆలోచనలను భారత్‌సైతం కొట్టివేయడంలేదు. అదే జరిగితే ఆమెను అప్పగించాలన్న ప్రతిపాదన అభ్యర్థన రావడం, భారత్ నిర్ణయం తీసుకోవడం వంటి అంశాలు కూడా తలెత్తే అవకాశంలేదు.మొత్తంగా చూస్తే బంగ్లాదేశ్ విమోచనకు అవిరళకృషి చేసిన బంగాబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ ఎలా దారుణ హత్యకు గురయ్యారో ఇప్పుడు బంగ్లాదేశ్‌కు వెళ్లాల్సివస్తే షేక్ హసీనాకు ఇంచుమించు అలాంటి పరిస్థితులే ఎదురవుతాయి. అందువల్ల ఎంతో రాజకీయ చతురత కలిగిన హసీనా తొందరపాటు నిర్ణయాలు తీసుకోరనే భావించాలి. బ్రిటన్‌కు వెళ్లాలన్న ఆలోచనను విరమించుకున్న ప్రధాని షేక్ హసీనాకు భారత్ పరంగా ఎలాంటి అడ్డంకులు, అవాంతరాలు లేనందువల్ల తనదేశంలో ఎన్నికల ప్రకటన వచ్చేంతవరకూ భారత్‌లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నా అందుకు ఎలాంటి వ్యతిరేకత రాదు. అందువల్ల బందీగా వెళ్లడం కంటే అధినేతగానే తన దేశానికి వెళ్లాలని బంగబంధు కుమార్తె ధృఢసంకల్పంతో ఉన్నారు. ఇప్పుడు ఆమెపట్ల భారత్ అనుసరించే వైఖరే క్రియాశీలకం కానున్నదనడంలో సందేహంలేదు. ●

---

# వైద్య విద్యార్థులకు రక్షణ కల్పించాలి



తండ సదానందం

మొన్న నిర్భయ, నిన్న దిశ, నేడు కోల్‌కతా డాక్టర్‌పై అత్యాచారం. ఇలా దేశంలో ప్రతి 16 నిమిషాలకు ఒక రేప్ కేస్ జరుగుతుంది.దేశంలో మహిళల భద్రత సంక్షేమం కరవైంది. ఆడపిల్లలపై అమానుష అత్యాచార ఘటనలు నిత్యకృత్యమైనాయి. పసిపాప నుండి పండు ముదుసలి వరకు అత్యాచారాలకు గురవుతూనేఉన్నారు.అలాంటి దుర్ఘటనే మరొకటి వెలుగులోకి రావడం విషాదకరం.ఆగస్టు 9వ తేదీ రాత్రి కోల్‌కతాలోని ఆర్‌జికర్ బోధన ఆస్పత్రిలో 31 సంవత్సరాల మౌమిత దేబ్‌నాథ్ అనే పీజీ డాక్టర్ దారుణాతి దారుణంగా అత్యాచారానికి గురై, క్రూరంగా చంపివేయబడింది. దీంతో మరోసారి దేశమంతా నిరసన జ్వాలలు చెలరేగాయి. 2012లో ఢిల్లీలో నిర్భయపై జరిగిన అత్యాచారంలా దేశమంతా ప్రకంపనలు మొదలయ్యాయి. అత్యంత పాశవికంగా, కిరాతకంగా, లైంగికదాడి చేసి ప్రాణదాత ప్రాణాలను హరించి వేయడంతో దేశవ్యాప్తంగా,డాక్టర్లు సమ్మెకు పిలుపునిచ్చి సంఘీభావంగా రోడ్లపైకి ఎక్కి తమ ఆర్తనాధాలను సమాజానికి అర్థమయ్యేలా వ్యక్తపరుస్తున్నారు. గతంలో జరిగిన అత్యాచారాలకు వైద్యురాలిపై జరిగిన కర్కశకాండకు తేడా ఎంతోఉన్నది. సాధారణంగా రాత్రిపూట అమ్మాయిలు తిరగడం వలన, దుస్తులు ధరించడం వల్ల రెచ్చగొట్టే చర్యలు ఉండటంవల్ల అత్యాచారాలు జరుగుతున్నాయని అమ్మాయిలను తప్పుపట్టే ఘటనలు లేకపోలేదు. కానీ ఈ పీజీ డాక్టర్ నైట్ డ్యూటీలో ఉండగా జనాలతో కిటకిటలాడే ఆస్పత్రిలో, సెమినార్ రూమ్లో విశ్రాంతి తీసుకుంటుండగా, సీసీ కెమెరాల నిఘా నీడలో రాత్రి రెండు గంటల తర్వాత అత్యాచారం చేసి, కాళ్లు చేతులు విరిచి, గోళ్లతో రక్కి,మెడ ఎముక విరిచి, తలనుండి పాదాల వరకు రకరకాలుగా గాయపరిచి క్రూరంగా దుర్మార్గంగా చంపివేశారంటే దేశంలో మహిళల భద్రత ఏమేరకుఉందో అర్థం చేసుకోవచ్చు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిననెలలో ఆ సంబరాలు జరుపుకునే వారంలో, సాధించిన ప్రగతి గురించి గొప్పలు చెప్పుకునే సందర్భంలో ఈ వికృత ఘటన జరిగిందంటే భారతావని ప్రగతి పథంలో దూసుకుపోతుందనడం ఎంత సత్యదూరమో అవగతమవుతుంది. అర్థరాత్రి నడిరోడ్డుపై ఒంటరి మహిళ నడిచినప్పుడే దేశానికి స్వరాజ్యం వచ్చినట్లు అన్నగాంధీజీ మాటలు, ఒట్టి మాటలుగానే మిగిలిపోతున్నాయి.అర్ధరాత్రికాదు కదా పట్టపగలు నడిచేపరిస్థితులు కూడా కష్టమే. నడిచే వాహనాలలో, గాలిలో ఎగిరే విమానాలలో, పనిచేసేచోట, ఇంట బయట అన్ని చోట్ల లైంగిక వేధింపులు విపరీతమవుతున్నాయి. మహిళల రక్షణ భద్రత సంక్షేమం కోసం అనేకచట్టాలు తయారు చేయడం జరిగింది.కానీవాటి అమలులో చిత్తశుద్ధి లోపించడం, అందులో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని శిక్షల నుండి తప్పించుకోవడం, మితిమీరిన రాజకీయ జోక్యంతో బయటపడడం జరుగుతుంది. అంతేకాకుండా కంచేచేను మేసిన విధంగా పాలక ప్రజాప్రతినిధులు ఈ దారుణాతిదారుణాలకు పాల్పడుతుండడం బాధాకరం. గుజరాత్‌లో జరిగిన బిల్కినో భాను ఉదంతం, భారత క్రీడాకారులైన రెజ్లర్లపై పాలక పార్టీ ప్రజాప్రతినిధి లైంగికదాడులకు పాల్పడినట్లు నెలలతరబడి ఆ క్రీడాకారులు రోడ్లపైకి వచ్చి ఉద్యమించడం లాంటి ఘటనలు కోకొల్లలు. దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిలో మహిళా ఉండడం, సంఘటన జరిగిన ప్రాంతం కోల్‌కతా రాజధానిగా ఉన్నపశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మహిళాఉన్న చోట మహిళా వైద్యురాలిపై అమానుష అత్యాకాండ జరగడం అత్యంత విచారకరం. ఈ ఘోర కృత్యమును దాచిపెట్టె ప్రయత్నాలు జరగడం, తండ్రిలాంటి వాడిని అని చిలక పలుకులు పలుకుతున్న మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఆత్మహత్య చేసుకున్నదని, ఆమె సెమినార్ రూముకు ఎందుకు వెళ్లవలసి వచ్చిందని మాట్లాడడం తన వైఫల్యాలను, అసమర్థతను, నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునే చర్యలు భాగమే అవుతుంది. లేదా నేరస్తులకు సహకరించే ప్రయత్నంలాగా కనిపిస్తుంది.ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా అగ్నికిలలు విస్తరించడంతో, ఆ ప్రిన్సిపాల్‌ను రాజీనామా చేయించి ప్రిన్సిపల్‌కన్నామంచి హోదా



లో నియమించారంటే ఆయనకున్న రాజకీయ మద్దతును అర్థం చేసుకోవచ్చు. బాధిత తల్లిదండ్రులకు కొన్ని గంటల పాటు వరకు తమ కుమార్తె శవాన్ని చూడనీయకుండా, ఎటువంటి నిరసన కార్యక్రమాలను తెలియచేయకుండా ఉండడానికి డబ్బులు ఏరవేయడం లాంటివి చేసిన పోలీసుల ప్రతిపాదనలను చూస్తే ఈ సంఘటన వెనుక ఏదో పెద్ద చీకటి కోణం దాగి ఉన్నట్లుగా తెలుస్తుంది. అయితే కేసు విచారణను హైకోర్టు సిబిఐకి అప్పగించడం కొసమెరుపు. జరుగుతున్న అత్యాచారాల అమానుష అత్యాకాండలను నివారించేందుకు సక్రమమైన కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టకుండా సంఘటనలు జరిగిన తర్వాత మొసలి కన్నీరు కార్చడం నిండు ప్రాణాలు కోల్పోయిన తర్వాత బాధితులకు న్యాయం చేస్తామనడం పాలకులకు పరిపాటిఅయింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఘటనలు జరిగిన ప్రతిసారిఇకపై ఇలాంటి దారుణకృత్యాలు జరగకుండాచూస్తామంటూ మాటలెన్నో చెప్పడం, హడావుడిగా తమకు తోచిన చట్టాలు తేవడానికి మాత్రమే ప్రాధాన్యతనిచ్చి వాటి అమలును గాలికి వదిలేయడంతో చట్టాలన్నీ చట్టుబండలు అవుతున్నాయి.ఈ ఘోరకృత్యాలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. పలు సంఘటనలలో మానవ వనరులను కాపాడలేని ప్రభుత్వాలు ఎందుకు? అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఒక డాక్టర్ తయారు కావడం అంతా ఆషామాషి కాదు. ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి ఎంట్రెన్స్‌ల్లో విజయం సాధించి సీట్ సంపాదించి కఠినమైన విషయాలపట్ల అవగాహన పెంచుకుని పగలనకా రాత్రనకా రేయింబవళ్లు విధులు నిర్వర్తించి, నిర్వర్తిస్తూనే సేవలు అందించేవారు డాక్టర్లు. ఒక నైట్‌డ్యూటీ అంటే సాధారణంగా రాత్రిపూట మాత్రమే అనుకుంటాం.కానీ వైద్యవిద్యార్థులకు అది 36 గంటల డ్యూటీ. ఆ డ్యూటీలో కనీసంవారికి తినడానికి తీరిక కూడా ఉండదంటే అతిశయోక్తి కాదు. అలాంటి డ్యూటీలు వారానికి కనీసం మూడు చేయాల్సిందే. వాళ్లకు పండుగలు, ఫంక్షన్లు విందులు, వినోదాలు అచ్చటముచ్చట ఏమీఉండవు. వారానికి కనీసం ఒక వారాంతపు సెలవు కూడా ఉండదు. ఇది కోర్సు చదువుతున్న వైద్యవిద్యార్థుల ప్రస్తుతపరిస్థితి. ఇలాంటి తరుణంలో వారిపై ఒత్తిడి ఎలాఉంటుంది? వారి మానసిక పరిస్థితి ఏమిటి? అనేది అర్థం చేసుకోవాలి. విధులు నిర్వర్తించే క్రమంలో పేషంట్లతో పాట్లు, ఒకవేళ పేషెంట్ సీరియస్ కండిషన్లో ఉంటే వారి బంధువులైన అటెండర్‌లతో తంటాలు,తగవులు, తన్నులు పడాల్సిందే.ఇలాంటి బాధను అనుభవిస్తున్న జూనియర్ డాక్టర్లకు రక్షణ, సంక్షేమం కోసం కళాశాల అధిపతులు, యాజమాన్యాలు,ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వారు సేద తీరుదామన్న విశ్రాంతి గదులు,టాయిలెట్ సౌకర్యాలు, టీ టిఫిన్, భోజన వసతులు ఏవికూడా సరిగాఉండవు.శుచిశుభ్రత, ఆరోగ్యంగా ఉండడానికి సలహాలుఇచ్చే డాక్టర్లకు అవి కరవు అవడంఆశ్చర్యకరమైన విషయం. చాలామంది ఇవి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతుండడం డిప్రెషన్‌లోకి వెళ్లడం లాంటి మానసిక సమస్యలతో డాక్టర్లు సతమతమవుతున్నారు. ఇలా వైద్యవిద్యార్థులు విపరీతమైన ఒత్తిడితో మానసిక సమస్యలు బారిన పడుతున్నారని సాక్షాత్తు జాతీయ మెడికల్ కమిషన్ నివేదిక తెలుపుతుంది. ప్రతి నలుగురు ఎంబిబిఎస్ విద్యార్థుల్లో ఒకరు మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రతి ముగ్గురు పిజివిద్యార్థుల్లో ఒకరిలో ఆత్మహత్య ఆలోచనలు కూడా వచ్చాయని తెలిపింది. ఈవిధంగా మానసికంగా ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో రెసిడెంట్ డాక్టర్లు వారానికి 74గంటల కంటే ఎక్కువ పనిచేయవద్దని, వారానికి ఒకరోజు కచ్చితంగా సెలవుతీసుకోవాలని, వైద్య విద్యార్థులు సెలవు అడిగినప్పుడు తిరస్కరించకుండా మంజూరు చేయాలని జాతీయమెడికల్ కమిషన్ పలుసూచనలుచేసింది. వీటిని చిత్తశుద్ధితో అమలుపర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులు వైద్యసిబ్బందిపై హింసకు వ్యతిరేకంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలని పలువురు డాక్టర్లు, డాక్టర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు,ఆ చట్టాన్నితీసుకువచ్చి మెడికల్ కాలేజీలలో మహిళా డాక్టర్లు సిబ్బందికి భద్రతకల్పించాలి. ప్రతినిత్యం జరుగుతున్న అత్యాచారాల ఆకృత్యాలను నివారించాలి. నవీనకాలంలో ఆడవారిపైజరుగుతున్న అఘాయిత్యాలు అనాగరిక ఆటవిక విధానాలకు నిదర్శనం.అత్యాచారాలకు పాల్పడు తున్న నయా కీచకులను,మానవ మృగాలను తక్షణమేశిక్షించాలి. ●

# నేషనల్ కాన్ఫరెన్స్‌లో నేతల తిరుగుబాటు

## కాంగ్రెస్‌తో పొత్తు ప్రభావం



**శ్రీనగర్, ఆగస్టు 24:** జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న వేళ.. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలో టికెట్ల కేటాయింపు మొదలైంది. దీంతో పార్టీలోని పలువురు నేతల్లో అసమ్మతి ఎగసిపడుతుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ పొత్తు పెట్టుకుంది. దీంతో పలు సీట్లు కాంగ్రెస్ పార్టీకి కేటాయించింది. ఈ నేపథ్యంలో సీట్లు దక్కని నేషనల్ కాన్ఫరెన్స్‌లోని పలువురు నేతలు తిరుగుబాటు బావుటా ఎగురవేసేందుకు సిద్ధమయ్యారు. దాంతో ఆపార్టీకిరాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోదిగాలని వారంతా నిర్ణయించుకున్నారు. చీనాబ్ వ్యాలీతోపాటు బనిహాల్ ప్రాంతాల్లోని పలువురు కీలకనేతలు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల వేళ ఈ పరిణామం నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు 60-30 స్థానాల్లో అభ్యర్థులను బరిలో దింపాలని ఒప్పందం చేసుకున్నాయి. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్ వదులుకున్న స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బరిలో దింపుతుంది. అలాంటి వేళ.. నేషనల్ కాన్ఫరెన్స్‌లోని పలు వురు కీలక నేతలు పార్టీని వీడాలని నిర్ణయించారు. అదీకాక.. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్న సంగతి అందరికి తెలిసిందే. ఇక ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంటామని ఇప్పటికే నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు, మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా.. తన ఎన్నికల మేనిఫెస్టో విడుదల వేళ ప్రకటించిన విషయం విదితమే. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి దాదాపు దశాబ్దం తర్వాత జరుగుతున్న ఎన్నికలు ఇవి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు కావడంతో.. అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులను బరిలో నిలిపేందుకు తీవ్ర ఆసక్తిని కనబరుస్తున్నాయి. మొత్తం 90స్థానాలున్న జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి మూడు దశల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబరు 4వ తేదీన వెలువడనున్నాయి. తొలి దశ పోలింగ్‌కు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# ఇండియా సరిహద్దులో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు మాజీ జడ్జి అరెస్ట్

**ఢాకా, ఆగస్టు 24:** ఇండియా సరిహద్దులో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని ఆ దేశ సైనికులు అదుపులోకి తీసుకున్నారు. సిల్హెట్ వద్ద దేశం దాటేందుకు మాజీ జడ్జి షంషుద్దీన్ చౌదరి మాణిక్ ప్రయత్నించినట్లుగా స్థానిక మీడియా తెలిపింది. సిల్హెట్‌లోని కనైఘాట్ సరిహద్దు మీదుగా భారత్‌కు వెళ్లేందుకు ప్రయత్నించిన షంషుద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సైనిక ఉన్నతాధికారులు తాజాగా వెల్లడించారు. కాగా అవామీ లీగ్ నాయకుడు ఫిరోజ్‌ను అతని నివాసంలో అరెస్టు చేశారు. బంగ్లాదేశ్



మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంతో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ ఆగస్టు 8న తాత్కాలిక ప్రభుత్వ సలహాదారుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం హసీనా ప్రభుత్వంలో పనిచేసిన మాజీ విదేశాంగ మంత్రి హసన్ మహమూద్, మాజీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దీపూ మోని, పలువురు ఉన్నతాధికారులను సైనికులు అదుపులోకి తీసుకున్నారు. అవామీలీగ్ పార్టీకి చెందిన నాయకుల ప్రాణాలకు ముప్పు ఉండడంతో వారు సైనిక స్థావరాల్లో ఆశ్రయం పొందుతున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. కాగా మాజీ న్యాయశాఖ మంత్రి అనిసుల్ హుక్, మాజీ ప్రధాని సలహాదారు సల్మాన్ ఎఫ్ రహ్మా ఢాకా నుంచి పారిపోవడానికి ప్రయత్నించడంతో సైనికులు వారిని అరెస్టు చేశారు. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ విషయంలో విచారణ జరిపేందుకు ఆమెను తమకు అప్పగించాలని తాజాగా బిఎన్‌పి సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ డిమాండ్ చేశారు.



# ఆమోదనీయ నేతగా ప్రధాని మోడీ

## ఇప్సాస్ ఇండియాబస్ సర్వేలో 70% రేటింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ప్రధానిమోడీ అన్నివిధాలా సమర్థుడైన ప్రధాన మంత్రి అని దేశంలో 70శాతం మంది ఆమోదం తెలిపారు. ఇప్సాస్ ఇండియాబస్ పిఎం అప్రూవల్ రేటింగ్ సర్వే ఆగస్టు నెలకుగాను నిర్వహించిన సర్వేలో ప్రధాని మోడీకే 70శాతం మంది ఓటు వేసారు. గత మేనెలలో కూడా ఇదేవిధంగా ఆయనకు రేటింగ్స్ ఆమోదం లభించింది. ప్రధానిగా మోడీ పనితీరుకే ఎక్కువ మంది మార్కులు వేసారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మోడీ పాపులారిటీ ఎక్కడా తగ్గలేదు. ప్రత్యేకించి ఉత్తరభారతావనిలో ప్రథమ శ్రేణి నగరాల్లో మరింతగా ఉన్నట్లు తేలింది. కేవలం రెండునెలలు మాత్రమే అయినందున ఈ సర్వేలో పాలనాపరంగానే ఎక్కువ మార్కులు లభించాయి. అందులోనూ కొన్ని ప్రాంతాల్లో అంటే విద్య, పరిశుభ్రత, హెల్త్‌కేర్ రంగాల్లో చేపట్టిన మార్పులు సంస్కరణలకు మోడీకే ఎక్కువ మార్కులు వచ్చాయి. అయితే దక్షిణాదిజోన్‌లో ప్రధానిమోడీకి తక్కువ రేటింగ్ వచ్చిందని రేటింగ్ ఏజెన్సీ వెల్లడించింది. మేనెలలో నిర్వహించిన సర్వేలో మోడీకి 70శాతం మార్కులు వచ్చాయి. సర్వేలో పాలొనగన్న అభ్యర్తులంతా కూడా ప్రధానిగా ఆయన అవిరళ కృషిచేస్తున్నట్లు మెచ్చుకున్నారు. అదే రీతిలో ఆయన పాపులారిటీ పెరుగుతూ వచినచంది. ఇప్సాస్ రేటింగ్‌సర్వే మేనెలలో నిర్వహించిన సర్వేలో కూడా ఇదే తీరులో 70శాతం ఆమోదం పలికారు. ఇప్పటికీ ప్రధాని మోడీ అద్భుతమైన కృషిచేస్తున్నారని తమకు ఎక్కువ రేటింగ్ మార్కులు వచ్చాయని సంస్థ వెల్లడించింది. ఆగస్టు నెలలో నిర్వహించిన ఇప్సాస్ సర్వేలో కూడా మోడీ పట్ల ప్రజలు ఎక్కువ మొగ్గు చూపించారు. మేనెలకంటేకూడా ఎక్కువ రేటింగ్ వచ్చిందనిచెపుతోంది. ఆగస్టులో నిర్వహించిన సర్వేతో మోడీకి ప్రజల మద్దతు ఘనం గానే ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణాదిలో మాత్రం మరికొంత మెరుగుపడాల్సిన అవసరం ఉందని సర్వేసంస్థ ప్రస్తావించింది.

# కోల్‌కతా అత్యాచార నిందితుడికి పాలిగ్రాఫ్ పరీక్ష!







**కోల్‌కతా, ఆగస్టు 24:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు నిందితుడు సంజయ్‌రాయ్ సహా మరో ఆరుగురికి పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిందితుడు సంజయ్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా జైల్లో ఉండగా అక్కడే లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు. ఇక, ఈ కేసులో ఆర్‌జికర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్, బాధితురాలిపై హత్యాచార ఘటన చోటుచేసుకున్న రోజు డ్యూటీలో ఉన్న మరో నలుగురు వైద్యులు, మరో సివిల్ వాలంటీర్‌కు కూడా నేడు పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ బృందం కోల్‌కతా చేరుకుంది. ప్రస్తుతం ఈ పరీక్షలు కొనసాగుతున్నాయి. పాలిగ్రాఫ్ టెస్టునే లై డిటెక్టర్ అని కూడా పేర్కొంటున్నారు. దర్యాప్తు అధికారులు ప్రశ్నిస్తున్నప్పుడు నిందితులు నిజాలు చెబుతున్నారా లేదా అబద్ధమాడుతున్నారా? అనే విషయాన్ని దీని ద్వారా గుర్తించవచ్చు. ఇందులో ఎటువంటి ఔషధాలు, మత్తు మందులు వినియోగించరు. కేవలం వ్యక్తి శరీరానికి కార్డియో కఫ్‌లు లేదా తేలికపాటి ఎలక్ట్రోడ్‌లతోపాటు ఇతర పరికరాలు మాత్రమే అమర్చుతారు. వీటితో ఆ వ్యక్తి బిపి, శ్వాసక్రియ రేటును పర్యవేక్షిస్తారు. నిందితుడు సమాధానాలు చెప్పే సమయంలో వారి శరీరం ఎలా స్పందిస్తుందో వీటివల్ల తెలుసుకోవచ్చు. ఒకవేళ నిందితుడు అబద్ధం చెప్పినప్పుడు అతడి శరీరంలో మార్పులు కనబడతాయి. ముఖ్యంగా బిపి, శ్వాసక్రియ రేటు మారుతుంది. తద్వారా నిందితుడు చెప్పేది వాస్తవమా? కాదా? అని వాటికిచ్చిన నంబర్ ఆధారంగా దర్యాప్తు అధికారులు గ్రహిస్తారు. అయితే ఇందులో వ్యక్తి వాస్తవాలను దాచేందుకు ఆస్కారం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పరీక్షను 19వ శతాబ్దంలో ఓ ఇటలీ క్రిమినాలజిస్ట్ తొలి సారి వినియోగించినట్లు నివేదికలను బట్టి తెలుస్తోంది.

## సందీప్‌ఘోష్ పై సిబిఐ కేసు నమోదు

ఆర్జీకార్ వైద్యకళాశాల ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ కేసునమోదుచేసింది. కోల్‌కత్తా హైకోర్టు ఇప్పటికే దర్యాప్తుచేస్తున్న సిట్‌నుంచి సిబిఐకి దర్యాప్తు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేయడంతో సిబిఐ తాజా కేసునమోదుచేసింది. ఘోష్ హయాంలో కళాశాలలో అనేక ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని ఆయనపై అభియోగాలు ఆరోపణలు వెల్లువెత్తాయి. అప్పటి డిప్యూటి సూపరింటెండెంట్ స్వయంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదులుచేసారు కూడా. ఆర్జీకర్ వైద్యకళాశాల ఆసుపత్రి మాజీ డిప్యూటి సూపరింటెండెంట్ అఖ్తర్ ఆలీ ఫిర్యాదులమేరకు సిట్ దర్యాప్తుచేపట్టిన సంగతి తెలిసిందే. ఇపుడు హైకోర్టు ఆదేశాలతో సిబిఐ దర్యాప్తునుప్రారంభించింది. కాగా ఘోష్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రాజీనామాచేసిన సంగతి తెలిసిందే. 31 ఏళ్ల పిజి విద్యార్థినిపై హత్యాచారం కేసు దరిమిలా వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ఆయన రాజీనామాచేసారు. అయితే ఆ తర్వాత రెండురోజులకే మరో కళాశాలలో ఉన్నతపదవిలో నియమించడంపై హైకోర్టు, సుప్రీంకోర్టులు కూడా చురకలువేసాయి. దీనితో ఆయన్ను హత్యాచారం కేసు పరంగా విచారిస్తున్న సిబిఐ కొత్తగా ఆయన ప్రిన్సిపాల్‌గా ఉన్న కాలంలో కొనసాగించిన అవినీతి, అవకతవకలపైనా దర్యాప్తు చేస్తోంది.

# మోడీ ఉక్రెయిన్ పర్యటనపై అమెరికా స్పందన



**వాషింగ్టన్, ఆగస్టు 24:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉక్రెయిన్ పర్యటనపై వైట్‌హౌస్ స్పందించింది. ఈ పర్యటనతో శాంతి కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితం రావాలని ఆకాంక్షించింది. ఇది ఎంతో ముఖ్యమైనదని ప్రపంచ దేశాలు మోడీ పర్యటనపై ఆసక్తి కనబరుస్తున్నాయని పేర్కొంది. ఈ పర్యటన ద్వారా రష్యా, ఉక్రెయిన్ సంఘర్షణకు ముగింపు పలికినట్టయితే.. అది బాగా ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నామని అమెరికా సెక్యూరిటీ కౌన్సిల్ అధికార ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు.
శుక్రవారం ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్న మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి పునఃస్థాపన కోసం జరిగే ప్రతీ ప్రయత్నంలో క్రియాశీలక పాత్ర పోషించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉద్ఘాటించారు. ఇంకెంతమాత్రమూ సమయం వృథా చేయకుండా కూర్చొని మాట్లాడుకోవాలని, యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా, ఉక్రెయిన్‌లకు పిలుపునిచ్చారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా కాకుండా, శాంతివైపు ఉందని మోడీ చెప్పారు. వాణిజ్యం, రక్షణ, ఆరోగ్యసేవలు, ఔషధాలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల గురించి అడిగితెలుసుకున్నారు. మోడీ-జెలెన్‌స్కీలమధ్య జరిగిన చర్చల గురించి విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ మీడియాతో మాట్లాడారు. ప్రాంతీయంగా శాంతి, సుస్థిరతల స్థాపన జరిగేలా వినూత్న పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు రష్యా, ఉక్రెయిన్ పరస్పరం చర్చలు జరుపుకోవాల్సిన ఆవశ్యక తను జెలెన్‌స్కీకి మోడీ నొక్కి చెప్పారని తెలి పారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి ఉక్రెయిన్ మద్దతు పలికినట్లు పేర్కొన్నారు. కాగా గత నెలలో మాస్కో వెళ్లిన మోడీ రష్యా ఉక్రెయిన్ యుద్ధం గురించి అధ్యక్షుడుపుతిన్‌తో చర్చలు జరిపారు. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకూ పరిష్కారం దొరకదని, చర్చలు, దౌత్యం ద్వారానే దేనికైనా పరిష్కారం లభిస్తుందని ఆయనకు తెలిపారు. ఇంకెంత మాత్రం సమయం వృథా చేయకుండా చర్చల దిశగా అడుగు ముందుకు వేయాలని సూచించారు.

# బుల్డోజర్ న్యాయం సమర్థనీయం కాదు: ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** మధ్యప్రదేశ్‌లోని ఛత్తాపూర్ జిల్లాలో జరిగిన నిరసనల్లో పాల్గొన్న వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడంపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ మండపడ్డారు. బుల్డోజర్‌తో న్యాయం ఆమోద యోగ్యం కాదని, వెంటనే ఆపేయాలని ఎక్స్ వేదికగా పోస్టు చేసారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నేరంచేస్తే కోర్టు వారిని శిక్షిస్తుందని, ఆరోపణలు మోపిన వెంటనే ఆ వ్యక్తిని శిక్షించడం, వారి ఇంటిని కూల్చేయడం అంటే అది చట్టాన్ని పాటించకపోవడం చట్టాన్ని కాపాడే వారికి ఉల్లంఘించేవారికి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంద న్నారు. ప్రభుత్వాలు నేరస్థుల్లా ప్రవర్తించకూడదని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, మానవత్వం వీటిని పాటించాలని, రాజధర్మం నెరవేర్చలేని వారుప్రజాశ్రేయస్సుకు దేశ సంరక్షణకు పనిచేయలేరని అన్నారు. ఇటీవలే ఒక ఆధానయత్మికవేత్త ఆరోపణలకు నిరసనగా ఛత్తాపూర్ జిల్లాలో నిరసనప్రదర్శనలు జరిగాయి. నిరసన సమయంలో పలు హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలకు కారణమైన ఒకవ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చేయడం గమనార్హం. ఇక నిరసనల్లో ఇద్దరు పోలీసులకు గాయాలవడంతో పాటు పలు వాహనాలు దెబ్బతిన్నాయని పోలీసులు తెలిపారు. నిరసనలో పాల్గొన్న 150 మందిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## అసోం అత్యాచార ఘటన..

# తప్పించుకోబోయి నిందితుడు మృతి

**గువాహటి, ఆగస్టు 24:** అస్సాంలో పదోతరగతి చదువుతున్న బాలికపై ముగ్గురు మృగాళ్లు సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసులో అనూహ్య పరిణామం చోటుచేసుకొంది. ప్రధాన నిందితుడు తఫజుల్ ఇస్లాంను అరెస్టు చేసిన పోలీసులు శుక్రవారం దర్యాప్తులో భాగంగా అతడిని ఘటనా స్థలానికి తీసుకువెళ్లారు. దర్యాప్తు చేస్తుండగా నిందితుడు ప్రాణభయంతో తప్పించుకునే ప్రయత్నంలో చెరువులోకి దూకాడు. పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి నిందితుడిని బయటకు తీయడానికి ప్రయత్నించారు. రెండు గంటల అనంతరం రెస్క్యూ బృందం నిందితుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుంది. అస్సాంలోని నాగావ్ జిల్లాకు చెందిన ఓ బాలిక (14) ట్యూషన్ అనంతరం సైకిల్‌పై ఇంటికి బయల్దేరింది. ఆ దారిలో బైక్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు ఆమెను అడ్డగించి సమీపంలోని చెరువు వద్దకు లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడి పారిపోయారు. గాయాలపాలై, అపస్మారకస్థితిలో పడి ఉన్న బాలికను స్థానికులు గమనించి రక్షించారు. ప్రాణాలతో బయటపడిన బాధితురాలు ప్రస్తుతం నాగావ్ జిల్లాలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ దారుణ ఘటనకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయాలని, మహిళలు, బాలికకు మెరుగైన భద్రత కల్పించాలని స్థానికులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ ఘటనతో ప్రమేయమున్న మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు.

## బంగ్లాలో రాజకీయ అనిశ్చితి వేళ..

# భారీ వరదలు: 15 మంది మృతి, 11 జిల్లాలపై తీవ్ర ప్రభావం



**ఢాకా, ఆగస్టు 24:** రాజకీయంగా అనిశ్చితి ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్‌పై మరో పిడుగు పడింది. ప్రకృతి ప్రకోపానికి పొరుగు దేశం అతలాకుతలం అవుతోంది. భారీ వరదలు పోటెత్తుతుండడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. సుమారు 50 లక్షల మంది ప్రజలు వరదల్లో చిక్కుకుపోగా, దాదాపు 15 మంది మరణించినట్లుగా స్థానిక మీడియా పేర్కొంది. సుమారు 5 నదులు కట్టలు తెగి పొంగిపొర్లుతున్నాయి. దీనివల్ల 11 జిల్లాలపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు వెల్లడించారు. 'మూడు దశాబ్దాల్లో దేశం చూసిన అత్యంత దారుణమైన వరదలు ఇవే. దేశవ్యాప్తంగా ప్రజలు వరదల్లో చిక్కుకుపోయారు. వర్షాలు కొనసాగుతుండటం వల్ల పరిస్థితులు మరింత దిగజారే అవకాశం ఉంది' అని వాతావారణ మార్పుల డైరెక్టర్ లియాకత్ అలీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా ప్రభుత్వం వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయక చర్యలు అందిస్తోంది. వరద బాధితుల కోసం ఆహారం, అత్యవసర వైద్య సేవలు అందించడానికి 3,176 షెల్టర్లను, 639 వైద్య బృందాలను నియమించినట్లుగా అధికారులు పేర్కొన్నారు. అయితే వీధుల్లో భారీగా వరదనీరు చేరడంతో సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతున్నదని, అత్యవసర వస్తువుల రవాణా క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఇటీవల దేశంలో నెలకొన్న ఘోరమైన రాజకీయ నిరసనలు, హింస వల్ల ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచివెళ్లారు. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారం చేపట్టింది.

# జల్నా ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు


## 22 మంది కార్మికులకు గాయాలు ముగ్గురి పరిస్థితి విషమం



**జల్నా(మహారాష్ట్ర), ఆగస్టు 24:** జల్నానగరంలోని ఎంఐడిసి ప్రాంతంలో ఉన్న ఒక ఫ్యాక్టరీలో బాయిలర్ పేలిపోవడంతో 22 మంది కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. గజ్‌కేసరి స్టీల్‌మిలులలో ఈ పేలుడు సంభవించింది. మధ్యాహ్నం వేళలో జరగడంతో సకాలంలోనే అక్కడికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెళ్లారు. ఈ పేలుడులో కొంతమేర వేడెక్కిన ఇనుపసామగ్రి కార్మికులపై పడింది. ముగ్గురు కార్మికులను ఛత్రపతి శంభాజీనగర్ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. వారి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తేలింది. తుక్కునుంచి ఫ్యాక్టరీ ఇనుప కడ్డీలను తయారుచేస్తోంది.

హటాత్తుగా జరిగిన ఈ ప్రమాదం ఎవ్వరూ ఊహించనిదని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. పోలీసులు గాయపడిన కార్మికుల నుంచి వాంగ్మూలాలు తీసుకుంటున్నారు. కంపెనీ యజమానిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.

# పుణే ఫౌద్‌లో కుప్పకూలిన ప్రైవేటు హెలికాప్టర్



**పూణె, ఆగస్టు 24:** నగరానికి సమీపంలోని ఫౌద్ వద్ద ప్రైవేటు హెలికాప్టర్ ఒకటి కూలిపోయింది. నలుగురుతో వెళుతున్న ఈ హెలికాప్టర్ హటాత్తుగా గింగిరాలు తిరుగుతూ కూలిపోవ డంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎడబ్ల్యు 139 జుహు ముంబయినుంచి పైకి లేచింది. ముంబయినుంచి హైదరాబాద్‌కు రావాల్సి ఉన్న ఈ హెలికాప్టర్ మార్గమధ్యంలోనే ఫౌద్ వద్ద కూలిపోయింది. అయితే ఈప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగలేదని, కెప్టెన్ ఆనంద్‌కు కొంతమేరగాయాలయ్యాయని, సదర్ ఆసుపత్రికి చికిత్సనిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. గ్లోబల్ వెక్ట్రా హెలికార్ప్ కంపెనీ ఈ హెలికాప్టర్ సర్వీసులు నడుపు తోంది. కెప్టెన్‌ను ఆసుపత్రిలో చేర్చామని మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని కంపెనీ వెల్లడించింది. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తుచేయాల్సి ఉందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. అలాగే గడచిన మేనెలలో కూడా ప్రైవేటు హెలికాప్టర్ కూడా ఒకటి ఇదే తరహా ప్రమాదానికి లోనయింది. శివసేన డిప్యూటి నేత సుష్మ అంధారేను పికప్‌చేసుకునేందుకు వచ్చిన హెలికాప్టర్ హటాత్తుగా కూలింది. కాప్టర్ పైలెట్ ప్రమాదానికి ముందే కిందకు దూకేయడంతో ప్రాణాపాయంనుంచి తప్పించుకున్నారు. కాగా పశ్చిమ మహారాష్ట్రలోని పూణె, సతారా జిల్లాలకు ఒక మోస్తరునుంచి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. ఆరెంజ్ హెచ్చరికలను కూడా జారీచేసింది. మధ్య అరేబియా సముద్ర ప్రాంతంలో అల్పపీడన వాతావరణం అలుముకుంది. మహారాష్ట్ర తీరం వెంబడి ఈ హెచ్చరికలుండటంతో రానున్న 48 గంటల్లో మహారాష్ట్రలోని ఎక్కువ ప్రాంతాల్లో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెపుతున్నారు.

# ఢిల్లీలో భారీ వర్షాలు:పార్కులోని వరదనీటిలో మునిగి బాలుని మృతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ఢిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకుగాను అమన్‌విహార్‌పోలీస్ స్టేషన్ పరిధిలోని రోహిణి సెక్టార్‌లో డిడిఎ పార్కువద్ద ఒక వర్షపునీటి గుంతలోపడి ఏడేళ్ల బాలుడు ప్రమాదకర పరిస్థితిని తెచ్చుకున్నాడు. తరుణ్ అనే ఈ బాలుడు వర్షపునీటిధాటికి ఒక గుంతలో పడిపోయాడు. బాలుడి పరిస్థితి వెంటనే తెలుసుకున్న ఆప్రాంత పోలీసులు ఆప్రాంతానికి హుటాహుటిన వెళ్లి బాలుడిని రక్షించి ఆసుపత్రికి తీసుకునివెళ్లారు. అయితే వైద్యులు పరీక్షించి బాలుడు చనిపోయాడని నిర్ధారించారు. పార్కులో వర్షపునీరు పేరుకునిపోయి ఒక చెరువులాగా తయారయింది. ఈ చెరువులోనికే తరుణ్ ముందు కొట్టుకునిపోయాడని, అందువల్లనే చెరువులో మునిగిపోతున్న తరుణంలోనే తమకు అందిన ఫిర్యాదుతో అప్రమత్తం అయినట్లు పోలీసులు తెలిపారు. బాలుడి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించామని, ఇందుకు సంబంధించి తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. అమన్ విహార్‌లో ఈబాలుడు నివసిస్తున్నాడని, ఆరో తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ఆతని తండ్రి ఒక గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తాడని, తల్లిగృహిణి అని పోలీసులు వివరాలు సేకరించారు. 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఛాత్‌ఘాట్‌వద్ద జిల్లాపార్కులో వర్షపునీరు ఎక్కువ రావడంతో అక్కడ ఒక చెరువు తయారయింది. పార్కులో వేసిన కాంక్రీటు బెంచ్‌లు కూడా ఈ వర్షపునీటిలో మునిగిపోయాయి. అయితే ప్రమాదాన్ని పసిగట్టి ఈ చెరువుచుట్టూ కంచెనిర్మించారు. ఈ చెరువు సమీపానికి ఎవ్వరూ వెళ్లవద్దని హెచ్చరికలు కూడా మున్సిపల్ అధికారులు చేస్తున్నారు. కానీ ఏడెనిమిది మంది చిన్నపిల్లలు ఈ హెచ్చరికలను బేఖాతరుచేసి చెరువులోకి వెళుతున్నారని అధికారులు తెలిపారు. పార్కులో పనిచేసే గార్డు చెరువులో మునిగిపోయిన బాలుడిని గుర్తించి ఫిర్యాదుచేసాడని పోలీసులు తెలిపారు. బాలుడు పార్కులోకి వెళ్లిన విషయం కుటుంబానికి తెలియదని ఆ బాలుడి బంధువు జస్వంత్‌సింగ్ తెలిపారు. ఇలాంటి చెరువులపట్ల తగిన రక్షణ చర్యలు తీసుకోవడంలేదని అధికారులపై బాలుడి కుటుంబం ఆగ్రహం వ్యక్తంచేసింది. సరైన హెచ్చరికలతో బోర్డులు ఏర్పాటుచేయాలని, పార్కులో అనునిత్యం పర్యవేక్షణ ఉండాలని వారు కోరుతున్నారు.

# ప్రధాని, సిఎంలను ప్రశంసించిందని ట్రిపుల్ తలాక్




**లక్నో, ఆగస్టు 24:** రాష్ట్రంలోని బహ్‌రైచ్ జిల్లాలో అర్షద్‌తో 19 ఏళ్ల మరియం షరీఫ్‌కు ఇటీవలే వివాహం అయింది. ఆ జంట తాజాగా అయోధ్యలో పర్యటించింది. ఈ సందర్భంగా అయోధ్యలో జరిగిన అభివృద్ధి రామాలయ నిర్మాణం, నగరాభివృద్ధిపట్ల సంతోషం వ్యక్తం చేసింది. ఆక్రమంలో ప్రధాని నరేంద్రమోడీతో పాటు యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌లను ప్రశంసించింది. ప్రధానిగా దేశానికి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి యోగి చేస్తున్న సేవలను ఆమె కీర్తించింది. దీనితో బహ్‌రైచ్‌లోని అత్తింటికి చేరుకున్న తర్వాత ఆమెకు కష్టాలు ఆరంభం అయ్యాయి. ప్రధాని, సీఎంలను ప్రస్తుతించడంపట్ల ఆమె భర్తఅర్షద్ సహించలేకపోయాడు. ఇదే విషయం ఆతడు తన కుటుంబసభ్యులకు తెలిపాడు. దాంతో ఆమె కష్టాలు మరింత అధికమయ్యాయి. ప్రధాని సీఎంలను ప్రశంసించడాన్ని సహించలేకపోయిన భర్త అర్షద్ ఆమెకు ట్రిపుల్ తలాక్ చెప్పాడు. అంతేకాకుండా వేడివేడి పప్పునుసైతం ఆమె ముఖంపై విసిరికొట్టాడు. అత్తా మామ, మరుదులు ఆడపడుచు ఇలా అత్తింటిలోని వారంతా ఒక్కటై ఆమెను హింసించడం ప్రారంభించారు. దీనితో ఆన్‌లైన్‌లో ఆమె మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సైతం ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసింది. అలా అత్తింటివారిపై పోలీసులు కేసు నమోదు చేసారు. అనంతరం వారిని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు బహ్‌రైచ్ జిల్లా ఎస్పీ విరుద్ శుక్లా వెల్లడించారు.

# నల్ల మందు పేలుడుతో భార్యభర్తలు మృతి

## ప్రాణాపాయస్థితిలో బాలుడు

**గంగవరం,ఆగస్టు 24, ప్రభాతవార్త :** పవిత్రమైన శుక్రవారం వేళ తమ బిడ్డతో కలిసి దైవ ప్రార్థన చేశారు.ఆ రాత్రే వారి పాలిట కాలరాత్రిగా మారుతుందని ఎవరూ ఊహించలేక పోయారు.తమ బిడ్డతో ఇంట్లో ఆనందంగా గడుపుతుంటే ఊహించని రీతిలో ఇంట్లో నిల్వ ఉంచిన నల్లమందు డంప్ ఆకస్మికంగా పేలిపోయింది.కారణాలు ఏ విధంగా జరిగిందని సంబంధిత అధికారులు పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఖాదర్‌బాషా నిర్లక్ష్యంతో తాను నిర్వహించే టపాకాయల వ్యాపారానికి సంబంధించి నల్లమందు డంప్‌ను తన ఇంట్లో నిల్వ ఉంచుకోవడమే అతను చేసిన మొదటి తప్పు.ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నల్లమందును తన ఇంట్లో ఉంచుకోవడంతో అతనితో పాటు అతని భార్య మృతి చెందడం,ఏ సంబంధం లేని పసిగుడ్డు అతని కుమారుడు తీవ్ర ప్రాణాపాయస్థితో ప్రాణాలు కొట్టుమిట్టాడుతున్న హృదయ విధారకమైన సంఘటన ఇది.వివరాల్లోకి..చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం గంగవరం పంచాయతీ పరిధిలోని మారేడుపల్లె సమీపంలో పలమనేరు,శంకర్‌రాయల్‌పేట రహదారి పక్కన పసలమందలో నివాసముంటున్న ఖాదర్‌భాషా టపాకాయలు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఈ నేపథ్యంలో ఖాదర్‌భాషా తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే భారీ ఎత్తున నల్లమందు సామాగ్రిని,టపాకాయలను అక్రమంగా నిల్వ ఉంచడంతో ప్రమాదవశాత్తు తాను నిల్వ ఉంచిన నల్ల మందు డంప్ ఆకస్మికంగా పేలడంతో ఖాదర్‌భాషా(40)తో సహా భార్య రిహానా(35),కుమారుడు నవాజ్‌భాషాలు మంటల్లో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డారు.తన ఇంటి పక్కనే హేమంత్‌కుమార్‌కు చెందిన పశువుల కొట్టంలో ఉన్న రూ.2 లక్షలు విలువ చేసే రెండు పాడి ఆవులు,రెండు దూడలు దుర్మరణం చెందగా ఇల్లు పూర్తిగా కుప్పకూలిపోయి దాదాపు రూ.20 లక్షలు ఆస్తి నష్టం సంభవించింది.విషయం తెలుసుకున్న వెంటనే గంగవరం అర్బన్ సిఐ బొడ్డు ప్రసాద్ సిబ్బందితో సంఘన స్థలాన్ని పరిశీలించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించి,శిథిలాల కింద చిక్కుకున్న రిహానాను స్థానికుల సహాయంతో బయటకు తీసి,తీవ్రంగా గాయపడ్డ ఖాదర్‌భాషా,నవాజ్‌భాషాలను 108 వాహనంలో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..అక్కడ వైద్య పరీక్షలు చేసిన వైద్యులు పరిస్థితి మరింత విషమంగా ఉండడంతో తిరుపతి రూయాకి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ దంపతులు శనివారం ఉదయం మృతి చెందినట్లు సిఐ బొడ్డు ప్రసాద్ తెలిపిరు.సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అమరావతి రైతులతో సమావేశమైన ప్రపంచబ్యాంకు ప్రతినిధులు

విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రపంచ బ్యాంకు ఏడీబీ ప్రతినిధులు ఈ రెండు బ్యాంకుల ప్రతినిధుల రాజధాని బృందం ఏపీ రాజధాని నగరం అమరావతిలో పర్యటించారు. నీరుకొండలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో రాజధాని రైతులతో కొందరు ప్రతినిధులు భేటీ అయ్యారు. అమరావతి అభివృద్ధి భూ సమీకరణ జీవనోపాధి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజధాని అభివృద్ధి పథంలో ఉండగా 2019 లో అధికారంలోకి వచ్చిన వైకాపా అమరావతిని సర్వనాశనం చేసింది. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. మూడు రాజధానులకు వ్యతిరేకంగా మేం శాంతియుతంగా ఉద్యమించాం. అయినా వైకాంగ్రెస్ పార్టీ పా ప్రభుత్వం మాపై కక్షగట్టి సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మిమ్మల్ని జైలుకు పంపించారా? అని అడిగారు. ఎంతమంది జైలుకు వెళ్లారన్న ప్రతినిదులు ప్రశ్నకు రైతులు సమాధానమిస్తూ దాదాపు 150 మంది వరకు వెళ్లారని చెప్పారు. జగన్ ప్రభుత్వ వైఖరి కారణంగా 250 మంది వరకు మానసిక క్షోభతో మరణించారని చెప్పారు. తాము ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపామన్నారు. మీరు సీఆర్డీఏకు స్వచ్ఛందంగానే భూములు ఇచ్చారా,ఎలాంటి రాజధానిని కోరుకుంటున్నారు, ప్రస్తుత ప్రభుత్వం అమరావతి నిర్మిస్తుందని నమ్మకం ఉందా.,అని బ్యాంకుల ప్రతినిధులు రైతులను ప్రశ్నించారు.

అమరావతి రాష్ట్రానికి మధ్యలో ఉందని, ఈ ప్రాంతం అన్ని విధాలా అనువైందని రైతులు తెలిపారు. రాజధానిలో గతంలో ఎలాంటి పంటలు పండేవి,ప్రస్తుతం నీటి వసతి ఎలా ఉంది? అని బ్యాంకుల ప్రతినిధులు అడిగారు. ప్రస్తుతం సేద్యం లేదు కదా? మీ జీవనోపాధి ఎలా? అని రైతులను ప్రశ్నించారు. తాము కౌలు పైనే ఆధారపడి జీవిస్తున్నామని వివరించారు. ప్రపంచ బ్యాంకు ఏడీబీ ప్రతినిధులు నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఏఐఎస్‌ల నివాస సముదాయాలను చూశారు. వాటి గురించి సీఆర్డీఏ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నీరుకొండలోని ఎస్ఆర్ఎం, ఐనవోలులోని విట్ విశ్వవిద్యాలయాల ప్రాంగణాలకు వెళ్లారు. మరో బృందంలోని సభ్యులు రాజధానిలో రైల్వే అనుసంధానతను పరిశీలించారు. మంగళగిరి కృష్ణా కెనాల్ జంక్షన్ రైల్వే స్టేషన్లను చూశారు. ంగారం పండే భూములను చంద్రబాబుపై నమ్మకంతోనే రాజధాని నిర్మాణానికి పైసా తీసుకోకుండా ఇచ్చాం.

బాబు మళ్లీ సీఎం కావడంతో అమరావతి అభివృద్ధికి రెక్కలొచ్చాయి. ఈ పరిస్థితుల్లో ప్రపంచ బ్యాంకు రుణం ఇచ్చేందుకు ముందుకొచ్చిందని తెలిసి సంతో షించాం . ఇది అమరావతి పునర్నిర్మా ణానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఉదారంగా రుణ మిచ్చి అభివృద్ధికి తోడ్పడాలి అని రాజధాని రైతులు ప్రపంచ బ్యాంకు ఏడీబీ ప్రతినిధులను కోరారు.

# 26న దుర్గమ్మ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 24, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 26న కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. ఆలయ రాజగోపురం వద్ద ఉదయం 8 గంటలకు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణునికి పూజాది కార్యక్రమాలు, అనంతరం గోపూజ, సాయంత్రం 5 గంటల కు దేవస్థాన పురాణ పండితులతో ఉపన్యాసం, సాయంత్రం 6.30గంటలకు ఉట్టికొట్టు వేడుకలు నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ దుర్గమ్మ, శ్రీ కృష్ణభగవానుని అనుగ్రహం పొందాలన్నారు.

– దుర్గమ్మ సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి:
దుర్గమ్మను శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ దర్శించుకున్నారు. ఆయన అమ్మవారి ఖడ్గమాలార్చన సేవలో పాల్గొన్నారు. ఆయన దుర్గమ్మ ను దర్శించుకున్న తరువాత దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

– నిత్యాన్నదానానికి రు.3లక్షల విరాళం:
దుర్గమ్మ ఆలయంలోజరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నంకు చెందిన ఎంవి సంధూజ, ఎం స్నిగ్ధ లు రు3లక్షలను విరాళంగా



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

శనివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

– దుర్గమ్మను దర్శించుకున్న ఎండోమెంట్ కమీషనర్:
దుర్గమ్మను శనివారం రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం,



నిత్యాన్నదాన పథకంకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ వారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

జతిస్వరం కూచిపూడి, రామాయణశబ్దం కూచిపూడి, వినాయకకౌతం కూచిపూడి, బ్రహ్మాంజలి కూచిపూడి, నటేశకౌతకు భరతనాట్య భంగిమల్లో నృత్యాన్ని సాగించారు. అలాగే మహిషాసుర మర్దిని, ఓం శర్వాణి, భావములోన, విన్నపాలు వినవలె, ముద్దుగారేయశోధ, అదివో అల్లదివో, అఖిలాండేశ్వరి, ఝుణుతశబ్దం, అయిగిరి నందిని, నారాయణతే నమోనమో, మధురం మధురం, మహాకనకదుర్గ, శివపంచాక్షరి లకు వారందించిన భరతనాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్య విన్యాసాలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరినీ వదలేది లేదు

### కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి స్పష్టకరణ

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుతో సంబంధం వున్న ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిని విచారిస్తామని ఆయన తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు కీలకంగా వున్న నలుగురు నిందితులు అరెస్టయ్యారని, పరారీలో వుండి అమెరికాలో తల దాచుకున్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవ ణ్ రావులను కూడా త్వరలోనే పట్టుకుంటామని కమిషనర్ తెలిపారు. వీరికి మొదట బ్లూకార్నర్ నోటీసులు జారీ చేయాలనుకున్నామన్నారు.

## జీవిత ఖైదీ మహేష్‌రెడ్డి అనారోగ్యంతో మృతి

**అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో.** పెద్దవడుగూడ వైసీపీ నేత, జీవిత ఖైదీ చిన్నవడుగూరు ఉమా మహేందర్‌రెడ్డి (53) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఒక కేసులో శిక్ష అనుభవిస్తూ కడప జైల్లో కొద్ది కాలంగా ఉ న్నారు. శనివారం అస్వస్థతకు గురి కావడంతో కడప జైలు సిబ్బంది తిరుపతి ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యంలో ఉమా మహేశ్వరరెడ్డి చనిపోయినట్లు తెలిసింది. దీంతో ఉమామహేశ్వరరెడ్డి మృతదేహాన్ని పెద్దవడుగూరు మండలంలోని చిన్న ఒడుగూరు గ్రామానికి తరలించారు. ఉమామహేశ్వరరెడ్డి చాలా కాలం తెలుగుదేశం పార్టీలో కొనసాగారు. టిడిపి జిల్లా నేతలు దివంగత పరిటాల రవీంద్ర, ప్రస్తుత హిందూపురం ఎంపి బికె.పార్థసారథి లాంటి నేతలతో మంచి సంబంధాలు కొనసాగించారు. టిడిపి హయాంలో ఉమా మహేశ్వర్‌రెడ్డి తుంగభద్ర నార్త్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా పనిచేయగా ఆయన సతీమణి అప్పట్లో పెద్దవడుగూరు జడ్పిటిసిగా పని చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో కొనసాగారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టిడిపి నుంచి వైసీపీలో చేరారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కె.పెద్దారెడ్డి విజయం కోసం పని చేశారు. చిన్నవడుగూరు గ్రామానికి చెందిన మహేష్‌రెడ్డి వివిధ పార్టీలలో రాజకీయ నాయకునిగా వెలగొంది శనివారం హార్ట్ ఎటాక్‌తో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

జేసి దివాకర్‌రెడ్డి ముఖ్య అనుచరుడైన లాయర్ ప్రసాద్‌రెడ్డి హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. గత కొంత కాలంగా మొదట అనంతపురం జైల్లోనూ, ఆ తర్వాత కడప జిల్లాను శిక్ష అనుభవించారు. మహేష్‌రెడ్డి మృతి పట్ల వివిధ పారీలకి చెందిన నేతలు సంతాపం ప్రకటించారు.



తెలంగాణ నుండి చిల్లకల్లుకు తరలిస్తున్న లిక్కర్‌ను స్వాధీనపర్చుకున్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ మణికంఠరెడ్డి

# చిల్లకల్లుకు రవాణా చేస్తున్న తెలంగాణ లిక్కర్ పట్టివేత

**జగ్గయ్యపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు గ్రామానికి కారులో రవాణా చేస్తున్న లిక్కర్‌ను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది శనివారం తనిఖీల్లో కనుగొన్నారు. 51.68 లీటర్ల పరిమాణం కలిగిన 288 మద్యం సీసాలను స్వాధీనపర్చుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ మణికంఠరెడ్డి తెలిపారు. చిల్లకల్లు గ్రామానికి చెందిన మల్లెల అనిల్ అను పేరుగల నిందితుడిని అరెస్ట్‌చేసి, ఫోన్‌పే ద్వారా లిక్కర్ విక్రయ డబ్బులు స్వీకరిస్తున్నట్లు తెలుసుకుని రెండు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈనేరంలో ఇంకా ఎవరిపాత్ర అయినా ఉన్నదా అనే కోణంలో కూడా దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.



# వానపల్లిలో నిన్న హామీ.. నేడు అమలు

### - చంద్రబాబు హామీ మేరకు ఇద్దరికి ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేసిన కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కొత్తపేట మండలం వానపల్లి గ్రామసభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని 12 గంటల్లోనే అమలు చేసి చూపించారు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్. శుక్రవారం జరిగిన వానపల్లి గ్రామసభలో కొత్తపేట మండలం వానపల్లి గ్రామ పంచాయతీ సంఘంపాలెంకు చెందిన ఇళ్ల భగవాన్ (దివ్యాంగుడు), కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన చింతపల్లి నాగమల్లేశ్వర కిరణ్‌లకు ఎలక్ట్రి క్ స్కూటర్లు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మేరకు శనివారం ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కటి రూ.1.5లక్షల విలువ కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్లను కలెక్టర్ శనివారం అమలాపురం కలెక్టరేట్‌లో అందజేశారు. కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ వీరిరువురికి జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి సక్రమంగా డ్రైవింగ్ చేస్తున్నారని నిర్ధారణకు వచ్చిన తర్వాత వారు కోరిన రంగు గల స్కూటర్లను అందజేయడం జరిగిదన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు నియమాలను పాటించాలని సూచించారు. సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన మరుసటి రోజే వాహనాలను అందజేయడం సంతోషంగా ఉందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, కొత్తపేట రెవెన్యూ డివిజినల్ అధికారి జివివి సత్యనారాయణ, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ పాల్గొన్నారు.

# రూ.18లక్షల విలువైన 350 కేజిల గంజాయి పట్టివేత

### వ్యాన్ సీజ్ - ఇద్దరు వ్యక్తుల అరెస్టు, నిరంతరం వాహనాల తనిఖీని కొనసాగిస్తాం:ఎఎస్పీ పంకజ్‌కుమార్ మీనా

**చింతూరు ఆగష్టు24 ప్రభాతవార్త** గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటానికి అవసరమైన చోట సిసికెమెరాల ఏర్పాటు చేస్తామని, చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24గంటలు వాహనాల తనిఖీని కొనసాగిస్తామని చింతూరు ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా అన్నారు. మోతుగూడెం పోలీసు స్టేషన్ పరిధిలో రూ॥18 లక్షల విలువైన 350కేజిల గంజాయి పట్టు బడటంతో శనివారం చింతూరు ఎయస్‌పి కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గంజాయి అక్రమ రవాణా ను అడ్డుకట్టవేయటానికి 100రోజుల కార్యచరణ చేపట్టామని,కొత్తచట్టం బియన్‌యస్ ప్రకారం గంజాయితో సంబంధం ఉన్నవారిపై పిడియాక్ట్ కేసుపెడతామని,ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకోని గంజాయి అక్రమ రవాణాను అడ్డుకుంటామని అన్నారు. శుక్రవారం మోతుగూడెం పోలీసు స్టేషన్ పరిధి నుంచి వాహనంలో భారీ ఎత్తున గంజాయి రవాణా అవుతున్నట్టు వచ్చిన విశ్వసనీయ సమా చారం ప్రకారం మోతుగూడెం యస్.ఐ.గోపాల్,ఆయన సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారని,అటుగా వచ్చిన టియస్07యుఎ 3969 నెంబరుగల అశోకాలైల్యాండ్ వ్యాన్‌ను తనిఖీ చేయగా బ్యాగుల్లో దాచిన గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయని, అందుల్లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని గంజాయిన సీజ్‌చేశామని తెలిపారు. పట్టుబడ్డ ఇద్దరిని పోలీసులు విచా రించగా ఒరిస్సాలోని కుర్మ నూర్‌కు చెందిన రెడ్డి అనే వ్యక్తి వద్ద మహారాష్ట్రకు చెందిన అన్సార్ ఆలీ,యూనస్ ముస్తాక్‌లు గంజాయి కొనుగోలు చేసి,మోతుగూడెం సమీపంలోని అడవిలో వ్యానులో లోడ్ చేసి మహారాష్ట్ర లోని లాతూర్‌కు తరలిస్తున్నట్టు విచారణలో తెలిపారని, మహారాష్ట్రకు చెందిన




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎయస్‌పి

సంతోష్ అనే వ్యక్తి ,ఒరిస్సాకు చెందిన రెడ్డి పరారిలో ఉన్నారని, పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ॥18 లక్షలు ఉంటుందనిగంజాయితో పాటు లిక్విడ్ గంజాయిని ఒక సీసాలో ఉండగా సీజ్ చేసినట్టు తెలిపారు. సమావేశంలో చింతూరు సిఐ యం.గజేంద్ర కుమార్, మోతుగూడెం యస్.ఐ.గోపాల్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదిక

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ ప్రాజెకు ్టఅమలుపై నివేదికను రాష్ట్ర పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సమర్పించారు. భారత్ నెట్ ప్రాజెక్టును మరింత విస్తృతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని సురేష్‌కుమార్ కేంద్రమంత్రిని కోరారు.ఏపీ సైబర్ నెట్ మెనేజింగ్ డైరెక్టర్ నెట్ మేనేజింగ్ డైరెక్టర్ కె.దినేనేషన్‌కుమార్‌లు పలు అంశాలు కేంద్రమంత్రి పెమ్మసానికి వివరించారు. ఏపీలో కచ్చితంగా భారత్ నెట్ ప్రాజెకు ్టఅమలుపై తగిన చర్యలు తీసుకుంటామని పెమ్మసాని అధికారులకు తెలిపారు.ఎక్కడా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై ఉదాశీనత ఉండదని, అన్నింటిని పరిశీలించి ప్రాధాన్యతను ఇస్తామన్నారు.



కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదిక అందచేస్తున్న ఫైబర్‌నెట్ అధికారులు

## సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్ల విషయంలో ఆందోళనలో విఆర్‌ఓలు

**విజయవాడ, ఆగస్టు 24, ప్రభాత'వార్త'** గత ప్రభుత్వ హయంలో సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్ల విషయంలో ఎన్నోసార్లు తమ ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి, రెవెన్యూ మంత్రికి తాము విన్నవించినా ఇప్పటి కూటమి ప్రభుత్వంలో కూడా ఎటువంటి ఫలితం లేదని ఏపి రాష్ట్ర గ్రామరెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు ఒక ప్రకటనలో వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో తమపై ఒత్తిడి తెచ్చి అసంబద్ధమైన డేటాతో విఆర్‌ఓల లాగిన్‌లో లక్షలాది సర్టిఫికెట్లు పంపించడం జరిగిందని, దానిపై తాము ఉన్నతాధికారులకు, మంత్రికి విన్నవించగా క్యాస్ట్ సర్టిఫికెట్ల విషయంలో రోజుకు 5 లేదా 6 మాత్రమేచేయాలని చెప్పారని కానీ ప్రస్తుతం ఉన్నతాధికారులు క్యాస్ట్‌సర్టిఫికెట్లు 50 నుండి 100 వరకు రోజుకు చేయాలని తమపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ అధికారులంతా సుమోటో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లను ఆగస్టు 25, 26 రెండు రోజులు రీవెరిఫికేషన్ చేసి ప్రతి దరఖాస్తుకు చెక్‌లిస్టు తయారు చేసి తహసీల్దార్‌సంతకంతో సదరు దరఖాస్తుదారునికి అందించాలని ఆదేశించారని ఆమేరకు చెక్‌లిస్టులు తయారు చేసుకోవాలని తహసీల్దార్ ఆదేశించారన్నారు.

## తిరుపతిలో అనాధ బాలికపై అత్యాచారం

### - కేసు నమోదు చేసిన పోలీసులు

**తిరుపతి,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యువతులు,మహిళలపైనేగాక బాలికలు, చిన్నారులపై కూడా కామాంధులు అత్యాచారాలు, హత్యాచారం చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. తిరుపతిలో 9వతరగతి చదువుతున్న అనాధబాలికపై యువకుడు అత్యాచారం చేసిన ఘటన శనివారం వెలుగుచూసింది. తిరుపతిలో ఓ అనాధబాలికపై బుధవారం అత్యాచారం చేయడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. బాధితురాలు తిరుపతిలోని జువైనల్‌హోమ్‌లో ఉంటోంది. నేరచరిత్ర కలిగిన బాలికలతో బాటు అనాధ బాలికలు ఈ జువైనల్‌హోమ్‌లో ఉంటున్నారు. ఈ గృహంలో స్థానిక నెహ్రూ మున్సిపల్ పాఠశాలలో 9వతరగతి బాలిక చదువుతోంది. రిషి అనేయువకుడు స్టడీ అవర్‌సమయంలో బాలికపై మాయమాటలతో అత్యాచారం చేశాడు. ఒంటిపై గాయాలతో జువైనల్‌హోమ్‌కు వెళ్లిన బాలికను తోటి విద్యార్థులతోబాటు సిబ్బంది ప్రశ్నించారు. దీంతో జరిగిన విషయాన్ని వారికి బాధిత బాలిక వివరించింది. ఈ క్రమంలో జరిగిన ఘటనపై తిరుపతి వెస్టు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలికను వైద్యపరీక్షల కోసం రుయా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడుకోసం దర్యాప్తుచేస్తున్నారు.

# ఘట్‌కేసర్‌లో డ్రగ్ తయారీ కేంద్రంపై ఎక్సైజ్ పోలీసుల దాడి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఒక కంపెనీలో చిరుఉద్యోగిగా జీవితం ప్రారంభించిన నిందితుడు డ్రగ్స్ తయారీ కేంద్రాన్ని స్థాపించి డ్రగ్ ప్రపంచానికి డాన్‌గా ఎదగాలని కలలు గని ఆ కలలు తీరకముందే ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు శాఖకు చిక్కి కటకటాల పాలైన సం ఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ తయారు చేస్తున్న అడ్డాపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు శాఖ అధికా రులు శుక్రవారం రాత్రి దాడిచేసి 30 లక్షల విలువైన ఆల్ఫోజోలంతోపాటు తయారీసామాగ్రిని స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. సంఘటన వివరాలను శనివారం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ డైరక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. సూర్యాపేట్‌కు చెందిన మేన శ్రీనివాస్ బిఎస్సీ చదువుకుని ఓ కంపెనీలో కెమిస్ట్‌గా జీవితాన్ని ప్రారంభించాడు. రాత్రికిరాత్రి కోటీశ్వరుడు కావాలని దురాశతో ఆల్ఫోజోలం తయారీ కేంద్రం ఏర్పాటు చేయా లని శ్రీనివాస్ తన మిత్రులు కాకర చంద్రశేఖర్, పోలిశెట్టి రాంబాబు, తాటి లక్ష్మణ్‌లను సంప్రదిస్తే వారు అందుకు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రధాన నిందితుడు శ్రీనివాస్ కూకట్‌పల్లి వైజంక్షన్‌లో గల నర్మదా కెమికల్స్ యాజమాని రాజేశ్వరావు నుండి ఆల్ఫోజోలం తయారీ ఫార్ములాకు కావాల్సి న ముడిసరుకును క్రయవిక్రయాలు జరిపేందుకు ఒప్పందం కుదుర్చున్నట్లు తెలిపారు. తయారుచేసిన డ్రగ్‌ను పెద్దఎత్తున సరఫరా చేసి విక్ర యించేందుకు నిజామాబాద్ జిల్లాకు చెందిన సునీల్ అలియాస్ శ్రీనివాస్ సంప్రదించి కొనుగోలు ఒప్పందం చేసుకున్నాడు. డ్రగ్స్ తయారీతో పాటు సరుకు విక్రయం పూర్తయిన తర్వాత ఆల్ఫోజోలం కేంద్రం ఏర్పాటుకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం పంచాయతీ పరిధిలోని దివ్యా నగర్‌లోని గేటెడ్ కమ్యూనిటీ కాలనీని ఎంచుకున్నాడు. దివ్యానగర్‌లోని ఓ ఇంటిని అద్దెకు తీసుకుని జీడిమెట్లలో ఓ షాపు నుండి ఆల్ఫోజోలం తయారీకి కావాల్సి న ముడి సరుకు కోనుగోలు చేసి డ్రగ్ తయారీని ప్రారంభించాడు. ఇదిలా ఉండగా డ్రగ్స్ తయారు చేస్తున్నారని ముందస్తు సమాచారం అందుకున్న పోలీసులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీం అడిషనల్ ఎస్‌పి భాస్కర్ అక్రమ డ్రగ్ తయారుదారులైన శ్రీనివాస్ కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. డ్రగ్ కేంద్రాన్ని గుర్తించి శుక్రవారంరాత్రి దాడిచేసి మేన శ్రీనివాస్‌తోపాటు చంద్రశేఖర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా డ్రగ్స్ తయారీగుట్టును వెల్లడించినట్లు తెలి పారు. వీరికి సహకరించిన మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన వారిలో నాచారంలోని రాఘవేంద్రనగర్‌కు చెందిన మేన శ్రీనివాస్, గాజుల రామారానికి చెందిన కాకర చంద్ర శేఖర్), నాగోల్‌కు చెందిన పోలిశెట్టి రాంబాబు, వనస్థలిపు రానికి చెందిన తాటి లక్ష్మణ్, కూకట్‌పల్లికి చెందిన రాజేశ్వర్‌రావును అరెస్టుచేసి వారి నుండి 30 లక్షల విలు వైన మూడు కిలోల ఆల్ఫోజోలం మత్తుపదార్థంతో పాటు ఉత్పత్తికి ఉపయోగించే ముడిసరుకు, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

7 | 25 ఆగస్టు 2024 | ఆదివారం

# కత్తిపూడి లో అలుముకున్న పొగలు భయాందోళన గ్రామస్తులు శంఖవరం



**ఆగస్టు 24 ప్రభాతవార్త**

కత్తిపూడి లో శనివారం సాయంత్రం ఒక్కసారిగా పొగలు అలుముకున్నాయి. వాతావరణం మబ్బుగా ఉండి వర్షం కురిసి తెరిపి ఇవ్వడంతో, మేఘాల పొగలని, కొంతమంది భావించారు. అయితే పొగతో పాటు దుర్వాసన కూడా రావడంతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. కత్తిపూడి గ్రామ శివారుణ రాజమండ్రి రోడ్ లో పీపాల నుండి మంటలు పగలు వెదజల్లడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోవడంతో అన్నవరం ఎస్సై కిషోర్ సంఘటన ప్రాంతానికి చేరుకుని విచారణ చేపట్టారు. దీనికి సంబంధించి అన్నవరం ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ శివారుణ పీపాలలో ధియోనిల్ క్లోరైడ్ ఉంచారని, వర్షపు నీరు వీటిలో చేరడంతో మంటలు పొగ వ్యాపించిందని ఇది ప్రమాదభరితం కాదని తెలిపారు .వీటిపై మట్టిని వేసి అదుపు చేశారు .సమీపంలోనే గోతులు తీసి దానిలో కప్పుటించారు. దీనిపై పూర్తి విచారణ చేపడతామని తెలిపారు. ప్రమాద భరితం కాదని తెలపడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# సైబర్ సెక్యూరిటీ సంస్థ సైబర్‌త్రేయతో ఆదిత్య ఒప్పందం




**గండేపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య డిగ్రీ పి.జి కళాశాల ఫోరెన్సిక్ సైన్స్ విభాగం విశాఖపట్నంలో ఉన్న ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ సైబర్‌త్రేయతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ కార్యక్రమానికి ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాలల సెక్రటరీ డా.ఎన్. సుగుణారెడ్డి ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్, సైబర్ త్రేయ కంపెనీ వ్యవస్థాపకులు రవిశర్మ పట్నాల, బి. ఉదయ్ నారాయణ,డి సాయి జస్వంత్ సమక్షంలో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ అవగాహన ఒప్పందం విద్యార్థులకు వారి సైబర్ సెక్యూరిటీ కెరీర్‌లో వారి సాంకేతిక నైపుణ్యాలను విస్తరించే ఇంటర్న్‌షిప్‌లు శిక్షణా కార్యక్రమాలను అందించడం లక్ష్యంగా చేసుకుని పనిచేస్తుందని డా .సుగుణరెడ్డి తెలిపారు. సైబర్‌త్రేయ యొక్క అత్యాధునిక ఐ ల్యాబ్స్ పర్యావరణం ద్వారా మద్దతివ్వబడే సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకింగ్ బగ్ బౌంటీ హంటింగ్ వంటి అత్యాధునిక శిక్షణా కార్యక్రమాలకు ఈ అవగాహనా ఒప్పందము విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది అని సుగుణ రెడ్డి అన్నారు.ఫోరెన్సిక్ సైన్స్ విభాగం విద్యార్థులకు ఇటువంటి సువర్ణ అవకాశాన్ని అందించడం గర్వంగా ఉందని విద్యార్థుల వృద్ధిని మెరుగుపరిచే మరిన్ని కార్యక్రమాలను త్వరలోనే చేపట్టబోతున్నాం అని తెలిపారు.

# విద్యార్థులు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -పెద్దాపురం డిఎస్.పి లతా కుమారి




**గండేపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో ఉన్న ఆదిత్య యూనివర్సిటీలో పెద్దాపురం డి.ఎస్.పి కే లతాకుమారి, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ లక్ష్మణరావు, గండేపల్లి ఎస్ఐ యు.వి.శివ.నాగబాబు కలిసి ఆదిత్య యూనివర్సిటీలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలోనూ డ్రగ్స్ కు బానిసలు కావద్దని జీవితాలు నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్ కేసులలో ఇన్వాల్వ్ అయితే తదుపరి అనేక సమస్యలు ఎదురవుతాయని చట్టం పట్ల అవగాహన కల్పించారు.

# స్థానిక ఎంఎస్ఎంఈ లకు దారిచూపుతున్న జస్టయల్

**రాజమహేంద్రవరం టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త**

జిల్లా యొక్క గొప్ప ఆగ్రోబేస్, విస్తారమైన తీరప్రాంతం అభివృద్ధిచెందుతున్న కళలు చేతిపనుల పరిశ్రమ అనేక ఎంఎస్ఎంఈల అభివృద్ధిని సులభతరంచేశాయనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 60,000 ఉద్యం నమోదిత ఎంఎస్ఎంఈలతో, తూర్పు గోదావరి ఆంధ్రప్రదేశ్ యొక్కవ్యవస్థాపక స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఈ శక్తివంతమైన ఆర్థిక దృశ్యం మధ్య, జస్ట్‌డయల్ ఎంఎస్ఎంఈలకు కీలకమైన భాగస్వామిగాఉద్భవించిందన్నారు. కొత్త శిఖరాలను చేరుకోవడానికి వారికిశక్తినిస్తుందన్నారు. సమగ్ర డిజిటల్ మార్కెటింగ్ పరిష్కారాలను అందించడం ద్వారా, తూర్పు గోదావరిలోని స్థానిక వ్యాపారాలు వారిదృశ్యమానతను మెరుగుపరచడానికి, సంభావ్య కస్టమర్‌లతోకనెక్ట్ అవ్వడానికి స్థిరమైన వృద్ధిని సాధించడానికి జస్ట్ డయల్ సహాయంచేస్తోందన్నారు.హార్వెస్ట్ మూన్ మల్టీ ఎనర్జీఇంజినీరింగ్ టెక్నాలజీస్ యజమాని సురేష్, తన అనుభవాన్ని పంచుకుంటూ, "వాణిజ్య శీతలీకరణఉత్పత్తులతో కూడిన నా వ్యాపారం 2014లోప్రారంభించబడిందన్నారు. తొలుత నేను చాలాకష్టపడ్డాను, కానీ 2016లో జస్ట్‌డయల్‌తో భాగస్వామ్యం చేసుకున్నప్పటి నుండి నా వ్యాపారం ఏడాదికి 20 నుంచి 30 శాతం వృద్ధి నమోదు చేసిందన్నారు. జస్ట్‌డయల్‌ఊహించనిఫలితాలను అందిస్తోంది మరియు నా వ్యాపారం రోజురోజుకు అభివృద్ధి చెందుతోందన్నారు. గోదావరి ఆటో పవర్ సిస్టమ్స్ యజమానిసిహెచ్ వెంకట రమణ కోసం, జస్ట్ డయల్ గేమ్ ఛేంజర్‌గా మారిందన్నారు.కాకినాడలోని రాయల్ డయాగ్నోస్టిక్సెంటర్ యజమాని మహ్మద్ రజా అజరుల్లా అనుభవంలో కూడా జస్ట్‌డయల్ యొక్క వ్యాపారవృద్ధిని నడిపించే సామర్థ్యం స్పష్టంగా కనిపిస్తుంది. అతను మాట్లాడుతూ , "మేము 2018లో జస్ట్‌డయల్ తో భాగస్వామ్యం చేసుకున్నాము. కేవలం ఒక సంవత్సరం తర్వాత, మేము టాప్ ఫైవ్ ప్యాకేజీలలో ఒకదానికి అప్‌గ్రేడ్చేసాము. అధిక పోటీ ఉన్నప్పటికీ, మా లీడ్‌లుపెరిగాయి. మా వ్యాపారం 20% నుండి 30% వరకు పెరిగింది. జస్ట్‌డయల్ ఎల్లప్పుడూసహాయకారిగా ఉంటుంది. వారి మద్దతుకు నేను కృతజ్ఞుడను" అని అన్నారు. తమ అగ్రశ్రేణిప్యాకేజీలతో, జస్ట్‌డయల్ వ్యాపారాలు తమ మార్కెట్‌ఉనికిని పెంచుకోవడానికి వీలు కల్పిస్తుంది, పోటీ రంగాలలో కూడా వారు ప్రత్యేకంగా నిలిచేలా మరియు స్థిరమైన క్లయింట్‌లనుఆకర్షిస్తుంది.

# పి.జి.నీట్ ర్యాంకర్ కు సన్మానం



**మామిడికుదురు.ఆగస్టు24.ప్రభాతవార్త.**

ములికిపల్లి వాస్తవ్యులు కొడవటి రాధాకృష్ణ కుమారుడు డా.సాయి కుమార్ పీజీ నీట్ లో 416 ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన సందర్భంగా మగటపల్లిలోని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పి.గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నామన సాయికుమార్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సాయికుమార్ గతంలో యూజీ రాష్ట్ర స్థాయిలో 358 ర్యాంకు సాధించి కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో మద్దాల పెద్దకాపు,కర్నేటి రామకృష్ణ,పెద్దిరెడ్డి చిన్ని,కొడవటి ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్యంగా బిజెపి సభ్యత్వ నమోదు

## : ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపి పురందేశ్వరి



**కాకినాడ రూరల్,ఆగస్టు 24(ప్రభాత వార్త):** భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో మూడు పర్యాయాలు అధికారం చేపట్టడం జరిగిందని, వికసిత భారత్ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి పేర్కొన్నారు. విద్యుత్ నగర్ చల్లా ఫంక్షన్ హాల్ లో కాకినాడ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం సుమారు 38 లక్షలు సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నరేంద్ర మోడీ పరిపాలన లో భారతదేశం ఐదవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని 500 సంవత్సరాలు కలగా మిగిలిపోయిన అయోధ్యలో రామ మందిరం నిర్మాణం, ఆర్టికల్ 360 రద్దు వంటి మహత్తర కార్యక్రమాలు చేపట్టిన భారతీయ జనతా పార్టీ ప్రజలు మన్ననలు పొందింది అన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణరాజు , పార్లమెంట్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, జిల్లా మాజీ అధ్యక్షులు యేనిమి రెడ్డి మాల కొండయ్య , బిజెపి నేతలు ముత్తా నవీన్ కృష్ణ , అనపర్తి వెంకటేష్, తుమ్మల పద్మజా , కాకినాడ జిల్లా మీడియా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు హామీ.. 12 గంటల్లోనే అమలు...

## స్పీడ్ గవర్నెన్స్ ని ఆచరణలో చేసి చూపిస్తున్న ఏపి ప్రభుత్వం



**కొత్తపేట రూరల్ ప్రభాత వార్త ఆగష్టు 20**

నిన్న వానపల్లి గ్రామ సభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఇద్దరు వ్యక్తులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందచేసిన కలెక్టర్ . కొత్తపేట మండలం వానపల్లి గ్రామ పంచాయతీ సంఘంపాలెం కు చెందిన ఇళ్ల భగవాన్(దివ్యాంగుడు), తండ్రి ఇళ్ల శ్రీనివాసరావు, కు కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన చింతపల్లి నాగమల్లేశ్వర కిరణ్ ,తండ్రి వెంకటేశ్వరరావు ,కు ఒక్కొకటి 1.5 లక్షల రూపాయలు విలువ కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్లను అందచేసారులబ్ధిదారులు ఇద్దరూ, ఎలక్ట్రిక్ స్కూటర్లను ఇస్తామని హామీ ఇచ్చిన మరుసటిరోజే అందజేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు.



# రాజకీయ లబ్ధికోసమే ఎస్సీ వర్గీకరణ అంశం

## -మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి లింగం శివ ప్రసాద్

**జగ్గంపేట/గండేపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త):**

రాజకీయ లబ్ధికోసమే ఎస్సీ వర్గీకరణ అంశాన్ని బయటకు తెచ్చారని మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి లింగం శివ ప్రసాద్ ఆరోపించారు. జగ్గంపేట షాదీఖానా లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో దళిత నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తీర్పు రాజ్యాంగ విరుద్ధమన్నారు.సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ విజయవాడలో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలంతా ఏకతాటిపైకి రావాలని, ఎస్సీ వర్గీకరణ జరిగితే ఎస్సిల్లోని అన్ని కులాలకు నష్టం జరుగుతుందన్నారు. మందకృష్ణ మాదిగ రాజకీయ ప్రలోభాలకు బిజెపి, టీడీపీ తో లాలూచీ పడ్డారన్నారు.ఆయన ఒక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారని, రాజకీయ లబ్ధి కోసం 59 ఉప కులాలను విడదీయడానికి చూస్తున్నారన్నారు.ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సిద్దంతుల కొండబాబు,ఏనుగుపల్లి కృష్ణ, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు మాతా సుబ్రహ్మణ్యం,దళిత ప్రజా చైతన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు మురారి రవి కుమార్, ఆర్పిఐ సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులి ప్రసాద్, బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి జుత్తుక నాగేశ్వరరావు, నీలపల్లి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్ రూప్ సలోమాన్..



**అంబాజీపేట, ఆగష్టు 24, ప్రభాతవార్త..**

పేద ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తమిళనాడులోని వేలూరుకు చెందిన స్కడ్డర్ మెమోరియల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రూప్ సలోమాన్ అన్నారు. అంబాజీపేట స్త్రీల ఆసుపత్రి 58 వ వార్షికోత్సవం సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో సాధారణ,దంత వైద్య విభాగాలలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు.శిబిరాన్ని ఆసుపత్రి సి.ఈ.ఓ డాక్టర్ ఎన్. ఆర్.డి.హెవార్డు రాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సాధారణ వైద్య విభాగంలో 54 మంది రోగులకు డాక్టర్ సలోమాన్,దంత వైద్య విభాగంలో 21 మంది రోగులకు డాక్టర్ షైనీ రూప్ సలోమాన్ లు వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా 52 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో డా.షైనీ సరెళ్ల ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు,
తేది: 14-08-2024

ఋణగ్రహీత చిరునామా: 1) **శ్రీ మొగలి వీర మోహనరావు,** తండ్రి : మొగలి సత్యనారాయణ, డి.నెం.10-231/1, గాంధీనగరం, గొల్లప్రోలు, తూర్పుగోదావరి జిల్లా-533445. 2) **శ్రీమతి గొర్రిపూడి సుజారాణి,** భర్త : గొర్రిపూడి శివబాబు, కృష్ణునిపాలెం, గోకవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533286. **హామీదారులు:** 1) **శ్రీమతి బల్ల సూర్యకుమారి,** భర్త: బి.బాబురావు, డి.నెం.3/8, వాసుదేవర వీధి, గోకవరం, తూర్పుగోదావరి జిల్లా-533286. 2) **శ్రీ బల్ల స్వామి అయ్యప్ప,** తండ్రి: బి.బాబురావు, డి.నెం.3/8, వాసుదేవర వీధి, గోకవరం, తూర్పుగోదావరి జిల్లా-533286. 3) **శ్రీమతి మొగలి దుర్గాదేవి,** భర్త: ఎం.వీరమోహనరావు, డి.నెం.10-231/1, గాంధీనగరం, గొల్లప్రోలు, తూర్పుగోదావరి జిల్లా-533445. 4) **శ్రీ బి. బాబురావు,** తండ్రి: బల్ల వీర్రాజు, డి.నెం.3/8, వాసుదేవర వీధి, గోకవరం, తూర్పుగోదావరి జిల్లా-533286.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 26-07-2021**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.16-07-2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.60,85,230/-** (అక్షరాల అరవై లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే) + **తేది.17.07.2021** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.22.12.2021**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.28-12-2021**న **(సాక్షి : పశ్చిమగోదావరి (కొవ్వూరు) జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్: తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.26-07-2021**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1371/2001, తేది.03.09.2001 ప్రకారం శ్రీ బల్ల బాబురావు, తండ్రి : బల్ల వీర్రాజు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి :** తూర్పు గోదావరి జిల్లా, కోరుకొండ సబ్ రిజిస్ట్రీ, గోకవరం మండలం, గోకవరం గ్రామ పంచాయితీ, గోకవరం గ్రామం, ఆర్.ఎస్.నెం.273 లోని 200 చ॥గ॥ల ఖాళీ స్థల విస్తీర్ణంలో డి.నెం.3-8తో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు. **హద్దులు: తూర్పు:** రాజా వీధి, **పడమర:** డ్రైనేజీ (మురికినీటి బోదె), **ఉత్తరం:** ఈ నెంబర్‌లోని మిగిలిన భాగం, **దక్షిణం:** జాజుల నరసింహారావు గారికి చెందిన ఇంటి స్థలం.

తేది: 23-08-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# రుచికరమైన భోజనంను అందించాలి.. ఎంపీపీ దొమ్మేటి..



**అంబాజీపేట,ఆగస్టు 24, ప్రభాతవార్త..**
పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనంను అందించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో పీఎం పోషన్ డొక్కా సీతమ్మ మధ్యహ్న భోజన పథకాన్ని ఎంఈఓ-2 మోకా ప్రకాష్ తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వంట చేసే ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే విద్యార్థులకు పెట్టే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించి రుచిగా ఉండేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించి తాగు నీరు విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని వడ్డించి నాణ్యత,రుచిలపై ఆరా తీశారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల భవన నిర్మాణ పనులను హెచ్ఎం కదలి సాయిరామ్ ను అడిగి తెలుసుకున్నారు.

## చిరస్మరణీయుడు పోకల వెంకట్రావు : -తోట రాంజీ



**గండేపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త):**
యల్లమిల్లి మాజీ సర్పంచ్ స్వర్గీయ పోకల వెంకట్రావు చిరస్మరణీయుడని మాజీ మంత్రి తోట నరసింహం తనయుడు తోట రాంజీ అన్నారు. యల్లమిల్లి లో వెంకట్రావు సంస్మరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వెంకట్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, మద్దిపట్ల రామకృష్ణ, తాళ్లూరి మధు కుమార్, గంగాధర్ జగ్గంపేట సూర్య విద్యాసంస్థల అధినేత జగదీష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సరస్వతి స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు





**గండేపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం మల్లేపల్లి సరస్వతి స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిన్నారులు శ్రీ కృష్ణుడు గోపికల వేషధారణలో తెలుగు సాంప్రదాయాలు ఉట్టి పడే విధంగా అలంకరించుకుని కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్నారు.దీంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

# భాష్యం స్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**కొత్తపేట టౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త**
అందరివాడు శ్రీ కృష్ణుడు, శ్రీ కృష్ణుని జీవిత పాఠం తెలుసుకోవడం ప్రస్తుత మానవాళికి ఎంతో అవసరమని ప్రిన్సిపల్ యమ్. లోకేశ్వరరావు అన్నారు. స్థానిక భాష్యం స్కూల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో భాష్యం జోనల్ అధికారి జె. శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ యమ్. లోకేశ్వరరావు ,ఛాంప్స ప్రిన్సిపల్ రమా జ్యోతి,ఉపాధ్యాయులు,విధ్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ ప్రకాష్‌లో కృష్ణాష్టమి సంబరాలు

**తుని శంకవరం ఆగస్టు 24 ప్రభాతవార్త**
స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకుని సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం నందు చిన్న బాలవనం నుండి 2వ తరగతి చిన్నారులు కృష్ణుడు మరియు గోపికల వేషధారణల లో అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు శ్రీ కృష్ణుడిని పూజించి,వెన్న మరియు మీగడలను నైవేద్యంగా సమర్పించి,ఉట్టి సంబరాలలో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్దులు కృష్ణ శతక పద్యాలను పఠించి,కృష్ణుడి జననం మరియు లీలలను నృత్య గానాలతో ప్రదర్శించి,ఆహుతులను అలరించారు .ఉపాధ్యాయులు శ్రీ కృష్ణుడి యొక్క జన్మ వృత్తాంతాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జిప్.మెర్ ఎయిమ్స్ లో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన ఆదిత్య విద్యార్థులు





**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 24 (ప్రభాతవార్త):**
నీట్ 2024 పరీక్షల్లో ఆదిత్య జూనియర్ కాలేజీ గంగరాజు నగర్ బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయం సాధించి ప్రతిష్టాత్మకమైన జిప్ మెర్ లో ఇద్దరు విద్యార్థులు వి.సృజన 715 మార్కులు, ఎం విశ్వంత్ 705 మార్కులతోను, ఎయిమ్స్ లో ముగ్గురు విద్యార్థులు వై నైమితారాణి 705 మార్కులు, ఎన్ రవి కిరణ్ 710 మార్కులు, ఆర్ రామ గోపాల్ 695 మార్కులు సాధించి ఎంబిబిఎస్ సీట్లు సాధించారని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు.ఈ విజయాన్ని అందుకున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్ కే దీపక్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.మోయినా అభినందించారు.

# పిఠాపురం జాబ్ మేళాలో 729 నిరుద్యోగులకు నియామక ఉత్తర్వులు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 24 (ప్రభాతవార్త)**
పిఠాపురం పట్టణం ఎస్ఎఫ్ఐ స్కూల్లో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో 729 మందికి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు వికాస పిడి లచ్చారావు తెలిపారు. ఈ జాబ్ మేళాకు 2,790 మంది నిరుద్యోగులు హాజరుకాగా729 మంది నిరుద్యోగులకు వివిధ కంపెనీల ద్వారా నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ మెగా జాబ్ మేళా ను కాకినాడ ఎంపీ తంగిళ్ళ ఉదయ శ్రీనివాస్ ప్రారంభించగా 40



కంపెనీల నుంచి వచ్చిన ప్రతినిధులు నిరుద్యోగుల నుండి ఇంటర్వ్యూలు సేకరించి రూ 15 వేల నుండి అత్యధికంగా 40 వేల వరకు జీతం పొందే విధంగా ఉద్యోగాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్, కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ,మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు, తాసిల్దార్ ఎస్ ఎల్ ఎన్ కుమారి, జనసేన, టిడిపి ,బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి..



**అయినవిల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
ప్రసిద్ధి గాంచిన అయినవిల్లి విగ్నేశ్వరుడిని ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తి టి. మల్లికార్జున రావు సతీసమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. వినాయకుడి దర్శనానికి విచ్చేసిన వీరికి ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. హైకోర్టు న్యాయమూర్తి మల్లికార్జునరావు దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం అర్చకులు మల్లికార్జునరావు దంపతులకు వేద ఆశీర్వచనము అందజేసి, శేష వస్త్రముతో సత్కరించి తీర్థ ప్రసాదములు అందించారు.







Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అందం.. పర్యావరణహితం !



ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్లాస్టిక్..ప్లాస్టిక్. నీళ్ల బాటిల్ దగ్గర నుంచి తినే ప్లేట్స్ వరకూ ఏదో ఒకసారి ప్లాస్టిక్ వస్తువుల్ని వాడాల్సి ఉంటూనే ఉంటుంది. దీనివల్ల సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు మన శరీరంలోకి చొచ్చుకెళ్లి చేసే నష్టమూ ఎక్కువే.కాబట్టే, ఇప్పుడు ఎక్కువమంది పర్యావరణహిత ఉత్పత్తులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కేవలం ఇంట్లో మంచాలూ, కుర్చీలే కాదు వంటగదిలో వాడే వస్తువులు కూడా సాధ్యమైనంత వరకూ చెక్కవీ ఉండేలా చూసుకుంటున్నారు. అందుకోసం ఎగ్, స్పూన్ల, హోల్డర్లూ, స్టాండ్లూ, టేబుల్ కోస్టర్లూ,





ప్లేట్లు వంటి ఎన్నో రకాలు ఆన్‌లైన్లో అందుబాటులో ఉంటున్నాయి. మిగతా లోహాల్లా ఇవి తుప్పు పడతాయనో, హానికారక మెటీరియల్లతో తయారుచేశారన్న భయమో ఉండదు. వీటిని కిచెన్‌లో సర్దితే చూడ్డానికి అందంగా ఉండడంతోపాటు పర్యావరణహితమైన వస్తువులను వాడుతున్నామన్న సంతృప్తి ఉంటుంది. ఆరోగ్యానికీ మేలు! □



# పేద మహిళల అభివృద్ధే లక్ష్యంగా..

**భుయ్‌రా.. హిమాచల్ ప్రదేశ్ సిర్మౌర్ జిల్లాలోని మారుమూల కొండ ప్రాంతమిది! ఇక్కడికి వెళ్లాలంటే కాలి నడకన కొండ లెక్కాల్సిందే.. ఎందుకంటే ఈ గ్రామానికి రోడ్డు మార్గం లేదు. ఇక రాత్రయితే వీధులన్నీ చిమ్మచీకట్లు కమ్ముకుంటాయి. కారణం.. వీధిదీపాలు లేకపోవడమే! సాధారణంగా ఇలాంటి చోట నివసించే మహిళలు పురుషాధిపత్యం, అంక్షల వలయంలో చిక్కుకొని గడప దాటకపోవడం చూస్తుంటాం. కానీ ఈ గ్రామంలో ప్రతి మహిళా వీటన్నింటినీ జయించి ఆర్థిక స్వావలంబన సాధించింది.**

పనిచేస్తూ నాలుగు రాళ్లు వెనకేసుకుంటోంది. తాను చదువు కోకపోయినా తన పిల్లల్ని ఉన్నత చదువులు చదివిస్తోంది. దీని వెనుక బ్రిటన్ మహిళ లిన్నెట్ ముష్రాన్ కృషి దాగుంది. ఆమె ప్రారంభించిన జామ్స్ తయారీ వ్యాపారమే ఇప్పుడీ మహిళలకు ప్రధాన ఆర్థిక వనరుగా మారింది. ఇదంతా తెలుసుకున్న ప్రముఖ సినీ దర్శక-నిర్మాత షాలినీ వార్ష్‌వాల్ ఈ మహిళల కథను 'అవుట్ ఆఫ్ ఎ జామ్' పేరుతో డాక్యుమెంటరీగా తెరకెక్కించారు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై. ప్రేక్షకుల మెప్పు పొందిన ఈ డాక్యుమెంటరీ.. ఈ నేపథ్యంలో ఈ మహిళల స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం.

లిన్నెట్ యూకెలోని సొమర్‌సెట్‌లో పెరిగింది. స్కాట్లాండ్‌లో చదువుకునే సమయంలోనే వినయ్ అనే వ్యక్తిని వివాహం చేసుకుందామె. అయితే ఆమె భర్త భారత మూలాలున్న వ్యక్తి. ఈ క్రమంలోనే ఓసారి తన భర్తతో కలిసి హిమాచల్ ప్రదేశ్‌లోని భుయ్‌రాలో ఉన్న తన భర్త మేనమామ ఇంటికొచ్చింది లిన్నెట్. అవడానికి మారుమూల గ్రామమే అయినా. కనీస సౌకర్యాలు లేకపోయినా.. అక్కడి ప్రకృతి అందాలకు ముగ్ధురాలైందామె. ఈ మక్కువే ఆమెకు ఇక్కడ స్థిరపడేలా ప్రేరేపించింది.

**జెల్లీస్‌తో మొదలుపెట్టి..** ఎప్పటికైనా వ్యాపారం చేయా లన్నది లిన్నెట్ కోరి. దాంతో తోటి మహిళల్నీ అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందామె. ఈ క్రమంలో ఎక్కడిదాకానో ఎందుకు? ఈ గ్రామంలోనే వ్యాపారం ప్రారంభించి.. ఇక్కడ మహిళలకు ఉపాధి కల్పించాలన్న ఆలోచన వచ్చిందామెకు. అయితే దీన్ని ఆచరణలో పెట్టడానికి ముందు. ఇక్కడ విరివిగా పండే యాపిల్స్‌తో తన తల్లి చిన్నతనంలో నేర్పిన జెల్లీస్ రెసిపీని తయారుచేసేది లినెనట్. వాటిని ఇంట్లో వాళ్లకు, గ్రామస్థులకు రుచి చూపించేదామె. వాళ్ల నుంచి మంచి స్పందన రావడంతో విభిన్న ఫ్లేవర్స్‌తో కూడిన జెల్లీస్‌ని తయారుచేసేది. ఇదే 1999లో భుయ్‌రా జామ్స్ పేరుతో వ్యాపారం ప్రారంభించేందుకు దోహదం చేసింది. నాలుగు జర్నర్స్, ఎలక్ట్రిక్ స్టౌలతో ఇదే గ్రామంలో తొలి మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ని తెరిచింది లిన్నెట్. క్రమంగా ఈ క్రమంలోని మహిళలకు జెల్లీస్, జామ్.. తయారీలో శిక్షణ ఇస్తూ వారినీ వ్యాపారంలో భాగం చేసింది. ఆపై ఇక్కడికి దగ్గర్లోని హాలోనిపుల్ అనే గ్రామంలో డో తయారీ యూనిట్‌ని తెరిచిన ఈ బ్రిటిష్ ఆంత్రప్రెన్యూర్.. ప్రస్తుతం తన వ్యాపారంలో ఈ రెండు గ్రామాలకు చెందిన వందలాది మంది మహిళల్ని భాగం చేశారు. తాను భారత్‌లో లేకపోయినా.. ఈ మహిళలే స్వయంగా వ్యాపారాన్ని నిర్వర్తించేలా సుశిక్షితుల్ని చేశానంటున్నారు లిన్నెట్.



**సీజనల్ పండ్లతో !....** యాపిల్స్‌తో పాటు ఆప్రికాట్స్ స్ట్రాబెర్రీ, పీచ్, ప్లమ్స్, చెర్రీస్.. వంటి గింజలున్న పండ్లు ఎక్కువగా హిమాచల్ ప్రదేశ్‌లోనే పండుతాయి. అది కూడా మార్చి సమయంలోనే ఈ పండ్లు చేతికొస్తాయి. వీటితోనే ఏడాది పొడవునా సరిపడేలా జామ్స్ తయారుచేస్తున్నామంటున్నారు లిన్నెట్.



భుయ్‌రాలో కరెంట్ కోతలు ఎక్కువ. ఇక్కడ గ్యాస్ పైప్‌లైన్ సదుపాయం కూడా లేదు. ఎక్కువ మొత్తంలో పండిన పండ్లను నిల్వ ఉంచడానికి కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు కూడా లేవు. అందుకే జామ్స్ తయారీ కోసం స్థానిక రైతుల దగ్గర్నుంచి సేకరించిన పండ్లను కోల్డ్ స్టోరేజ్ చేయడానికి చండీగఢ్ పంపిస్తున్నాం. తిరిగి అవసరమైనన్ని పండ్లను తెప్పించుకుంటూ జామ్స్ తయారుచేస్తున్నాం. సీజనల్ పండ్లే అయినా జామ్స్ మాత్రం ఏడాదంతా కావాలనుకుంటారు కస్టమర్లు. అందుకే ఎప్పటికప్పుడు తాజాగా వీటిని తయారుచేసి మార్కెట్లోకి తీసుకొస్తున్నాం.. అంటోన్న ఈ బిజినెస్ క్వీన్.. చక్కెర, ప్రిజర్వేటివ్స్ ఉపయోగించకుండా సహజసిద్ధంగానే వీటిని తయారుచేస్తున్నట్లు చెబుతున్నారు. ఇలా వివిధ రకాల పండ్లతో జామ్స్, జెల్లీస్ ఉత్పత్తి చేస్తోన్న ఈ సంస్థ. పచ్చళ్లూ తయారుచేస్తూ వీటిని దేశవ్యాప్తంగా విక్రయిస్తోంది.

**టెక్నాలజీ నేర్పుతూ... !** వ్యవసాయమే భుయ్‌గా గ్రామ ప్రజల వృత్తి. కొన్నేళ్ల క్రితం వరకు వంటింటికే పరిమితమైన ఈ ప్రాంతంలోని మహిళలు ఆర్థికంగా తమ భర్తల పైనే ఆధారపడేవారు. ఎప్పుడైతే లిన్నెట్ తన జామ్ వ్యాపారంతో ఈ మహిళల్ని భాగం చేశారో అప్పట్నుంచి ఈ మహిళల స్థితిగతులే మారిపోయాయని చెప్పచ్చు. వీరిని తన బిజినెస్‌లో భాగం చేసి ఆర్థిక స్వావలంబన సాధించేలా చేయడమే కాదు.. సాంకేతికతనూ ఈ మహిళలకు నేర్పుతున్నారామె. ఈ క్రమంలోనే కేవలం తయారీ విభాగానికే వీళ్లను పరిమితం చేయకుండా.. మార్కెటింగ్, డిజిటల్ ప్రమోషన్.. వంటి పనుల్నీ ఈ మహిళలతో చేయిస్తున్నారామె. 'ఈ ఆల్-విమెన్ ఫ్యాక్టరీలో చేరకముందు డబ్బు విషయంలో ప్రతి దానికీ భర్తపైనే ఆధారపడేవాళ్లం. కానీ ఈ సంస్థ మాలాంటి ఎంతోమంది జీవితాల్ని మార్చేసింది. ప్రస్తుతం ఉన్న రెండు తయారీ యూనిట్లలో వందలాది మంది మహిళలం పనిచేస్తున్నాం. మాకొచ్చిన డబ్బుతో కనీస అవసరాల్ని తీర్చుకోవడమే కాదు. మా పిల్లల్నీ ఉన్నత చదువులు చదివించగలుగుతున్నాం.. అంటున్నారు ఈ సంస్థలో పనిచేస్తోన్న మహిళలు. □

# పాలివ్వడం తల్లికి ఎంతో మంచిది..

**తల్లి పాలు తాగడం వల్ల పాపాయికే కాదు.. పాలిచ్చే తల్లికీ ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. అవేంటంటే..**

★ బిడ్డ రొమ్ము పట్టినప్పుడు తల్లి మెదడు నుంచి సంకేతాలు వెలవడి..ఆక్సిటోసిన్ హార్మోన్ విడుదలవుతుంది.ఇది పాలు పడడానికే



కాకుండా గర్భాశయం త్వరగా సంకోచించడానికీ దోహదం చేస్తుంది. దీంతో కాన్పు తర్వాత రక్తస్రావమూ తగ్గుతుంది. ఎందుకంటే మాతృ మరణాల్లో చాలావరకు రక్తస్రావం ఆగకపోవడమే ప్రధాన కారణమట.

★ కాన్పు తర్వాత ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు.. వంటివి బిడ్డకు పాల్విడం వల్ల తగ్గుముఖం పడతాయి.

★ బిడ్డకు పాలివ్వడం వల్ల ప్రెగ్నెన్సీలో పెరిగిన బరువు సైతం సులభంగా తగ్గే అవకాశం. ఉంటుందట. అదెలాగంటే. పాపాయికి పాలు పట్టే క్రమంలో తల్లి శరీరంలోని క్యాలరీలు ఎక్కువగా ఖర్చువుతాయి. తద్వారా తల్లులు ఈజీగా బరువు తగ్గేయచ్చు.

★ పాలు పట్టడం వల్ల తల్లి మధుమేహం, అధిక రక్తపోటు బారిన పడే అవకాశం చాలావరకు తగ్గుతుంది.

★ పాలివ్వడం వల్ల నిద్ర కూడా హాయిగా పడుతుంది. చక్కటి మానసిక ఆరోగ్యానికి భావోద్వేగాల నియంత్రణకూ ఈ ప్రక్రియ తోడ్పడుతుంది.

★ బుజ్జాయికి పాలు పడుతున్నప్పుడు నెలసరి కాస్త ఆలస్యంగా వస్తుంది. తద్వారా ఆ వెంటనే గర్భం ధరించే అవకాశమూ చాలావరకు తగ్గుతుంది.

★ బిడ్డకు పాలిచ్చే మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ ముప్పు తక్కువని.. గుండె జబ్బులు, ఎముకలు గుల్లబారే అవకాశం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. □

# అప్పటికప్పుడు చేసుకునే పచ్చళ్లు

అప్పటికప్పుడు చేసుకునే ఇతర తాత్కాలిక పచ్చళ్ల పనిపడదాం. అవి కూడా ఎప్పుడూ చేసుకునే టిమాటోలూ.. నిమ్మకాయలతో అనునేరు. కాస్త కొత్తగా క్యారెట్, క్యాలీఫ్లవర్ బీట్‌రూట్ వంటి వాటితో చేసి చూద్దాం !

## బీట్‌రూట్‌తో..



**కావల్సినవి :** బీట్‌రూట్-ఒకటి, ఉప్పు-తగినంత, కారం-అరకప్పు, ఆవపిండి-పావుకప్పు, నిమ్మరసం-ఆరుచెంచాలు, పసుపూ, నూనె-కప్పు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చి-రెండు.

**తయారీ :** బీట్‌రూట్‌ని చిన్నముక్కలుగా తరిగి అందులో నిమ్మరసం కలిపి పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ వేయించి పొయ్యి కట్టేయాలి. అందులోనే తగినంత ఉప్పు, కారం, ఆవపిండీ వేసి నిమిషం అయ్యాక ఈ తాలింపునంతా బీట్‌రూట్ ముక్కలకు కలిపితే చాలు.

## క్యాబేజీతో...



**కావల్సినవి :** క్యాబేజీ-చిన్న ముక్క, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, వెనిగర్-రెండు చెంచాలు, ఆవపిండి-మూడు చెంచాలు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చీ-నాలుగు, వెల్లుల్లి రెబ్బలు-రెండు, పల్లీనూనె-కప్పు.

**తయారీ :** క్యాబేజీని సన్నగా తరిగి వెనిగర్ కలిపి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ఉప్పు, కారం, నూనె, ఆవపిండి కలపాలి. ఇందులో వెల్లుల్లి తరుగు వేయాలి. వెనిగర్‌లో క్యాబేజీ వూరిన తర్వాత ఇందులో కలపాలి. దీనిపై ఆవాలూ, ఎండుమిరినచతో తాలింపు వేస్తే ఆ వేడికి క్యాబేజీ బాగా మగ్గి మంచి రుచి వస్తుంది. ఇష్టమైన ఆరు పల్లీలు కూడా వేసుకోవచ్చు.



## దొండకాయతో....

**కావల్సినవి :** దొండకాయలు-ఎనిమిది, ఉప్పు రెండు చెంచాలు, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-రెండు చెంచాలు, పల్లీనూనె-పావుకప్పు, నిమ్మరసం నాలుగు చెంచాలు, పసుపూ- పావుచెంచా, ఆవాలు-అరచెంచా ఎండు మిర్చి-రెండు, మెంతిపిండి-పావు చెంచా.

**తయారీ :** దొండకాయలను చిన్న ముక్కలుగా తరిగి పసుపూ, నిమ్మరసం పట్టించి పక్కన పెట్టుకోవాలి. ఓ గిన్నెలో తగినంత ఉప్పు, కారం, ఆవపిండీ, మెంతుపిండీ, ముప్పావువంతు నూనె వేసి అన్నింటినీ బాగా కలిపి పెట్టుకోవాలి. ఇందులో దొండకాయ ముక్కలు వేసి బాగా కలపాలి. ఇప్పుడు మిగిలిన నూనెను వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చి వేయించి పచ్చడిపై వెయ్యాలి. ఇష్టమైన వాళ్లు ఆ తాలింపులో వెల్లుల్లీ వేసుకోవచ్చు.

## కూరగాయలతో..



**కావల్సినవి :** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయ-ఒక్కోటి చొప్పున, క్యాబేజీ తరుగు-రెండు పెద్ద చెంచాలు, పచ్చిమిర్చి-ఐదు, వెల్లుల్లి తరుగు-పెద్ద చెంచా, ఆవనూనె-పావుకప్పు, ఉప్పు-తగినంత, ఆవపిండి-రెండు చెంచాలు, ఎండుమిర్చి-మూడు, నిమ్మకాయ-ఒకటి, ఆవాలు-చెంచా.

**తయారీ :** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయని సన్నగా తరిగి ఈ ముక్కలకు క్యాబేజీ కూడా కలపాలి. వీటిపై ఆవపిండీ, తగినంత ఉప్పు వేసి మరోసారి కలపాలి. తరవాత నిలువుగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ. వెల్లుల్లి ముక్కలు వేయించి.. ఈ కూరముక్కలపై వేయాలి. చివరగా నిమ్మరసం కలిపితే చాలు. ఇందులో పచ్చిమిర్చి వేస్తాం కాబట్టి కారం అవసరంలేదు.

## క్యాలీఫ్లవర్‌తో..



**కావల్సినవి :** క్యాలీఫ్లవర్ పువ్వులు-కప్పు, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-చెంచా, నిమ్మరసం రెండు చెంచాలు, నువ్వుల నూనె-అరగ్లాసు, మెంతి పిండి-చెంచా, ఇంగువ. పసుపు-చిటికెడు చొప్పున.

**తయారీ :** ఒక పాత్రలో కానయలీఫ్లవర్ పువ్వులు తప్ప మిగిలిన పదార్థాలన్నీ తీసుకుని అన్నింటినీ బాగా కలపాలి. తరవాత కడిగి తడి పూర్తిగా ఆరిన క్యాలీఫ్లవర్ పువ్వులు వేయాలి. ఇందులో ఇంగువ ఉంటుంది కాబట్టి. అదనంగా తాలింపు వేయాల్సిన అవసరం లేదు. □

# నిత్యం ప్రార్థించాలి



**'నీతి మంతునికి కలుగు ఆపదలు అనేకములు** వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపించును.. ఆయన వాని యెముకలన్నిటిని కాపాడును వాటిలో ఒక్కటియైనను విరిగిపోదు' (కీర్తన 34:19,20). ప్రస్తుతం మన జీవితం నిత్యం ప్రమాదాలగుండా పయనిస్తున్నది. రోడ్డుపైకి వస్తే, విపరీతమైన ట్రాఫిక్. ఏ వాహనం మనల్ని ఏక్షణంలో ఢీకొడుతుందో తెలియదు. మన తప్పులేకపోయినా, మనం ప్రమాదాలకు గురికావచ్చు. ఎప్పుడు ఏ ఉపద్రవం వచ్చి పడుతుందో తెలియదు. రోజురోజుకు కొత్తకొత్త రోగాలు పుట్టుకొస్తున్నాయి. ప్రకృతివైపరీత్యాలు పెరిగిపోతున్నాయి, మనకంటూ ఎక్కడా భద్రత అనేది లేదు. పిల్లల్ని, యువతను బయటకు పంపాలంటే భయం. డ్రగ్స్, విషపూరితమైన సోషల్‌మీడియా వంటి ప్రమాదాలమధ్యలో వారు జీవిస్తున్నారు. ఇవన్నీ ఉన్నాయని ఇంట్లోనే కూర్చోని ఉండలేం. అయితే మనల్ని రక్షించి, కాపాడే దేవుడు ఉన్నాడు. కాబట్టి మనం భయపడాల్సిన పని లేదు. అందుకే ప్రతిరోజూ, ప్రతి గంట, ప్రతిక్షణం మనం దేవుడిపై ఆధారపడి జీవించాలి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే, సహజంగానే విశ్వాసులకు శత్రువులు చాలామందే ఉంటారు. మన భక్తి, విశ్వాసం, రాజీ పడలేని విధానాలను బట్టి మనల్ని ద్వేషించేవారు ఉంటారు. నిత్యం మన లోటుపాట్లను గమనిస్తూ, విమర్శిస్తూ, మనల్ని తమకు శత్రువులుగా భావిస్తారు. తద్వారా మనల్ని ఇబ్బందులకు గురిచేయవచ్చు. ఈర్ష్య, ద్వేషం వల్ల కూడా మనకు ఆపదలు కలుగుతాయి. అయితే వీటన్నింటిపై మనం పోరాడలేం. పోరాడినా గెలుపొందలేం. మన విజయశాలి యేసుప్రభువే. కాబట్టి దేవుడిపై ఆధారపడి జీవించాలి. ఉదయాన్నే ఈ విషయంపై ప్రార్థించాలి. మనం, మన బిడ్డలు, మన కుటుంబాలు బాగుండాలి అంటే తప్పనిసరిగా ప్రతి ఉదయం ప్రార్థించాల్సిందే. ఏవిధంగానైనా ప్రమాదం రావచ్చు, ఏ శోధన అయినా రావచ్చు. 'నీ పాదములకు రాయి తగులకుండ వారు (దూతలు) నిన్ను తమ చేతులమీద ఎత్తి పట్టుకొందరు' (కీర్తన 91:12), 'నీ రాకపోకలయందు యెహోవా నిన్ను కాపాడును' (కీర్తన 121:8)..ఇలాంటి వాగ్దానాలపై మనం ఆధారపడడం మాత్రమే కాదు, దేవుడిని వేడుకోవాలి. మనల్ని విమర్శించేవారిని, ఇబ్బందులకు గురిచేసేవారి గురించి తప్పకుండా 'రక్షణ' పొందాలని ప్రార్థించాల్సిన బాధ్యత మనపై ఉందనే సత్యాన్ని విస్మరించకుండా, ప్రేమతో అందరిగురించి నిత్యం ప్రార్థిందాం.

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# ఆఫీసులో ఐకమత్యం ఉందా!

ఐక్యమత్యమే మహాబలం.. చిన్నప్పుడు ఈ మాట చాలాసార్లే వినుంటాం కదా! పిల్లలకీ కథలుగానూ చెప్పుంటాం. మరి ఆఫీసులో ఈ సూత్రాన్ని పాటిస్తున్నారా?కొందరి తీరు నచ్చదు. ఇంకొన్నిసార్లు మనం బాధపడుతోంటే చూసి ఆనందించేవారూ కనిపిస్తారు. స్నేహితులున్నా.. కనిపించనిపోటీ. నేను మెప్పు పొందాలనే తత్వం. తరచి చూస్తే పనిచేసే చోట ఎన్నో రకాల మనస్తత్వాల వారు కనిపిస్తారు. ఎలాగున్నా పనే ముఖ్యం అనుకుంటేనే విజయం అందుకు ఎద్దులు, సింహాల కథే రుజువు. నాలుగు ఎంద్దులూ కలిసి ఉన్నప్పుడు సింహాన్నే ఎదిరిస్తాయి. వాటి మధ్య పొరపొచ్చాలు వచ్చి వేటికవే అయిపోయినప్పుడు అన్నీ అదే సింహానికి ఆహారమవుతాయి. ఆఫీసులోనే అంతే కలిసి పనిచేయడం, ఒకరిపై మరొకరికి నమ్మకం తప్పనిసిరి. అప్పుడే ఎంతటి కష్టమైన పనైనా సులువుగా పూర్తవుతుంది. పై ఎత్తులు వేస్తూ, నేను, నా పని అన్నట్లుగా సాగితే ఆపద వేళ తోడుండేవారే ఉండరు. ఇల్లంతా ఒకతాటిపై నడిచేలా చేసేవాళ్లం మనం. పనిచేసేచోటూ అలాగే భావించి చూడండి. సమష్టి విజయాల్లో ఉన్న ఆనందం తెలుస్తుంది. □

# నితిన్ బ్యానర్‌లో మరో క్రేజ్ ప్రాజెక్ట్ మూవీ



హీరో నితిన్ హోమ్ బ్యానర్ శ్రేష్ఠ మూవీస్ అప్పుడప్పుడు కొన్ని నిర్ణయాలతో హాట్‌టాపిక్‌గా మారుతూ ఉంటుంది. నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, అక్క నిఖిత్ రెడ్డి సినిమాలని నిర్మించడంతో పాటు ఇతర మూవీస్‌ని డిస్ట్రిబ్యూట్ చేస్తూ ఉంటారు. శ్రేష్ఠ మూవీస్‌కి తెలుగు రాష్ట్రాలలో డిస్ట్రిబ్యూషన్ కంపెనీగా మంచి పేరుంది. గతంలో యూనివర్సల్ యాక్టర్ కమల్ హసన్ విక్రమ్ సినిమా తెలుగు రాష్ట్రాల థియాట్రికల్_రైట్స్‌ని శ్రేష్ఠ మూవీస్ సొంతం చేసుకుంది. ఈ సినిమా వారికి మంచి లాభాలు తెచ్చిపెట్టింది. అడ్వటైజ్‌మెంట్ ఆల్‌సో రీడ్ – సామ్ ఏంటీ ఇలా మారిపోయింది? ఏం జరుగుతోంది? ఇప్పుడు మరో తమిళ్ మూవీ తెలుగు రాష్ట్రాల థియాట్రికల్ రైట్స్‌ని శ్రేష్ఠ మూవీస్ సొంతం చేసుకుంది. శివకార్తికేయన్ హీరోగా రాజ్‌కుమార్ పెరిస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా మూవీ అమరన్ ఈ మూవీలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా రిలీజ్ కాబోతోంది. ఈ మూవీని రాజ్‌కమల్ ఫిల్మ్ ఇంటెర్నేషనల్, సోనీ పిక్చర్స్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. రాజ్‌కమల్ బ్యానర్ కమల్‌హసన్ దనే సంగతి అందరికీ తెలిసిందే. విక్రమ్ సినిమాతో శ్రేష్ఠ మూవీస్ అధినేత సుధాకర్ రెడ్డికి మంచి అనుబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో అమరన్ సినిమా తెలుగు స్టేట్స్ థియాట్రికల్ రైట్స్‌ని ఫ్యాన్సీ ధరకి సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈమూవీ రైట్స్‌ని శ్రేష్ఠ మూవీస్ దక్కించుకుందని తాజాగా వీడియో రిలీజ్ చేసి కన్ఫర్మ్ చేశారు.

# 'ఆయ్' మంచి పేరు తీసుకొచ్చింది

అన్ని జోనర్ సినిమాలు చేయాలని వుంది. చిన్నప్పటి నుంచి కమర్షియల్ సినిమాలుచూస్తూ పెరిగాను. కమర్షియల్ సినిమాలకు సంగీతం అందించాలనేది నా కోరిక. సంగీతాన్ని ట్రెండీగా.. కమర్షియల్‌గా చేయడానికి ప్రయత్నిస్తాను. ఇటీవల విడుదలై 'ఆయ్' సినిమా నాకు సంగీత దర్శకిగా మంచి పేరును తీసుకొచ్చింది అన్నారు. సంగీత దర్శకుడు అజయ్ అరసాడ. ఇటీవల విడుదలైన ఆయ్ చిత్రానికి మూడు పాటలు, నేపథ్యసంగీతం అందించాడు ఈ యువ సంగీత దర్శకుడు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటూ ఫీల్ గుడ్ ఎంట్‌టైనర్‌గా విజయపథంలోకి దూసుకెళ్తుంది. ఈ సందర్భంగా అజయ్ అరసాడతో జరిపిన ఇంటర్వ్యూ ఇది.

**సంగీతంలో నేను ఎక్కడ శిక్షణ పొందారు?** సంగీతంలో నేను ఎక్కడ శిక్షణ పొందలేదు. మాది సంగీత నేపథ్యం వున్న కుటుంబం కావడంతో సొంతంగా నేర్చుకున్నాను. చిన్నప్పటి నుంచి గిటార్‌ప్లే చేసేవాడిని, మొదట్లో షార్ట్‌ఫిల్మ్స్‌కు సంగీతం అందించేవాడిని మరో వైపు టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా జాబ్ చేసేవాడిని 2014లో 'జగన్నాటకం' అనే సినిమాతో సంగీత దర్శకుడిగా పరిచయం అయ్యాను. ఇక 2018లో జాబ్ వదిలేసి పూర్తిగా దృష్టి సినిమాలపై పెట్టాను. ఆ తరువాత కిరాక్, నేడు విడుదల, క్షీరసాగర మదనం, శ్రీరంగనీతులు, మిస్సింగ్ చిత్రాలకు సంగీత దర్శకుడిగా చేశాను. తాజాగాఆయ్ సినిమాలో మూడుపాటలకు సంగీతంతో పాటు నేపథ్య సంగీతం అందించాను.

**ఆయ్ సినిమా మీకు ఎలాంటి పేరు తీసుకొచ్చింది?** ఆయ్ సినిమాలో మూడు పాటలు నేపథ్య సంగీతంచేశాను. ఆయ్ అనేది లెటెస్ట్ సక్సెస్, సినిమా పరంగా చాలా మంచి పేరు వచ్చింది. ఐటెమ్ సాంగ్, ప్రీక్లైమాక్స్ సాంగ్ వచ్చింది. టైటిల్ సాంగ్‌కు సంగీతం అందించాను. పాటలతో పాటు నేపథ్య సంగీతం కూడా బాగా చేశావనే పేరు వచ్చింది. ఆయ్ సినిమా వల్ల నాకు ఎక్కువ ఎక్స్‌పోజర్ వచ్చింది. పతాక సన్నివేశాల బీజీఎమ్‌కు కూడా ఎక్కువ అప్లాజ్ వస్తుంది.

**ఆయ్ చిత్రానికి మీ రందుకున్న బెస్ట్ కాంప్లిమెంట్?** నిర్మాత బన్నీవాస్ నీ నేపథ్య సంగీతం వల్ల అందరూ సినిమా చూసే విధానం మారిపోయింది. పతాక సన్నివేశాల్లో నేపథ్య సంగీతం చాలా ప్లస్ అయింది అన్నారు.

**సంగీత దర్శకుడిగా మీ ప్లస్ ఏమిటని అనుకుంటున్నారు?** సాంగ్స్ అండ్ బ్యాక్‌గ్రాండ్ స్కోర్ పూర్తిగా అంకిత భావంతో ఇంకా మంచి అవుట్‌ఫుట్ ఇస్తారనే నమ్మకం వుంది. ఇక నాకు నేపథ్య సంగీతం నాకు ఆసక్తి. నా శక్తి కూడా అదే. సేవ్ ద టైగర్స్‌కు నేపథ్య సంగీతం ఒక పాట చేశాను. మొదటి సీజన్ గురించి ఎవరూ మాట్లాడలేదు. రెండో పార్ట్‌లో నేపథ్యసంగీతం వల్ల ఎమో షన్స్ బాగా క్యారీ అయింది. కామెడీ సినిమాలకు నేపథ్య సంగీతం అందించడం మంచి సంతృప్తి వస్తుంది.

**మీకు ఏ జోనర్ సినిమాలకు సంగీతం అందించాలని వుంది?** నాకు అన్ని జోనర్‌లు చేయా లని వుంది. చిన్నప్పటి నుండి కమర్షియల్ సినిమాలు చూసి చూసి నా బ్లడ్‌లో ఆ సినిమా మమేకం అయింది. కమర్షియల్ సినిమాలకు సంగీతం అందించడం నాకు చాలా ఇంట్రెస్ట్ కమర్షియల్ సినిమాలు చేయడ నా టార్గెట్, కమర్షియల్ సినిమాలకు ట్రెండీగా మ్యూజిక్ ఎలా చేయాలనేది రకరకాలుగా ఆలోచిస్తాను. నా బీజీఎమ్‌ను హమ్ చేసుకుంటే ఆ బీజీఎమ్ హిట్ అనేది నా నమ్మకం. కామెడీ కూడా కమర్షియల్ జోనర్‌లోనే ఉంటుంది. మన మైండ్‌లో వున్న ఎమోషన్‌ను సంగీతంగా మలచడం పెద్ద టాస్క్. దానికి ప్రాక్టికల్ ఇంప్లిమెంట్ అనేది ముఖ్యం. ఈ విషయంలో నేను పర్‌ఫెక్ట్‌గా వుంటా. ఇంకా కామెడీలో డీట్యూన్స్ కూడాను బాగా చేస్తానని అందరూ అంటుంటారు.



అజయ్ అరసాడ

# 'కన్నప్ప' అవ్రామ్ మంచు ఫస్ట్ లుక్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం రాబోతోన్న సంగతి తెలిసిందే. ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక అప్డేట్ ఇస్తూ సినిమా మీద అంచనాలు పెంచేస్తూనే ఉన్నారు. సినిమాలోని కీలక పాత్రలకు సంబంధించిన పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ బజ్ క్రియేట్ చేస్తున్నారు. కృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆగస్టు 26న స్పెషల్ క్యారెక్టర్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేస్తున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా మంచు విష్ణు తనయుడు అవ్రామ్ మంచు ఫస్ట్ లుక్ విడుదల కానుంది. ముఖ్యపాత్రలో నటిస్తున్న అవ్రామ్ ఈ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేస్తున్నాడు. మంచువారి మూడు తరాలు ఇందులో కనిపించబోతున్నాయి. మోహన్ బాబు, విష్ణుమంచు, అవ్రామ్ మంచు కలయికతో ఈ చిత్రం స్పెషల్ కానుంది. అవ్రామ్ పాత్ర, సినిమాలో లుక్ ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే మరో 3 రోజులు ఆగాలి. విష్ణుమంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కి అద్భుతమైన స్పందన రావడంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.



# సిల్వర్ స్క్రీన్‌పై సమంత



స్టార్ హీరోయిన్ సమంత.. ఈమధ్య వార్తల్లో బాగా నిలుస్తోంది. మయోసైటిస్ బారినపడ్డ తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఆమె మళ్లీ సిల్వర్ స్క్రీన్ చూసేందుకు అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అయితే అమ్మడు ఎప్పుడు పూర్తి చేసిన సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ మరికొద్ది రోజుల్లో స్ట్రీమింగ్ కానుంది. తన బ్యానర్‌పై ఓ సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. మరిన్ని ప్రాజెక్టుల విషయంలో చర్చలు జరుపు తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆడ్వటైజ్‌మెంట్ ఆల్ సో రీడ్ – స్పిరిట్.. సందీప్ ప్లాన్ ఎలా ఉండబోతోంది? అయితే సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది సమంత. తన ఫ్యాన్స్ కోసం ఎప్పటి కప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసుకుంది. హెల్త్‌కు సంబంధిం చిన పలు విషయాలు పోస్ట్ చేస్తుంటుంది. అదే సమయంలో ఈ మధ్య ఓ స్పెషల్ అప్డేట్ అని చెప్పి పికిల్ బాల్ లీగ్‌లో చెన్నై ఫ్రాంచైజీని కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. అప్పుడు సామ్.. డెనిమ్ జీన్స్, బ్లాక్ కలర్ పోలో టీషర్ట్ కాస్త ఫిట్‌గా కనిపించింది. కానీ ఆమె బాగా సన్నబడిందని నెటి జన్లు కామెంట్స్ పెట్టారు.




# కిరణ్ అబ్బవరం, రహస్యగోరక్ వివాహం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్యగోరక్ వివాహం కర్ణాటకలోని కూర్గ్‌లో ఘనంగా జరిగింది. కూర్గ్‌లోని ఓ రిసార్ట్‌లో కుటుంబ సభ్యులు, సన్నిహితులైన మిత్రుల సమక్షంలో వీరి వివాహ వేడుకలు జరిగాయి. కిరణ్ అబ్బవరం, రహస్య గోరక్ వివాహ వేడుకలు ఫొటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. సినీప్రియులు, చిత్ర పరిశ్రమకు చెందిన మిత్రులు ఈ కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతూ పోస్ట్‌లు చేస్తున్నారు. రాజా వారు రాణిగారు సినిమాలో కలిసి నటించిన కిరణ్ అబ్బవరం, రహస్య గోరక్ .. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే పరస్పరం ఇష్టపడ్డారు. ఇప్పుడు పెద్దలఅంగీకారంతో వైవాహిక బంధంలోకి అడుగు పెట్టారు. కిరణ్ అబ్బవరం ప్రస్తుతంభారీ పీరియాడిక్ థ్రిల్లర్‌మూవీ 'క'లో నటిస్తున్నారు. ఈత్వరలోనే ఈ సినిమా పాన్ ఇండియా రిలీజ్‌కు రెడీ అవుతోంది.



# 'సీతారాం సిత్రాలు' ట్రైలర్ లాంచ్

లక్ష్మణ మూర్తి రతన, భ్రమరాంబిక తూటిక ప్రధానపాత్రల్లో రైజింగ్ హ్యాండ్స్ ప్రొడక్షన్స్ పి.పార్థ సారథి, డి.నాగేంద్ర రెడ్డి, కష్ణ చంద్ర విజయబట్టు నిర్మాతలుగా డి.నాగ శశిధర్ రెడ్డి దర్శకత్వంలో వస్తున్న సినిమా సీతారాం సిత్రాలు. ఈ సినిమా గ్రాండ్ ట్రైలర్ లాంచ్ నేడు ఆకష్ జగన్నాథ్ చేతుల మీదుగా జరిగింది. ఈ సినిమా ఈ నెల 30న బ్రహ్మాండంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు సినిమా నచ్చితే తమ భుజాల పైన వేసుకుని ముందుకు తీసుకెళ్తారు. ప్రతి ఇండస్ట్రీ కూడా మన తెలుగు ప్రేక్షకుల వైపే చూస్తుంది. సినిమా బాగుంటే పెద్ద విజయాన్ని అందిస్తారు. ఈ సినిమా కూడా అందరూ చూసి ఆదరించి పెద్ద విజయాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, సీతారాం సిత్రాలులో పనిచేసిన ప్రతి ఒక్కరు ఇది తమ సొంత సినిమా లాగా కష్టపడి పని చేశారు. ఈ సినిమా డిజిటల్‌గా ట్రైలర్ లాంచ్ చేసిన డైరెక్టర్ మారుతికి, రెండు పాటల్ని విడుదల చేసిన హీరో విశ్వక్సేన్‌కి, హీరో సందీప్ కిషన్‌కి కృతజ్ఞతలు. చిన్న సినిమా అయిన సపోర్ట్ ఇస్తున్న హీరో కార్తికేయకి కృతజ్ఞతలు. ట్రైలర్ లాంచ్ చేసి మమ్మల్ని సపోర్ట్ చేస్తున్న ఆకాష్ జగన్నాథ్‌కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. ప్రేక్షలుఅందరూ ఈ చిన్న సినిమాని ఆదరించి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ భ్రమరాంబిక మాట్లాడుతూ, ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి వచ్చి మమ్మల్ని సపోర్ట్ చేసిన ఆకాష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం మేం అంత ఎంతో ఇష్టపడి కష్టపడి చేసాం. ప్రేక్షకులు కూడా ఈ సినిమాను చూసి మంచి సక్సెస్ చేయాలని మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాము అన్నాము. డైరెక్టర్ డి.నాగశశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ముందుగా మమ్మల్ని ఎంతో సపోర్ట్ చేస్తూ ఉన్న డైరెక్టర్ మారుతికి, హీరో విశ్వక్సేన్‌కి, హీరో సందీప్ కిషన్‌కి, హీరో కార్తికేయకి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి వచ్చి సపోర్ట్ చేస్తున్న ఆకాష్ జగన్నాథ్‌కి కృతజ్ఞతలు. ఈ సినిమా 2019 కోవిడ్ వచ్చిన తర్వాత మెంట్ స్ట్రెటస్‌కి జనాలు ఎక్కువ గురవుతున్నారు. ఆ కోవిడ్ టైంలో ఎక్కువ స్ట్రెస్ రిలీఫ్‌ఇచ్చింది సినిమాలే. నేనుఎక్కువ చూసిన జంధ్యాల, ఈవీవీసత్యనారాయణ, రేలంగి గార్ల సినిమాలు ఎక్కువ చూశాను. మా ఈ సీతారాం సిత్రాలు సినిమా కూడా అలాంటి స్ట్రెస్ రిలీఫ్ సినిమా అవుతుంది. ఖచ్చితంగా ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుంది అని నమ్ముతున్నాను అన్నారు. హీరో లక్ష్మణ మూర్తి తన మాట్లాడుతూ, గుడికి వెళితే ప్రశాంతంగా ఎలా ఉంటుందో ఈ సినిమా చూస్తే అంతే ప్రశాంతంగా ఉంటుంది. ఈ సినిమా మొత్తం కొత్త వాళ్లం కలిసిచేసాం. మమ్మల్ని నమ్మి సినిమా చేసిన మా ప్రొడ్యూసర్లకి కృతజ్ఞతలు. దర్శకుడు శశిధర్ చెప్పిన కథ చాలా బావుంది. ప్రేక్షకులందరూ ఈ సినిమాని చూసి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. నటీనటులు: లక్ష్మణ మూర్తి రతన, భ్రమరాంబికతూటిక, కిషోర్ ధాత్రక్, ఆకేళ్ల రాఘవేంద్ర, సందీప్ వారణాసి ఢిల్లీ రాజేశ్వరి, కృష్ణ మూర్తి వంజారి. సాంకేతిక నిపుణులు: బ్యానర్: రైజింగ్ హాండ్స్ ప్రొడక్షన్స్, నిర్మాతలు: పార్థసారధి, డి. నాగేందర్ రెడ్డి, కృష్ణ చంద్ర విజయ బట్టు, కెమెరామెన్: అరుణ్‌కుమార్, పర్వతనేని మ్యూజిక్: రుద్ర కిరణ్, బిజిఎమ్: శిరీష్ సత్యవోలు, ఎడిటర్: ప్రణీత్‌కుమార్, సౌండ్ డిజైన్: సాయిమనిందర్ రెడ్డి, లిరిక్స్: శేఖర్ రాజు విజయభట్టు. రచన, దర్శకత్వం: డి. నాగ శశిధర్‌రెడ్డి, డిజిటల్ మీడియా: వారియ్ మీడియా, పిఆర్‌ఓ: మధు విఆర్ తదితరులు.



# 'మట్కా' షెడ్యూల్ షూటింగ్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తన మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ మూవీ 'మట్కా'తో పాన్ ఇండియాలో అడుగుపెడుతున్నారు. కరుణకుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి మూవీని మ్యాసీవ్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. వరుణ్‌తేజ్ డిఫరెంట్ లుక్స్‌లో ప్రజెంట్ చేసిన ఫస్ట్‌లుక్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా కాకినాడలో షూటింగ్ జరుపుకుంటుంది. ఈ ముఖ్యమైన షెడ్యూల్‌లో, టీమ్ టాకీపార్ట్, ప్రముఖ తారాగణంతో కూడిన యాక్షన్‌పార్ట్‌ను చిత్రీకరిస్తోంది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో వరుణ్‌తేజ్ చేతిలో తుపాకీతో కాకినాడ ఓడరేవులో క్రూయిజ్ షిప్ ముందు నిలబడి కనిపించారు. పిరియాడికల్ బ్యాక్‌డ్రాప్ సాగే ఈ సినిమాలో వరుణ్‌తేజ్ డిఫరెంట్ మేకోవర్‌లలో కనిపించనున్నారు. మీనాక్షిచౌదరి, నోరాఫతేహీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఎ.కిషోర్‌కుమార్ డీవోపీ పని చేస్తుండగా, కార్తీక్ శ్రీనివాస్ ఆర్‌ఎడిటర్. తారాగణం: వరుణ్‌తేజ్, నోరాఫతేహి, మీనాక్షిచౌదరి, నవీన్‌చంద్ర, సలోని, అజయ్‌ఘోష్, కన్నడకిషోర్, రవీంద్ర విజయ్, పి.రవిశంకర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణకుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల రజనీ తాళ్లూరి బ్యానర్లు: వైర ఎంటర్టైన్మెంట్, ఎస్‌ఆర్‌టి ఎంటర్టైన్మెంట్స్, సంగీతం: జి.వి. ప్రకాష్‌కుమార్, డీవోపీ: ఎకిషోర్‌కుమార్, ఎడిటర్: కార్తీకశ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: కిరణ్ కుమార్ మన్నె, సీఈఓ: ఈవీవీ సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.



# గణేశ ఉత్సవాలు సాఫీగా జరిగేలా అన్ని విభాగాలు కృషి చేయాలి



గణేశ ఉత్సవాల ఏర్పాట్లపై అంతర్ విభాగాలతో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో బల్దియా కమిషనర్ ఆమ్రపాలి తదితరులు

## ఏర్పాట్లపై అధికారులతో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** వచ్చే నెల ఏడవ తేదీన జరగనున్న వినాయక చవితి.. అదేరోజున మొదలై 11 రోజులపాటు కొనసాగనున్న గణేశ ఉత్సవాల ఏర్పాట్లపై సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి శనివారం పలువిభాగాల అధికా రులతోపాటు భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి నిర్వాహకులతో భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో జరిగిన ఈ భేటీలో బల్దియా కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సైబరాబాద్ కమి షనర్ అవినాష్ మొహంతి, సిటీ శాంతిభద్రతల అదనపు కమిషనర్ విక్రం సింగ్‌మాన్, ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గణేశ ఉత్సవాలు సాఫీగా సాగేందుకు అన్ని సర్కారీ విభాగాలు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. ఉత్సవాల వేళ వినాయక విగ్రహాల ప్రతిష్ట మొదలుకొని నిమజ్జనం వరకు అన్ని కార్యక్రమాలకు వాహనాలు ఎంతో అవసరమని, ఈ విషయంలో రవాణా శాఖ తమ వంతు సహ కారం అందించాలని ఆయన కోరారు. దీంతోపాటు పారిశుధ్య నిర్వహణలో బల్దియా, విద్యుత్ సరఫరాలో ట్రాన్స్‌కో విభాగాలు సహకారం అందించాలని ఆయన కోరారు. వినాయక విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు అంతా సక్రమంగా జరిగేలా చూడాలని కమిషనర్ కోరారు. భక్తులతోపాటు సాధారణ పౌరులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడా లని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాచకొండ పోలీసు కమిషనరేట్ అధికారు లతో పాటు వాటర్ వర్క్స్, రవాణా, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, హెచ్‌ఎండిఏ, మెట్రో రైల్ విభాగాల అధికారులు కూడా పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి ఐసెట్-2024 కౌన్సెలింగ్

### 8 వరకు దరఖాస్తులకు అవకాశం.. 14న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐ సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియ సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 3 నుంచి 9 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగనుంది. సెప్టెంబర్ 4 నుంచి 11 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. సెప్టెంబర్ 14న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందినవారు 14 నుంచి 17 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంని ఐసెట్-2024 అడ్మిషన్ల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐ సెట్ అడ్మిషన్ల కమిటీ సమావేశం జరగగా ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రితోపాటు సభ్యులు పాల్గొన్నారు. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ సెప్టెంబర్ 20న దరఖాస్తుకి అవకాశమిచ్చారు. 21న సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 21, 22 తేదీల్లో వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 25న సీట్ల కేటాయింపు చేస్తారు. ట్యూషన్ ఫీజు చెల్లించి 25 నుంచి 27 తేదిల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని ప్రైవేటు ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను సెప్టెంబర్ 27న జారీ చేయనున్నట్టు కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు.

# బిసి గురుకుల బిఏ యానియేషన్ కోర్సు దరఖాస్తుకు 31 వరకు అవకాశం

### ఇంటర్ పూర్తిచేసిన వారు అర్హులు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలో కొత్తగా ప్రారంభించిన బీఏ యానిమేషన్ కోర్సులో అడ్మిషన్ల కోసం గడువును మరో సారి పొడిగించారు. ఈ నెల 31 వరకు గడువును పొడిగించినట్టు బీసీ గురు కుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న బీసీ గురుకుల ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి బీఏ యానియమేషన్ కోర్సును ప్రారంభిస్తున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి తెలిపారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 17 వరకు స్వీకరించనున్నట్టు ఈ నెల 2న ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం దర ఖాస్తు గడువును మొదట ఈ నెల 24 వరకు పొడిగించగా.. గడువును కాస్త మరో సారి ఈ నెల 31 వరకు పొడిగించినట్టు ప్రకటనలో తెలిపారు. బీఏ యానిమేషన్ కోర్సులో ప్రవేశం పొందడం కోసం ఇప్పటికే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు బీఏ యానిమేషన్ కోర్సులో చేరడానికి సొసైటీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, భర్తీ చేసిన ఫారమ్‌ని స్కాన్ చేసి ఎంపీజే యానిమేషన్45యట్‌ది రేట్ జీమెయిల్‌కి మెయిల్ చేయాలని సూచించారు. మెయిల్ పంపించిన దరఖాస్తు ఫారమ్‌ను కాలేజీ అడ్రస్‌కి రిజిస్టర్ ఫోస్ట్ పంపించాలన్నారు. పూర్తి వివరాలకు 9032644463, 9063242329 నంబర్‌లో సంప్రదించాలని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు ప్రకటనలో పేర్కొన్నారు.

# అర్బన్ హెల్త్‌ట్రైనింగ్ సెంటర్‌కు రెండెకరాల భూమిని కేటాయించండి

### సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఎయిమ్స్ బీబీనగర్‌కు అనుబంధంగా అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ నగరంలో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని, అప్పటి వరకు తాత్కాలికంగా ఏదైనా ప్రభుత్వ భవనాన్ని కేటాయించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సిఎంకు లేఖ రాశారు. రాష్ట్రంలో 2019లో బీబినగర్‌లో రూ.1300 కోట్లతో ఎయిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఓపిడి సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎయిమ్స్ మెడికల్ కాలేజీని కూడా కొత్త ఏర్పాటు చేయడం, ప్రస్తుతం వైద్య కళాశాల తరగతులు కూడా ప్రారంభం అయ్యాయన్నారు. ఎయిమ్స్ కొత్త భవనానికి సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఎయిమ్స్ బీబీనగర్ హైదరాబాద్ నగరంలో ఒక అర్బన్ హెల్త్ గ్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు.

ఈ కేంద్రం ద్వారా వైద్య విద్యార్థులకు అవసరమైన బోధన, శిక్షణ కార్యక్రమాలను, నగరంలో నివసిస్తున్న ప్రజలకు అత్యాధునిక వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావడానికి వీలుగా ఉంటుందన్నారు.

ఎయిమ్స్ బీబీనగర్ ఎక్స్‌టెన్షన్ కోసం హైదరాబాద్ నగరంలో తాత్కాలికంగా ఒక ప్రభుత్వ భవనాన్ని కేటాయించినట్లైయితే అక్కడ బీబీనగర్‌కు అనుబంధంగా అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి నగరంలో నివసిస్తున్న ప్రజలకు తాత్కాలికంగా వైద్య సేవలను వెంటనే అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. నగరం నడిబొడ్డున రెండు ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించినట్లొయితే అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌కు శాశ్వత భవనాన్ని నిర్మాణం చేయడానికి ఎయిమ్స్ బీబీనగర్ సిద్ధంగా ఉందన్నారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ జూలై 26న డిప్యూటీ డైరక్టర్ ఎయిమ్స్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెండు ఎకరాల భూమిని బీబీనగర్ ఎయిమ్స్‌కు కేటాయించాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలను న్యాయపరంగా ఎదుర్కొంటాం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు


శనివారం బిజెపి రాష్ట్ర కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వరు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాలను న్యాయపరంగా ఎదుర్కొంటామని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంక టేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి గ్లోబెల్స్‌ను మించి అబద్దాలతో ప్రచారం చేస్తూ లబ్ధిపొందడమే పనిగా పెట్టుకుందన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో నెహ్రూ కుటుంబం మాత్రమే పోరాం చేసిందని అసత్యపు ప్రచారాలు చేసిందన్నారు. రాహుల్ కుటుంబం, గాంధీ వారసులు కాకపోయినా రాజకీయ అవసరాల కోసం గాంధీ వారసత్వాన్ని పుణికిచ్చుకున్నారన్నారు. గత ఎన్నికల్లో తెలంగాణలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తన అనుచర బృందం బిజెపికి వ్యతిరేకంగా అబద్దపు ప్రచారం చేసింది. లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితను అరెస్టుం చేయడం లేదని, అందుకు లోపాయికార ఒప్పందమే కారణంటూ కాంగ్రెస్ పార్టీ అబద్దపు ప్రచారం చేసిందన్నారు. రుణమాఫీ సగం మందికే చేశారన్నారు. రైతులకు అనేక హామిలిచ్చి అమలు చేయకుండా మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగించే కుట్ర చేస్తుందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో ఫిర్యాదు చేశామన్నారు.

# మహిళలపై పోలీసుల పక్షపాత వైఖరిని ఖండిస్తున్నాం

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మహిళలపై పోలీసుల పక్షపాత వైఖరిని ఖండిస్తున్నామని కాంగ్రెస్ ఫార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు ప్రతిపక్ష పోషిస్తున్నారా అర్థం కావడం లేదన్నారు. మమ్మల్ని జుట్టుపట్టుకుని బూట్లతో తన్నారన్నారు. సిఐ విచారణ చేసి యూనిఫాం వేసుకున్నదొంగ పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. మాజీ మంత్రి కెటిఆర్‌ను చూస్తే మహిళలు తలదించుకుని పోతారన్నారు. మహిళలను కించ పరిచేలా మాట్లాడుతున్నారన్నారు. కెటిఆర్ అహంకారం ఇంకా తగ్గలేదన్నారు. మహిళా కమిషన్ కెటిఆర్‌పై సుమోటోగా తీసుకుని కేసు పెట్టాలన్నారు. అన్ని పార్టీల మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రజాసమస్యల పరిష్కారం దిశగా అధికారులు కృషి చేయాలి

### ముఖ్యమంత్రి కార్యదర్శి మానికారాజ్

**కొడంగల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి కార్యదర్శి కే.మానికా రాజ్ తెలిపారు. శనివారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని కడా కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గంలో ప్రజల నుంచి 874 వివిధ అంశాలపై వచ్చిన ధరఖాస్తులపై శాఖల వారిగా వికారాబాద్, నారాయణపేట్ జిల్లా కలెక్టర్లు ప్రతీక్‌జైన్,స్నిక్తా పట్నాయక్‌లతో కలిసి సీఎం కార్యదర్శి మానికారాజ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. అధికారులు రోజు వారీ కార క్రమాలను


సమావేశంలో మాట్లాడుతున్న సిఎం కార్యదర్శి మానికారాజ్

ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఉద్యోగుల విధానంలో మార్పులు రావాలని, జిల్లా అధికారులు వారంలో కనీసం 3 రోజులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు సమయ పాలన పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రమాదాలు అధికంగాజరిగే ప్రాంతా లను గుర్తించి సూచిన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్‌అండ్‌బి, రవాణా, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ప్రమా దాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదిలోపు విద్యుత్తు సమస్యల పరిష్కారానికి సంభందిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విద్యుత్తును అందించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్స్ నిమిత్తం వచ్చిన అర్జీలను పరిశీలించి సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**మంగళవారం గ్రీవెన్స్ యాప్‌పై శిక్షణ : ముఖ్యమంత్రి కార్యదర్శి**

మంగళవారం కడా కార్యాలయంలో గ్రీవెన్స్ రిపోర్ట్‌లను తెలుసుకునేందుకు గ్రీవెన్స్ యాప్‌లో ఆర్జీలను ఎలా అప్లోడ్ చేయాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి కార్యదర్శి మానికా రాజ్ తెలిపారు. ఈ యాప్ ద్వారా సమస్య స్థితి గతులు, సమస్య పరిష్కారం అయ్యింది లేనిది తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. సమీక్షా సమావేశంలో వికారాబాద్, నారాయణపేట్ ఎస్పీలు కే.నారాయణరెడ్డి, యోగేష్ గౌతం, అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్‌లు ఉమా హారతి, గరిమ నరుల, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో గడువు తీరిన కర్ణాటక సర్కారు పాల పొడి అమ్మకాలు

### వ్యాపారి అరెస్టు.. భారీగా పాలపౌడర్ బస్తాలు జప్తు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** పొరుగు రాష్ట్రం కర్నాటకలో క్షీర భాగ్య పథకంలో భాగంగా ప్రజలకు పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన పాల పౌడర్ గడువు ము గియడంతో దానిని పెద్ద మొత్తంలో దొంగచాటుగా హైదరాబాద్‌కు తరలించి ఇక్కడ ఎక్కువ ధరకు అమ్ముతున్న ఓ వ్యాపారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 11 లక్షల 50 వేల రూపాయల విలువ చేసే గడువు తీరిన పాల పౌడర్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫో ర్స్ డిసిపి సుధీంద్ర శనివారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని భోలక్‌పూర్‌కు చెందిన చిట్టబోయిన దామోదర్ (46) ఓ చిరు వ్యాపారి. చిన్నా చితక వ్యాపారా లు చేసే ఇతను కొన్ని రోజుల క్రితం కర్నాటక రాష్ట్రంలో క్షీర భాగ్య పథకంలో భాగంగా పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన పాల పౌడర్‌ను పెద్ద మొత్తంలో కిలో 180 రూపాయల ధరకు షోలాపూర్‌లోని రవి అనే వ్యక్తి నుంచి కొన్నాడు. దీనిని ఇక్కడ 210 రూపాయలకు కిరాణా వ్యాపారులకు రోడ్ల పక్కన టీ బండ్లు నిర్వహించే వారి కి అమ్మసాగాడు. వాస్తవానికి ఈ పాల పౌడర్ గడువు ముగిసింది. దీనిని విక్రయిం చేందుకు వీల్లేదు. దీనిని వాడడం వల్ల వినియోగించే వారు అనారోగ్యానికి గరయ్యే ప్రమాదం వుంది. అయినా కూడా దామోదర్ ఈ విషయాన్ని దాచి తనకు తెలిసిన వారి ద్వారా గడువు ముగిసిన పాల పౌడర్‌ను అమ్ముతున్నాడు. దీనిపై బల్దియా ఫుడ్ సేఫ్టీ అధికారులు పక్కా సమాచారం సేకరించి టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి శుక్రవారం రాత్రి భోలక్‌పూర్‌లోని దామోదర్ ఇంట్లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతని ఇంట్లో 3990 కిలోల లూజ్‌గా వున్న గడువు తీరిన పాల పౌడర్‌తో పాటు 1290 కిలోల కిలో ప్యాకెట్‌లో వున్న గడువు తీరిన పాల పౌడర్‌ను జప్తు చేశారు. వీటి విలువ 11 లక్షల 50 వేల రూపాయలు వుంటుంది. అరెస్టు చేసిన నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం బల్దియా సికింద్రాబాద్ సర్కిల్ విభాగానికి అప్పగించారు.


టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన వ్యాపారి, అతని వద్ద లభ్యమైన గడువు తీరిన కర్ణాటక సర్కారు పాల పౌడర్ బస్తాలు.

# కాంగ్రెస్‌లోని మాల, మాదిగ ప్రజాప్రతినిధులు రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు : గజ్జెల కాంతం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో ఉన్న మాల, మాదిగ ప్రజాప్రతినిధులు ఎవరూ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని ఆ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల కాంతం అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అన్ని దళజత వర్గాలు వర్గీకరణకు కట్టుబడి ఉన్నాయన్నారు. క్రిమలేయర్‌ను అడ్డంపెట్టుకుని మోడి ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. మోడీ మాల, మాదిగల మధ్య గొడవ పెట్టాలని చూస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై క్రిమిలేయర్ విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని కిషన్‌రెడ్డి, బిజెపి నాయకులు స్పందించలేదన్నారు. మందకృష్ణ మాదిగ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బిజెపికి అనుకూలంగా మాట్లాడుతున్నారన్నారు.

# ముగిసిన ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సీట్ల కేటాయింపు పూర్తయిన తరువాత.. వారు చేరిన కాలేజీల్లో ఇతర బ్రాంచ్‌ల్లోకి మారడానికి ఇంటర్నల్ స్లైడింగ్‌కి ఇచ్చిన గడువు ముగిసింది. ఈ నెల 21, 22 తేదిల్లో రెండు రోజులపాటు ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం కల్పించారు. ఇంటర్నల్ స్లైడింగ్ చేసిన విద్యార్థులకి శనివారం సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం 10,300 మంది స్లైడింగ్‌కి ఆప్షన్ పెట్టుకున్నారు. వారిలో 5579 మందికి ఇతర బ్రాంచ్‌ల్లో సీట్లు కేటాయించారు. కొత్త బ్రాంచ్‌ల్లో సీట్లు పొందిన వారు.. కొత్త బ్రాంచ్‌ల్లో చేరడానికి శనివారం, ఆదివారం(ఆగస్టు 25) అవకాశం కల్పిం చారు. ఇంటర్నల్ స్లైడింగ్‌కి కన్వీనర్ కోటాలో అనుమతి ఇస్తున్నందున.. కొత్తగా కోర్సులో చేరే విద్యార్థులకి రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పిస్తున్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన శనివారం జారీ చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. ఎప్ సెట్-2024కి సంబంధించిన ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలోని కన్వీనర్ కోటాలో ఉన్న 86,943 సీట్లలో 75,107 సీట్లను కేటాయించారు. మొత్తం సీట్లలో 86.39 శాతం సీట్లు భర్తీ కాగా.. మరో 11,836 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 75,107 సీట్లు భర్తీ అయ్యాయి. రాష్ట్రంలో మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 86.39 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 61,587 సీట్లు ఉండగా వాటిలో 57,637 సీట్లు భర్తీ కాగా.. మరో 3950 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం కంప్యూటర్ సైన్స్‌లో 93.59 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్‌లో 16,692 సీట్లు ఉండగా.. వాటిలో 12,672 సీట్లు భర్తీ కాగా.. మరో 4020 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 75.92 శాతం భర్తీ అయ్యాయి. ఇంజనీరింగ్‌లో కోర్ కోర్సులైన సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 7458 సీట్లు ఉండగా.. వాటిలో 4081 సీట్లు భర్తీ కాగా.. మరో 3377 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కోర్ కోర్సుల్లో 54.72 శాతం భర్తీ అయ్యాయి. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1206 సీట్లు ఉండగా.. వాటిలో 717 సీట్లు భర్తీ కాగా.. మరో 489 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 59.45 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఓవరాల్‌గా రాష్ట్రంలోని 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 86,943 సీట్లకు గానూ 75,107 సీట్లు భర్తీ అయ్యాయి. మరో 11,836 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

### కన్వీనర్ కోటాలో 75,107 సీట్లు భర్తీ

### ముగిసిన ఇంటర్నల్ స్లైడింగ్

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన



ఐక్యతను చాటుతున్న సమితి నాయకులు. చిత్రంలో వడ్లమూరి కృష్ణస్వరూప్ తదితరులు

# వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును ఉపసంహరించుకోవాలి

### సెప్టెంబరు 2, 11, 16, 27న ఆందోళన కార్యక్రమాలు

### ఎస్సీ, ఎస్టీ వర్గీరణ వ్యతిరేక పోరాట సమితి హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ 'వర్గీకరణ అంతం-దళితుల పంతం' అనే నినాదంతో ఉద్యమిస్తామని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హెచ్చరించింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వర్గీకరణకై ప్రయత్నం చేసినా, ఆర్డినెన్స్ తీసుకువచ్చిన పెద్ద ఎత్తును ఉద్యమిస్తామని సమితి జాతీయ ఛైర్మన్, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ చెప్పారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, 11వ తేదీన అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధుల నివాసాల ఎదుట నిరసన ప్రదర్శనలు చేపడతామని, 16వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తామని, 27న 'చలో హైదరాబాద్' పేరిట సచివాలయం ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికే వర్గీకరణకు వ్యతిరేకంగా ఉత్తర భారతదేశంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బిజెపి కుట్ర పూరితంగా దళితుల జీవితాలను సమాధి చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆయన ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు తీర్పు వెనుక బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ హస్తం ఉందని, సిఎం రేవంత్‌రెడ్డి ఆర్డినెన్స్ తీసుకువస్తే ఆయన్ని ఇంటికి పంపుతామని, ఆర్డినెన్స్‌పై కోర్టులో సవాల్ చేస్తామని, సిఎంకు దమ్ముంటే ఆర్డినెన్స్ తీసుకురావాలని హెచ్చరించారు. సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్, జాతీయ ప్రధానకార్యదర్శి వాడాల భాస్కర్, కార్యనిర్వా హక కార్యదర్శి గోలి నరేష్, రోజాలీలా, పి.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్-కన్వెన్షన్ కూల్చేందుకు ఇన్నేళ్లు ఎందుకు పట్టింది?

### ఎంఐఎంకు భయపడి మీరాలంట్యాంక్‌పై ఆక్రమణలు తొలగించడం లేదు

### 2014లో కోర్టు ఆదేశాలు ఇచ్చినా ఎందుకు పట్టించుకోలేదు?:బిజెపి ఎంపి రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** హైదరాబాద్ తుమ్మిడి చెరువు వద్ద నటుడు నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చేందుకు ఇన్నేళ్ల సమయం ఎందుకు పట్టిందని బిజెపి ఎంపి రఘునందన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2014లో కూల్చివేయాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఎందుకు కూల్చివేయలేదన్నారు. తెలం గాణ చేనేతకు నాగార్జున కోడలును ఎందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా పెట్టుకు న్నారన్నారు. ఈ కన్వెన్షన్‌పై వచ్చిన ఆదాయాన్ని హీరో నుంచి వసూలు చేయాల న్నారు. హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చి పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ అప్పటి మంత్రి కెటిఆర్ ఎందుకు తొలగించలేదన్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చాలని 2010లో హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 1994లో మీరాలం ట్యాంక్ అక్రమ నిర్మాణాలు తొలగించారన్నారు. ఈ రోజు మీరాలం ట్యాంక్ ఉందా అన్నారు. ఎంఐఎం కార్పోరేటర్లకు బయపడి హైడ్రా వెనక్కి తగ్గిందన్నారు. అక్కడికి సిఎం రేవంత్‌రెడ్డి వెళ్లాలన్నారు. ఆంధ్రోళ్లు అనేక కబ్జాలు చేశారని, వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. మీ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఇళ్లు లేవా?హరీష్‌రావు, కవిత, కెటిఆర్‌కు 111 జిఓ పరిధిలో ఆస్తులు లేవా అంటూ ప్రశ్నించారు. వాటిని ఎందుకు కాపాడుతున్నారన్నారు. ముందు ఈ ముగ్గురు ఇళ్లు కూలగొట్టాలన్నారు. జన్వాడ ఫాం కొట్టడానికి రేవంత్‌రెడ్డికి భయమెందుకు అన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి భయపడకుండా మీ జేసిబిలో మీరాలం ట్యాంక్ దగ్గరకు రావాలన్నారు. కెసిఆర్ హయాంలో జరిగిన నయీం ఎన్‌కౌంటర్, మియాపూర్ భూముల కేసు, డ్రగ్స్ కేసు ఎక్కడికిపోయింద న్నారు. అదేవిధంగా నటుడు నాగార్జున ఇచ్చిన వివరణపై స్పందిస్తూ కోర్టు ఎన్ కన్వెన్షన్ మీద స్టే ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. బరాబర్ కూలగొట్టాల్సిందే అన్నారు. కోర్టుకు తాను విజ్ఞప్తి చేస్తున్నానని, ఎన్ కన్వెన్షన్ మీద గతంలో తీర్పు ఇచ్చిన జడ్జిమెంట్‌ను చూడాలన్నారు. ఏ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలను కూల్చివేసే అధికారం పంచాయతీ కార్యదర్శులు ఉందన్నారు.


శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎంపి రఘునందన్‌రావు

# బిఆర్‌ఎస్ నేతలు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత బండ్రు శోభారాణి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ నేతలు మహిళలను గౌరవించుకోవడం నేర్చుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత బండ్రు శోభారాణి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మా ప్రభుత్వం ఎప్పుడు మహిళలను గౌరవిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదట ఉచిత బస్సును ప్రయాణం అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. ఉచిత బస్సుపై మహిళలను కించపరుస్తూ మాజీ మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు చేశాడన్నారు. ఫాంహౌజ్ లీసుకున్నానని కెటిఆర్ మాట్లాడుతున్నారన్నారు. జన్వాడలో ఇంచుభూమైనా నీ కుటుంబం పేరు ఉందని తెలిస్తే అది తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఇవ్వడానికి నువ్వు సిద్ధమా అన్నారు.



## ఒకే మ్యాచ్‌లో ట్రిపుల్
# సూపర్ ఓవర్లు
### క్రికెట్ చరిత్రలో తొలిసారి అరుదైన ఘటన

**న్యూ ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌లోనైనా, ఫ్రాంచైజీ లీగ్ క్రికెట్‌లోనైనా డబుల్ సూపర్ ఓవర్ జరగడం చాలా చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అటు వంటిది కర్ణాటకలో జరుగుతున్న మహారాజ టీ20 టోర్నీలో ఏకంగా మూడు ఓవర్లతో మ్యాచ్ ఫలితాన్ని తేల్చాల్సి రావడం క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నమోదైంది. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహారాజా టీ20 ట్రోఫీలో ఈ అరుదైన ఘటన చోటు చేసుకుంది. ఈ ట్రోఫీలో భాగంగా తాజాగా హుబ్లీ టైగర్స్, బెంగళూరు బ్లాస్టర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌ఫలితం ఎట్టకేలకు మూడు సూపర్ ఓవర్లతో తేలింది. చివరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో హుబ్లీ టైగర్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హుబ్లీ టైగర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగులు చేసింది. హుబ్లీ టైగర్స్ బ్యాటర్లలో కెప్టెన్ మనీష్ పాండే 33 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు బ్లాస్టర్స్ కూడా నిర్ణీత ఓవర్లలో సరిగ్గా 9 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. బెంగళూరు బ్లాస్టర్స్ కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 54 పరుగులతో రాణించాడు. ఇక తొలిసూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు బ్లాస్టర్స్ కేవలం 10 పరుగులు మాత్రమే చేసింది. మయాంక్ అగర్వాల్ గోల్డెన్ డక్‌గా వెనుదిరగగా, అనిరుద్ జోషి 8 పరుగులు చేశాడు. అనంతరం బెంగళూరు బ్లాస్టర్స్ కూడా మళ్లీ పరుగులు చేసింది. దీంతో రెండో సూపర్ ఓవర్ నిర్వహించాల్సి వచ్చింది. ఈ సారి రెండో సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన హుబ్లీ టైగర్స్ 8 పరుగులుచేయగా, బెంగళూరు బ్లాస్టర్స్ కూడా 8 పరుగులే చేసింది. దీంతో మళ్లీ స్కోర్లు సమంకావడంతో మ్యాచ్ ఫలితాన్ని తేల్చ డానికి మూడో సూపర్‌నిర్వహించారు. మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరుబ్లాస్టర్స్ 12 పరుగులు చేయగా, అనంతరం హుబ్లీ టైగర్స్ 13 పరుగులుచేసి చారిత్రత్మక విజయాన్ని అందుకుంది.

# బ్యాట్ పడితే దూకుడే



## ప్రత్యర్థుల్లో అలజడి రేపే షాట్స్
## వరల్డ్ టాప్ 5 అగ్రెసివ్ క్రికెటర్లు

**న్యూ ఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌లో స్టార్ ప్లేయర్లు చాలా మంది ఉన్నారు. వీరిలో కొందరు మిస్టర్ కూల్‌గా పాపులర్ అయితే, మరో కొందరు గ్రౌండ్‌లో బ్యాట్ పడితే దూకుడుతో ఆడి ప్రత్యర్థుల్లో అలజడి రేపడంలో ఆకట్టుకుంటారు. ఎటువంటి పరిస్థితులను అధిగమించి, మైదానంలో అద్భుత ఇన్నింగ్స్‌లతో రఫ్ఫ రఫ్ఫ చేసి తమ జట్టుకు విజయాలను అందిస్తారు. అటువంటి వరల్డ్ ఫేమస్ అగ్రెసివ్ క్రికెటర్లలో టాప్ 5ను పరిగణలోకి తీసుకుంటే నజఫ్‌గఢ్ నవాబ్‌గా పేరొందిన మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ దూకుడు వేరే లెవెల్లో ఉంటుంది. మొదటి బంతి నుంచే బాదుడు మొదలుపెడతాడు. ఎదుట ఉన్న బౌలర్ ఎంతటి వాడైనా, ఎవరైనా దానితో సంబంధం లేకుండా నిర్భయంగా ఆడతాడు. అతడు పరుగులు చేస్తుంటే బౌలర్లు ప్రేక్షకుల మారిపోవడం సర్వసాధారణం. ఈ దూకుడుతోనే క్రికెట్ చరిత్రలో మెస్ ఎంటర్‌టైనింగ్ మరియు ఎక్స్‌ప్లోజివ్ ఓపెనర్‌గా సెహ్వాగ్ గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ దూకుడు అతడి బ్యాటింగ్‌లోనే కాదు, ఆటలోనూ ప్రతీ అంశంలోనూ కన్పిస్తుంది. ఎప్పుడు పరుగులు చేయాలనే కసితోఉండే కోహ్లీ, మొదటి బంతి నుండే ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్, కెప్టెన్సీ ఇలా అన్నింట్లో కోహ్లీ దూకుడుకు కొత్త బెంచ్ మార్క్‌ను సెట్ చేశాడు. ఛేజింగ్‌లో అద్భుతంగా రాణించి, భారత్‌కు అత్యధిక విజయాలు అందించడంతో అతడు ప్రస్తుత క్రికెట్‌లో అగ్రెసివ్ క్రికెట్ ఐకాన్‌గా మారాడు. అలాగే క్రిస్ గేల్‌ని క్రికెట్ ప్రపంచంలో యూనివర్స్ బాస్‌గా పేర్కొంటారు క్రికెట్‌లో పవర్, దూకుడుకు గేల్ పర్యాయపదం. ఎలాంటి పరిస్థితుల్లో నైనా బంతిని బౌండరీ దాటించడంలో దిట్ట. గేల్ తన దూకుడుతో టీ20 క్రికెట్ టోర్నీల్లో చాలా విధ్వంసాలు సృష్టించాడు. క్రీజులో గేల్ కుదురుకుంటే ఇక ప్రత్యర్థి జట్టు తమ వ్యూహాలు మార్చుకోవాల్సిందే. కాగా ప్రపంచ క్రికెట్‌లోని టాప్ బౌలర్లతో బైట్ లీ ఒకడు. అతగి డెలివరిలు బ్యాటర్లు సవాలును విసురుతాయి. లీ దూకుడు అతని బౌలింగ్‌కే పరిమితం కాలేదు. ప్రత్యర్థులను మానసికంగా దెబ్బతీసేందుకు బైటిలో కామెంట్స్ చేస్తుంటాడు. అంతేకాకుండా స్లెడ్జింగ్‌కి దిగుతాడు. చివరిగా ఫ్యాన్స్ ముద్దుగా బూమ్ బూమ్‌గా పిలుచుకునే పాకిస్తాన్ ప్లేయర్ షాహిద్ అఫ్రిది కూడా అగ్రెసివ్ క్రికెటర్. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అతడు దూకుడుగా ఉంటాడు. బ్యాటింగ్ అంటే సిక్సులు కొట్టడమే అన్నట్లు ఉండే అతడి దూకుడు అందరినీ అలరిస్తుంది. ఆఫ్రిది లెగ్ స్పిన్ బౌలింగ్ కూడా అంతే ఎనర్జిటిక్‌గా ఉంటుంది. ఫైట్, టర్న్‌తో బ్యాట్స్‌మెన్లను ఇట్టే బోల్తా కొట్టిస్తాడు. మైదానంలో ప్రతీ క్షణంలోను ఆధిపత్యం చెలాయించి ప్రత్యర్థిని ఇరుకున పెట్టి ఓడించాలనే దిశగా వ్యూహాత్మకంగా ముందుకు వెళతాడు.

# టి20లో వెస్టిండీస్ శుభారంభం



## చిత్తుగా ఓడిన దక్షిణాఫ్రికా

**న్యూ ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో మూడు టీ20ల సిరీస్‌లో వెస్టిండీస్ శుభారంభం చేసింది. తొలి టీ20లో దక్షిణాఫ్రికాపై 7 వికెట్ల తేడాతో వెస్టిండీస్ విజయం సాధించింది. ట్రినిడాడ్ వేదికగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో 175 పరుగుల భారీ లక్ష్యాన్ని కరేబియన్లు ఊదిపడేశారు. 17.5 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయిన విండీస్ 176 పరుగులతో ఛేదించింది. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ ఓపెనర్లు అలిక్ అథ్నాజ్ 30 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లు చేయగా, షాయ్ హోప్ 36 బంతుల్లో 51 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సులతో అద్భుత అరంభాన్ని అందించారు. అనంతరం క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ తన విధ్వంసకర ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. కేవలం 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్న పూరన్ 7 సిక్స్‌లు, 2 ఫోర్లతో 65 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇక రోవ్మాన్ పావెల్ 15 బంతుల్లో 7 పరుగులకే ఔట్‌కాగా, రోషన్ చేస్ 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. సఫారీ బౌలర్లలో బార్ట్‌మన్ ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ప్రొటీస్ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్ 42 బంతుల్లో 76 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఆఖర్లో ప్యాట్రిక్ క్రుగర్ 32 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి జట్టు స్కోరును పెంచేందుకు దోహదపడ్డాడు. ఇక రాస్ రికెల్టన్ 5 బంతుల్లో 4 పరుగులు, రీజా హెన్‌డ్రిక్స్ 9 బంతుల్లో 4 పరుగులు, ఎయిడెన్ మర్‌క్రమ్ 10 బంతుల్లో 14 పరుగులు, రాసెల్స్ వాన్‌డెర్ డుస్సెన్ 9 బంతుల్లో 5 పరుగులు, డోనోవాన్ ఫెరీరాయా 8 బంతుల్లో 8 పరుగులు, ఫార్చున్ 8 బంతుల్లో 11 పరుగులతో వైఫల్యం చెందారు. వెస్టిండీస్ బౌలర్లలో షెఫర్డ్ 3 వికెట్లు పడగొట్టగా, జోషఫ్ 2 వికెట్లు, ఆకిల్ హోస్సేన్ తలా ఒక వికెట్ సాధించారు.



## ఓవరాల్ మహిళల
# టీమ్ ఛాంప్ భారత్
### వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్ సొంతం
### 5 స్వర్ణం, ఒక రజతం, 2 కాంస్యాలతో టాప్

**న్యూ ఢిల్లీ:** భారత్ మహిళల జట్టు ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో ఫ్రీస్టయిల్ విభాగంలో తొలిసారి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మహిళ రెజ్లర్లు మొత్తం 8 పతకాలు సాధించగా ఇందులో 5 స్వర్ణం, ఒక రజతం, 2 కాంస్యాలతో టాప్‌లో ఉన్నారు. ఇప్పటికే 4 పతకాలు సాధించిన భారత మహిళా జట్టు, తాజాగా మరో 4 పతకాలు కైవసం చేసుకోవడం విశేషం. ఈ ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మహిళల ఫ్రీస్టయిల్ విభాగంలో మొత్తం 10 వెయిట్ కేటగిరీల్లో పోటీలు జరగ్గా, 9 కేటగిరీల్లో భారత్ రెజ్లర్లు పోటీ పడ్డారు. ఇందులో 25 పాయింట్లు చొప్పున ఐదు స్వర్ణాలు, 20 పాయింట్లకు ఒక రజతం, 15 పాయింట్ల చొప్పున రెండు కాంస్యాలను సొంతం చేసుకున్నారు. మరో కేటగిరీలో 10 పాయింట్లతో నాలుగో స్థానం లభించింది. ఓవరాల్‌గా 185 పాయింట్లతో భారత్ టాప్ ర్యాంక్ దక్కించుకుంది. ఇక 146 పాయింట్లతో జపాన్ రన్నరప్‌గా నిలవగా, 79 పాయింట్లతో కజకిస్తాన్ మూడో స్థానం పొందింది. తాజాగా జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరిగిన 69 కేజీల విభాగం ఫైనల్లో భారత్‌కు చెందిన కాజల్ 9-2 తో ఉక్రెయిన్‌కు చెందిన ఒలెక్సాండ్రా రిబాక్‌పై గెలిచి బంగారు పతకం సాధించింది. అలాగే 46 కేజీల విభాగం ఫైనల్లో భారత్ రెజ్లర్ క్రుతిక శివాజీ పాటిల్ 0-13తో జపాన్‌కు చెందిన యు కత్సుమె చేతిలో ఓడిపోయి రెండో స్థానంలో రజత పతకం దక్కించుకుంది. 40 కేజీల విభాగం కాంస్య పతక పోటీలో రాజ్‌బాలా 11-5తో జపాన్‌కు చెందిన మోనాకా ఉమెకావాపై, 53 కేజీల విభాగం కాంస్య పతక పోటీలో ముస్కాన్ 12-2తో అమెరికాకు చెందిన ఇసాబెల్లా గొంజాలెస్‌పై విజయం సాధించారు. 61 కేజీల విభాగం కాంస్య పతక పోటీలో రజ్‌నిత 2-6తో అజర్‌బైజాన్‌కు చెందిన హిన్ హార్బోనోవా చేతిలో ఓడిపోయి నాలుగో స్థానంలో నిలిచింది. కాగా ఇప్పటికే 43 కేజీల విభాగంలో అదితి కుమారి, 57 కేజీల విభాగంలో నేహా, 65 కేజీల విభాగంలో పుల్కిత్, 73 కేజీల విభాగంలో మాన్సీ లాథర్ ప్రపంచ ఛాంపియన్‌లుగా అవతరించారు.

# పట్టు కోల్పోని భారత్ మహిళా జట్టు
### రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 164 పరుగులు

**న్యూ ఢిల్లీ:** మరోసారి బౌలర్లు రాణించడంతో ఆస్ట్రేలియా ఎ మహిళల జట్టుతో జరుగుతున్న ఏకైక అనధికారిక టెస్టుపై భారత్ ఎ మహిళల జట్టు పట్టు కోల్పోలేదు. 28 పరుగుల స్వల్ప ఆధిక్యం పొందిన ఆస్ట్రేలియా ఎ జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 60 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఎ ఓవరాల్ ఆధిక్యం 192 పరుగులకు చేరింది. మ్యాడీ డర్గ్ (54 బ్యాటింగ్, 2 ఫోర్లు), లిల్లీ మిల్స్ (2 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టిన భారత్ ఎ జట్టు కెప్టెన్, ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి రెండో ఇన్నింగ్స్‌లోనూ ఆకట్టుకుంది. మిన్ను 20 ఓవర్లలో 6 మెయిడెన్లు వేసి 47 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టింది.

# జిడిపి వృద్ధిరేట్లను తగ్గించిన గోల్డ్‌మన్ శాక్స్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** భారత్ వృద్ధి జోరు ప్రపంచంలోనే అనేక ఇతర దేశాలతో పోలిస్తే మెరుగ్గా ఉంది. ప్రధానంగా ఆసియాలో భారత ఆర్థిక పరిస్థితి అనేక ప్రపంచ ఇన్వెస్టర్లను చాలా కాలంగా ఆకర్షిస్తూనే ఉన్న విషయం విదితమే. అయితే ఇప్పుడు ఈ మెరుపులు మసకబారుతున్నట్లు తెలుస్తోంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా భారతీయ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపించవచ్చని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే అమెరికాకు చెందిన ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ గ్రూప్ ఇంక్ తాజాగా భారత ఆర్థిక వ్యవస్థ జిడిపి గురించి తన అంచనాలను ప్రకటించింది. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వ వ్యయంలో తగ్గుదల కారణంగా ఈ యేడాది అంటే 2024తో పాటు తదుపరి సంవత్సరం అంటే 2025 సంవత్సరాల్లో భారతదేశ వృద్ధి అంచనాను 20 బేసిస్ పాయింట్లు చొప్పున తగ్గించింది. 2024 కేలండర్‌లో దేశ ఆర్థిక వ్యవస్థ 6.7శాతం, 2025లో 6.4శాతం వృద్ధి చెందుతుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది. ప్రస్తుత సంవత్సరం డౌన్‌గ్రేడ్ కారకాలు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ప్రభుత్వ వ్యయంలో 35 శాతం సంకోచానికి కారణమయ్యాయి. దేశంలో సుదీర్ఘకాలం పాటు కొనసాగిన సార్వత్రిక ఎన్నికలు, యుఎస్ బ్యాంకు ఆర్థికవేత్త శాంతను సేన్‌గుప్తా నేతృత్వంలోని బృందం ఒక నివేదికలో పేర్కొంది. ద్రవ్యలోటును స్థూల దేశీయోత్పత్తిలో 4.5శాతం దిగువకు తీసుకురావడానికి బడ్జెట్‌లో ప్రభుత్వం కట్టుబడి ఉండడం వల్ల వచ్చే యేడాది భారతదేశ వృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని అంచనా వేసింది. బ్యాంకుల ద్వారా సెక్యూర్డ్ లోన్స్ నియంత్రించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కఠినమైన నిబంధనల కారణంగా గృహ రుణాల మందగమనంతో నెమ్మదించిన వాస్తవ వినియోగ వృద్ధి నుంచి విస్తరణ ప్రతికూల పవనాలను ఎదుర్కొంటుందని ఆర్థికవేత్తలు తెలిపారు. వారి అంచనాల ప్రకారం ఈ యేడాది డిసెంబర్‌లో భారతీయ రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్ల తగ్గింపులను ప్రారంభించొచ్చని అంచనా వేశారు.



**వాషింగ్టన్, ఆగస్టు 24:** భారత ఐటి కంపెనీల మధ్యపోటీ ఎప్పటి నుంచో ఉన్న విషయం విదితమే. ఇన్నాళ్లుగా వ్యాపార పరంగా ఉన్న పోటీ కాస్త వ్యక్తిగత స్థాయిలకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో వ్యవహారం అంతర్జాతీయ న్యాయస్థానాలకు చేరుకోవడం విశేషం. వివరాల్లోకి వెళితే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మేజర్ ఇన్ఫోసిస్ ప్రత్యర్థి కాగ్నిజెంట్ అనుబంధ సంస్థ కాగ్నిజెంట్ ట్రైజెట్టో టెక్సాస్ ఫెడరల్ కోర్టులో తన ఆరోగ్య సంరక్షణ బీమా సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన వాణిజ్య రహస్యాలను దొంగిలించిందని ఆరోపిస్తూ చేసిన ఆరోపణ లన్నింటినీఖండించింది. ఈ క్రమంలో దావాలో పేర్కొన్న అన్ని ఆరోపణలను తాము తిరస్కరిస్తున్నా మంటూ బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న ఇన్ఫోసిస్ ప్రకటించింది. కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్‌లో ట్రైజెట్టోస్ ఫేసెస్, క్యూఎన్‌ఎక్స్‌టి ఉన్నాయి. అప్లైడ్ స్ట్రైవ్ టాస్క్‌లను ఆటోమేట్ చేయడానికి హెల్త్‌కేర్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఉపయోగించాయి. అయితే ఇన్ఫోసిస్ ట్రైజెట్టో సాఫ్ట్‌వేర్‌ను దుర్వినియోగం చేసి 'ఫేసెస్ కోసం టెస్ట్ కేసులు' రూపొందించిందని కాగ్నిజెంట్ తన ఫిర్యాదులో పేర్కొంది. ఇదిఇ ట్రైజెట్టో డేటాను ఇన్ఫోసిస్ ఉత్పత్తికి సరిగ్గా రీప్యాక్ చేసింది. సలీల్ పరేఖ్ కంపెనీ ఇన్ఫోసిస్ క్యూఎన్‌ఎక్స్‌టి నుంచి గోప్యమైన ట్రైజెట్టో సమాచారం, వాణిజ్య రహస్యాలను సేకరించేందుకు సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం ద్వారా చట్టాన్ని ఉల్లంఘించిందని కాగ్నిజెంట్ తెలిపింది. ఈ క్రమంలో కాగ్నిజెంట్ నష్ట పరిహారంతో పాటు, తన వ్యాపార రహస్యాలను ఇన్ఫోసిస్ దుర్వినియోగం చేయడాన్ని నిలిపివేయాలని కోర్టును కోరింది. వాస్తవానికి గతయేడాది చివర్లో భారతీయ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ తమ కంపెనీలో ముఖ్య అధికారిక పాత్రల్లో ఉన్న ఉద్యోగులను చేర్చుకోవడంపై యుఎస్ టెక్‌మేజర్ కాగ్నిజెంట్‌కు నిరసనగా తెలియచేసేందుకు లేఖపంపిన తర్వాత రెండు సంస్థల మధ్య పోటీ తారాస్థాయికు చేరుకుంది. జనవరి2023లో కాగ్నిజెంట్‌సిఇఒగా రవికుమార్ బాధ్యతలు, స్వీకరించినప్పటి నుంచి దాదాపు 20 మంది ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌లను, సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లను నియమించుకున్నారు. వీరిలో చాలా మంది విప్రో, ఇన్ఫోసిస్‌లకు చెందినవారు కావడం విశేషం.

## ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ దావా..

cognizant

Infosys

**ముంబై, ఆగస్టు 24:** హీరో గ్రూప్‌నకు చెందిన ఆటో కాంపొనెంట్ సంస్థ అయిన హీరో మోటార్స్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌కు సిద్ధమైంది. ఈ మేరకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి అనుమతి కోరుతూ ప్రాథమిక పత్రాలు సమర్పించింది. ఐపిఒ ద్వారా రూ.900 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పబ్లిక్ ఇష్యూలో కొత్తగా రూ.500 కోట్ల విలువ చేసే షేర్లను జారీ చేయాలనుకుంటున్నట్లు ప్రాథమిక పత్రాల్లో పేర్కొంది. మరో రూ.400 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయానికి ఉంచుతున్నట్లు తెలిపింది. కంపెనీ ప్రమోటర్లు ఒపి ముంజల్ రూ.250 కోట్ల విలువైన షేర్లను ఒఎఫ్‌ఎస్ ద్వారా విక్రయించనున్నారు. ఇతర ప్రమోటర్లయిన భాగ్యోదయ్, హీరో సైకిల్స్ రూ.75 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. ప్రీ-ఐపిఒ ప్లేస్‌మెంట్‌లో మరో రూ.100 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నట్లు పేర్కొంది. ఒకవేళ ఇది విజయవంతమైతే, ఐపిఒ పరిమాణం తగ్గనుంది. దేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీల్లో ఒకటైన హీరో మోటోకార్ప్ ఛైర్మన్ పవన్ ముంజల్‌కు ఓపీ ముంజల్ సోదరుడు అవుతారు. హీరో మోటార్స్‌లో ఆయనకు 71.55 శాతం వాటా, భాగ్యోదయకు 6.28 శాతం వాటా, హీరో సైకిల్స్‌కు 2.03శాతం వాటా ఉంది. ఈ సంస్థ ద్విచక్ర వాహనాలు, ఇ-బైక్స్, ఆఫ్-రోడ్ వాహనాలు, ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు ఇంజిన్లు, ట్రాన్స్‌మిషన్ కాంపొనెంట్స్‌ను విక్రయిస్తుంది. బిఎండబ్ల్యు ఏజీ, డుకాటీ మోటార్ వంటి అంతర్జాతీయ సంస్థలూ ఈ కంపెనీకి క్లయింట్లుగా ఉన్నాయి. 2024 మార్చి ముగిసేనాటికి ఈ కంపెనీ రూ.17 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతకుముందు యేడాది నమోదైన రూ.40.5 కోట్లతో పోలిస్తే 58శాతం తగ్గడం విశేషం.

# హీరో గ్రూప్ నుంచి మరో ఐపిఒ..




# టెస్లా వైస్ ప్రెసిడెంట్ రాజీనామా

**వాషింగ్టన్, ఆగస్టు 24:** ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రముఖ కార్ల తయారీ కంపెనీ టెస్లాకు భారత సంతతికి చెందిన శ్రీలా వెంకటరత్నం గుడ్‌బై చెప్పారు. 2013 నుంచి టెస్లాలో వివిధ హోదాల్లో పని చేసిన ఆమె, సుదీర్ఘ విరామం తర్వాత కంపెనీని వీడారు. కుటుంబంతో సమయం గడపడానికి, స్నేహితులతో సరదాగా గడపడానికి తన సమయాన్ని కేటాయించడం కోసమే రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తన రాజీనామాను లింక్డిన్‌లో పోస్ట్ చేశారు. టెస్లాలో శ్రీలా వెంకటరత్నం 2013లో చేరారు. గత 11 యేళ్లలో వివిధ హోదాల్లో పనిచేశారు. డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ అపరేషన్ హోదాలో తొలుత విధుల్లో చేరిన ఆమె, తర్వాత సీనియర్ డైరెక్టర్‌గా హోదా పొందారు. 2019 నుంచి 2024 వరకు కంపెనీ వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత టెస్లాకు రాజీనామా చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. తానుకంపెనీలో చేరిన తర్వాతే టెస్లా 700 బిలియన్ డాలర్ల కంపెనీగా అవతరించడం సంతోషం కలిగించే విషయమని పేర్కొన్నారు. కొంతకాలం పాటు విరామం తర్వాత కొత్త అవకాశాల కోసం అన్వేషిస్తానని పేర్కొన్నారు. తన ఈ ప్రయాణంలో ఎన్నో విజయాలు సాధించినట్లు తన పోస్టులో పేర్కొన్నారు. ఇందులో తన తోటి ఉద్యోగుల సహకారం మరువలేనిదన్నారు. తన పోస్టు కింద కామెంట్ పెట్టిన కంపెనీ మాజీ సిఎఫ్ఒ కామెంట్‌కు ఆమె రిప్లై ఇస్తూ 'టెస్లాలో పని చేయడం కష్టం' అని పేర్కొనడం విశేషం. అందుకూఅయన కూడా నిజమేనంటూ సమాధానం ఇచ్చారు. 'మంచి పని చేశావ్. టెస్లాలో పనిచేయడం అంత ఈజీకాదు' అంటూ ఆయన పేర్కొన్నారు. ఈయేడాది ఏప్రిల్‌నెలలో ముగ్గురు ఎగ్జిక్యూటివ్‌లు టెస్లాను వీడారు. కొన్ని నెలవ్యవధిలోనే సీనియర్ ఉద్యోగి అయిన శ్రీలా కూడా గుడ్‌బై చెప్పారు.




## వాణిజ్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రానిక్స్ తయారీదారుల నుంచి వెండికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశంలో వెండి దిగుమతులు ఈ సంవత్సరం దాదాపు రెట్టింపు కావొచ్చని కనిపిస్తున్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద వెండి వినియోగదారు అయిన భారత్‌లో దిగుమతులు ఎక్కువ కావడం వల్ల గ్లోబల్‌గా దీని ధర కూడా పెరిగే అవకాశం ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రముఖ వెండి దిగుమతి స్థాయికి చేరుకుంది. ఇది 2024లో ఇప్పటి వరకు బంగారం ధర 13శాతం పెరుగుదలను మించిపోయి 14శాతం పెరిగింది. భారతదేశం ప్రధానంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్, చైనా నుంచి వెండిని దిగుమతి చేసుకుంటుంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2024 ప్రథమార్ధంలో భారతదేశం వెండి దిగుమతులు యేడాది క్రితం 560 టన్నుల నుంచి 4,554 టన్నులకు పెరిగాయి. స్మగ్లింగ్‌ను అరికట్టడం లక్ష్యంగా, ప్రభుత్వం జులైలో వెండిపై దిగుమతి సుంకాలను 15శాతం 6శాతానికి తగ్గించింది.

# వెండి దిగుమతులు రెట్టింపు

దారు ఆమ్రపాలి గ్రూప్ గుజరాత్ సిఇఒ చిరాగ్ ఠక్కర్ మాట్లాడుతూ, భారత్ గతేడాది 3,625 మెట్రిక్ టన్నుల వెండిని దిగుమతి చేసుకుంది. పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్ కారణంగా ఈ యేడాది 6,500 నుంచి 7వేల టన్నుల వరకు పెరగవచ్చని అన్నారు. బంగారం అంటే మెరుగైన రాబడిని ఇస్తుందని ప్రజలు ఎదురుచూసి వెండిని కొనుగోలుచేయడంతో ఈ యేడాది మొదటి అర్ధభాగంలో పెట్టుబడి డిమాండ్ అద్భుతంగా ఉందని చెప్పారు. మేలో స్థానికంగా కిలో వెండి రూ.96,493 రికార్డు



**ముంబై, ఆగస్టు 24:** భారత్ విదేశీ మారకద్రవ్య నిల్వలు ఆగస్టు 16తో ముగిసిన వారంలో 4.5 బిలియన్లు పెరిగి 674.66 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్టు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటాలో వెల్లడైంది. అంతకుముందు వారంలో నిల్వలు 4.8 బిలియన్లు తగ్గి 670.11 బిలియన్లకు చేరుకున్నాయి. దానికి ముందు ఆగస్టు 2తో ముగిసిన వారంలో నిల్వలు రికార్డు స్థాయిలో 674.92 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. డేటా ప్రకారం ఆగస్టు 16తో ముగిసిన వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు, నిల్వలలో ప్రధాన భాగం, 3.609 బిలియన్లు పెరిగి 591.569 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. సమీక్ష వారంలో బంగారం నిల్వలు 865 మిలియన్ డాలర్లు పెరిగి 60.104 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ తెలిపింది. అదే సమయంలో ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు 60 మిలియన్లు పెరిగి 18.341 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఐఎంఎఫ్‌లో భారతదేశ రిజర్వ్ స్థానం ఈవారంలో 12 మిలియన్ డాలర్లు పెరిగి 4.65 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆగస్టు 16తో ముగిసిన వారంలో రూపాయి స్థిరంగా ఉన్నట్లు కనిపించింది. రూపాయిని నిలబెట్టే ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా జోక్యం చేసుకుంటుందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. సాధారణంగా ఆర్‌బిఐ పడదానికి ఆర్‌బిఐ

# విదేశీ నిల్వలు 674.66 బిలియన్ డాలర్లు



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.